28-03Pg1exHMNWJQE:Layout 1 3/28/23 12:39 AM Page 1

హాబీస్ నవ వారంతపు వినోదాల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
28-3-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 56, పేజీలు : 10+6 వెల : 6.50

గవర్నర్ నజీర్‌తో సిఎం జగన్ భేటీ 2లో

పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 మీటర్లు: కేంద్రం 13లో

# పర్యాటకం పరుగులు

## విజయవాడ, విశాఖలో పలు కొత్తప్రాజెక్టులు
## భవానీ ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
## టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్



**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలులోకి తీసుకుని వచ్చింది. నది,సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ,అంతర్జాతీయ అతిధ్యేయ సంస్థలను ఆహ్వానిస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజసిద్ద ప్రక ృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్న సీఎం జగన్మోహనరెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా అక్కడ రిసార్టులు, ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఓబరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇటీవల విశాఖలో జరిగిన జీఐసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి. తాజాబడ్జెట్‌లో ప్రభుత్వం రూ. 1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది. ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలన సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటుగా నూతనంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు. రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్య రంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం, అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిలాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు. ఆయా దేశాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచులను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు ≫2



# దర్యాప్తు ఇంకా ఎంత కాలం?

## వివేకా హత్య కేసులో సిబిఐని ప్రశ్నించిన 'సుప్రీం'

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యకేసులో భారత అత్యున్నత న్యాయస్థానం సిబిఐపై అసహనం వ్యక్తంచేసింది. కేసును ఎంత కాలం దర్యాప్తు చేస్తారంటూ సిబిఐని ప్రశ్నించింది. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో దర్యాప్తు అధికారిని మార్చాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణజరిగింది. ఈ హత్య కేసులో ఏ5 నిందితునిగా ఉన్న శివశంకర్‌రెడ్డి భార్య తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈ విచారణను చేపట్టింది. తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత విచారణ సందర్భంలో దర్యాప్తు పురోగతిపై సీల్డ్‌కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈక్రమంలో సీబీఐ ఈ కేసును విచారణ చేపట్టింది .సీబిఐ దర్యాప్తు తీరు చాలా అభ్యంతరకరంగా ≫2

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయండి



## అనర్హత వేటుతో రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ నోటీసు

## రద్దుకానున్న ఇతర సదుపాయాలు?

**న్యూఢిల్లీ, మార్చి 27:** లోక్‌సభ ఎంపీ సభ్యత్వంపై అనర్హత వేటు పడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి మరో షాక్ తగిలింది. ఆయన నివాసముంటున్న ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటి నోటీస్ జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఖాళీ చేసి వెళ్లిపోవాలని అందులో పేర్కొంది. ఎంపీగా అనర్హత వేటు పడినందున ప్రభుత్వ బంగ్లాలో ఉండేందుకు అర్హత లేదని స్పష్టం చేసింది. 2004 నుంచి లోక్‌సభకు ఎన్నికవుతున్న రాహుల్‌కు ఢిల్లీలోని తుగ్లక్‌మార్గ్‌లోని 12వ నెంబర్ బంగ్లాను కేటాయించారు. ఇటీవల రాహుల్‌కు ఓ కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. కోర్టు తీర్పు వెల్లడైన మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీచేసింది. రాహుల్ ఎంపీ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఆయనకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, ఇతర ప్రయోజనాలు కూడా రద్దు కానున్నాయని తెలుస్తోంది.
దేశంలోని దొంగల ఇంటిపేర్లన్నీ మోడీనే ఉంటున్నాయెందుకు? అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే ఒకరు పరువు నష్టం దావా వేశారు. సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చి రెండేళ్ల శిక్ష విధించింది. అయితే, తీర్పు వెలువడ్డ మరుసటి రోజే రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో రాహుల్ ఉన్నట్లు సమాచారం. ఏప్రిల్ 22లోగా పై కోర్టులో రాహుల్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందా? లేదా? అన్నది వేచి చూడాలి. ఈలోగా ఏదైనా అనూహ్య పరిణామం జరిగితే తప్ప, రాహుల్‌కు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయక తప్పని పరిస్థితి.



సోమవారం సిఎం జగన్‌తో భేటీ అయిన ప్రపంచబ్యాంకు ఇండియాడైరెక్టర్ ఆగేస్టేతానే కౌమీ

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

## ఎపి దేశానికి ఆదర్శనీయంగా ఉందన్న ప్రపంచబ్యాంక్ డైరెక్టర్

## సిఎం జగన్‌తో బ్యాంకు ప్రతినిధుల భేటీ

**విజయవాడ. మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, వైద్యం, వ్యవసాయరంగాల్లో ఏపీ ప్రభుత్వం ప్రపంచబ్యాంకు భాగస్వామ్యాన్ని ఆశిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శనీయంగా రూపొందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో మొత్తం పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నామని, 12 రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భారత్‌లో ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ నేతృత్వంలోని బృందం సీఎం జగన్‌తో సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో భేటీ అయింది. ఈ సందర్భంగా ప్రపంచబ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ తాము రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారని తెలిపారు. వివిధరంగాల్లో రాష్ట్రం వివిధరంగాల్లో ఏపీ ప్రభుత్వం చేరుకున్న లక్ష్యాలను నేరుగా గమనించినట్లు తెలిపారు. అందుకు సీఎం జగన్‌ను అభినందించారు. మంచివైద్యం, ఆరోగ్యం, మంచి విద్యను ఎలా అందించవచ్చు అన్న అంశానికి మీరు చక్కటి మార్గదర్శకంగా ఉన్నారని ప్రశంసించారు. నిర్దేశిత సమయంలోగా సేవలను పౌరులకు అందించడంలో మీరు గొప్ప ఉదాహరణగా నిలిచారన్నారు. దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు మేము రుణాలను ఇస్తున్నామన్నారు, వివిధ రంగాల్లో వృద్ధికోసం ఈ రుణాలు ఇస్తున్నామ న్నారు. మీ రాష్ట్రాన్ని ముందుకు సాగవచ్చునని ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ ఆగేస్టేతానె కౌమీ వ్యాఖ్యానించారు. దేశంలో దాదాపు 22 రాష్ట్రాలకు తాము రుణాలను అందిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో వృద్ధి కోసం ఈ రుణాలను ఇస్తున్నామన్నారు. మీ రాష్ట్రాన్ని మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా, ఉదాహరణగా తీసుకుని ముందుకు కొనసాగవచ్చునన్నారు. రాష్ట్రంలో మా భాగస్వామ్యం చాలారోజులుగా కొనసాగుతుంది. వచ్చే పాతికేళ్లలో మీ విజన్, మీ మిషన్‌కు మా ≫2

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

## పరిశ్రమల స్థాపనకు సత్వర చర్యలు
## వేర్ హౌసింగ్‌కి ఇండస్ట్రియల్ స్టేటస్
## పిపిపి కింద కొత్త ఇండస్ట్రియల్ పార్కులు
## వైఎస్సార్ ఎపి1 యాప్ ద్వారా 21 రోజుల్లో 96 క్లియరెన్స్‌లు

2023-27 ఇండస్ట్రియల్ పాలసీ ఆవిష్కరణ సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి



సోమవారం విశాఖలో నూతన పారిశ్రామిక విధానాన్ని ఆవిష్కరిస్తున్న పరిశ్రమల మంత్రి అమర్నాథ్, తదితరులు

**విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త:** సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామికవేత్తలు పలురకాల అసౌకర్యాలకు గురవుతుంటారు ఈ పరిస్థితికి స్వస్తిపలికి, ప్రస్తుత ఇండస్ట్రీయల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే 2023-27 సంవత్సరానికి సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తన కున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారిశ్రామిక విధానాన్ని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ1 యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రీయల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతేకాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్‌లను కేవలం 21రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ 1 అనే కొత్త యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైఎస్సార్ ఏపీ 1 సెంటర్‌ని అందుబాటులో తీసుకురానున్నామని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాథ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి అన్నిజిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఉమెన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని మంత్రి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 14సెక్టార్లను పరిగణలోకి ≫2

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

సామాన్యభక్తులకు అధికప్రాధాన్యత కోసమేనని టిటిడి 2లో

వారాంతంలో పూర్తిగా విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దుదిశగా యోచన!?






# వడ్డీకాసుల వాడికే జరిమానా!

## రూ.1014 కోట్లు చెల్లించాలని కేంద్రం హుకుం జారీ

## విదేశీ అజ్ఞాత భక్తుల కానుకలపై ఆర్‌బిఐ కన్నెర్ర

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వడ్డీకాసుల వేంకటేశ్వరునికి మొక్కుబడుల రూపంలో ముడుపు కట్టి కానుకలు, విరాళాలు చెల్లిస్తుంటారు. ఇలా విదేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్నవారేగాక స్వయంగా రాలేని భక్తులు తమ ముడుపులను, కానుకలను విరాళాల రూపంలో వడ్డీకాసులవానికి పలు రకాలుగా చెల్లిస్తారు. ఇలా విదేశీభక్తులు ఆన్‌లైన్ ద్వారా (ఈ హుండీవిధానంలో) నగదు రూపంలో కానుకలు పంపుతారు. విరాళాల చెల్లింపుల్లో కొందరు భక్తులు తమ పేర్లను వెల్లడించడానికి ఇష్టపడరు. గోప్యత చూపుతారు. ఇలా వివరాలు వెల్లడించని సుమారు 26కోట్ల రూపాయలు అందాయి. ఆ మొత్తాన్ని ఎస్‌బిఐ టిటిడి ఖాతాలో జమచేయకుండా మూడేళ్ళుగా పక్కన పెట్టింది. దీనిపై నెలకొన్న సందిగ్ధత, సమస్యను పరిష్కరించాలని కోరుతూ టిటిడి కేంద్రానికి లేఖ రాసింది. లేఖలను పరిశీలించిన కేంద్ర హోంమంత్రిత్వశాఖ టిటిడికి 2019 సంవత్సరానికి సంబంధించి 1.014కోట్లు జరిమానా చెల్లించాలని పేర్కొంది. ఇటీవల కేంద్ర ఎఫ్‌సిఆర్‌ఎ విభాగం వార్షిక రిటర్న్స్‌లో ఇ హుండీలో కానుకలు వేసిన వారి చిరునామాలు లేవని ఉన్నతాధికారులకు లేఖ రాసింది. దీనిపై ఆర్‌బిఐ టిటిడికి మొత్తం 3.19 కోట్ల రూపాయలు జరిమానా విధించింది. ధార్మిక సంస్థకు కేంద్రం జరిమానా విధించడంపై కాంగ్రెస్ సీనియర్‌నేత జైరామ్‌రమేష్ ట్వీట్ ≫2

## అచ్చెన్న హత్యకేసులో

# ముగ్గురి అరెస్ట్

**కడప క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** కడప పశువైద్యశాల డిప్యూటీ డైరెక్టర్ అచ్చెన్న హత్య కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అక్కడే పని చేస్తున్న తన కింది స్థాయి అసిస్టెంట్ సర్జన్ డా.సుభాష్‌చంద్రబోస్, కలసపాడుకు చెందిన అతని బావమరిది మావలూరు చెన్నకృష్ణ, అన్నమయ్య జిల్లా గుర్రంకొండ ఇందిరమ్మ కాలనీకి చెందిన బాలాజీ నాయక్‌లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ హత్యకు గల కారణాలను వివరించడంతో పాటు నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పశువైద్య శాలలో పని చేసే అసిస్టెంట్ డైరెక్టర్ అచ్చెన్నకు అసిస్టెంట్ సర్జన్‌గా పని చేస్తున్న సుభాష్ చంద్ర బోస్‌లకు డ్యూటీ విధులకు సంబంధించి గత కొంత కాలంగా మనస్పర్థలు కొనసాగుతున్నాయని ఇందులో భాగంగా సుభాష్‌చంద్రబోస్‌కు జీతం రాకుండా అతని బ్యాంకు ఖాతాకు చెందిన సీఎంఎస్ మరియు ఎఫ్ఆర్ఎస్ సిస్టంల నుంచి అతన్ని తొలగించడంతో పాటు ప్రభుత్వానికి సరెండర్ చేయడం కారణంగానే సుభాష్‌చంద్ర అచ్చెన్నపై కక్ష పెంచుకొని ఎలాగైనా హత్య చేయాలన్న ఉద్దేశంతో అచ్చన్న హత్యకు పథకం రూపొందించి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందన్నారు. అచ్చెన్న ఈనెల 12వ తేదీ స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రార్ధనలు ముగించుకొని బయటకు రాగానే సుభాష్‌చంద్రబోస్, అతని బావమరిది చెన్నకృష్ణ, బాలాజీ నాయక్‌లు కిడ్నాప్ చేసి ఓ కారులో ఎక్కించుకొని మద్యం సేవించుకుంటూ రాయచోటికి వెళ్లి అక్కడి నుంచి తిరిగి గువ్వల చెరువు ఘాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడే కొట్టి చంపి పారేశారని ఎస్పీ తెలిపారు. అంతేకాకుండా అతన్ని సెల్‌ఫోన్‌ను సి.కె.దిన్నె కొండల్లో పారేశారన్నారు. అయితే ఈనెల 14వ తేదీ అచ్చన్న కుమారుడు తన తండ్రి కనిపించలేదని వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసి ఆ కోణంలో కేసు దర్యాప్తును సీఐ నాగరాజు వారి సిబ్బంది ప్రారంభించడం జరిగిందన్నారు. విచారణలో భాగంగా అచ్చన్న సెల్‌ఫోన్ కాల్ డేటా పరిశీలించి టవర్ లొకేషన్ మేరకు దర్యాప్తును ప్రారంభించగా ఇతని సెల్‌ఫోన్‌తో కనెక్ట్‌తో ఉన్న అదే విధంగా ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ సుభాష్‌చంద్రబోస్ అని తెలియడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వాస్తవాలు బయటపడ్డాయన్నారు. తనకు జీతం రాకుండా చేయడంతో పాటు తన సహోద్యోగుల మధ్య అవమానకరంగా భావించి అచ్చెన్నను హత్య చేయాలనే ఉద్దేశంతో ఈనెల 11న పోరుమామిళ్ల లాడ్జీలో సుభాష్‌చంద్రబోస్, కలసపాడుకు చెందిన అతని బావమరిది చెన్నకృష్ణ, గుర్రంకొండకు చెందిన బాలాజీ ≫2



నిందితులను అదుపులోకి తీసుకుని మీడియాకు చూపుతున్న ఎస్పీ

## మరికొందరి పాత్రపై కొనసాగుతున్న దర్యాప్తు
## హత్యలో ప్రమేయం ఉన్న వారిని వదలం: ఎస్పీ అన్బురాజన్



సోమవారం ఏపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న ఏపీ హైకోర్టు జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్

# కీలక రంగాల్లో ప్రపంచబ్యాంకు సాయం

≫ సహకారం కొనసాగుతుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానె కొమీ తెలిపారు.మీ రాష్ట్రంలో డైనమిక్ పారిశ్రామిక రంగం, వైద్యరంగాలు ఉన్నాయి,మీరు జాతీయస్థాయిలో ఆదర్శనీయంగా చేస్తున్న ఈ కార్యక్రమాలన్నింటికీ మా సహకారం ఉంటుందని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానె కొమీ తెలిపారు.విద్యారంగంలో మీరు సాధిస్తున్న ప్రగతి అద్భుతమని ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానె కొమీ ప్రశంసించారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానె కొమీ మాట్లాడిన తరువాత రాష్ట్రంలో ఆయా రంగాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. విద్యారంగంలో 12 రకాల పాలసీ నిర్ణయాలను కల్పిస్తున్నామన్నారు. ఆరవ తరగతి నుంచి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.వచ్చే జూన్ కల్లా వీటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీంతో పాటుగా బోధనా పద్ధతులను పూర్తిగా మారుస్తున్నామన్నారు. పాఠశాలల్లో డిజిటలైజేషన్ చేపడుతున్నారు.8వ తరగతి నుంచి బైజూస్‌ను అందించి విద్యావిధానంలో ఒక మార్పును తీసుకుని వచ్చామన్నారు. తమకు ఆర్థికంగా కాకుండా మంచి విధానాలను అమలు చేయడంలో సాంకేతికంగా సహకారం అందించాలన్నారు. ప్రపంచబ్యాంకు డైరెక్టర్ అగస్టేతానె కొమీను సీఎం జగన్ సముచిత రీతిన రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించారు.సుధీర్ మెంజరిగా, కార్తిక్ పెంగ్ఠల్,ఆంధ్రా డి గుడ్‌వ్యాండ్,హూన్ సాహిబ్‌ఫ్,జాన్ ఒనీ,టీనా ఎన్ హార్, భావన భాటియా తదితర ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

**విశాఖ,తిరుపతి, పులివెందులల్లో అంతర్జాతీయ స్కూళ్లు:** రాష్ట్రంలోని పులివెందుల, విశాఖ,తిరుపతిల్లో అంతర్జాతీయ స్కూళ్ళ ఏర్పాటుకు శ్రీస్వామినారాయణ గురుకుల్ ట్రస్టు సభ్యులు ప్రతినిధులు ముందుకు వచ్చారు.ఈ మేరకు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.రాష్ట్రంలో విద్యారంగంలో అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వారు అభినందించారు. స్వామినారాయణ్ గురుకుల్ ట్రస్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో 100 ఎకరాల భూమిని ఇచ్చినట్లు వారు సీఎం జగన్ తెలిపారు.అక్కడ అత్యంత ప్రతిష్ఠాత్మక స్వామినారాయణ్ గురుకుల్ విశ్వవిద్యాలయం స్థాపించామన్నారు.తమ ట్రస్టు తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, ఛత్తీస్‌గఢ్,రాజస్థాన్, న్యూఢిల్లీ,యూఎస్ఏ,యూకె,కెనడా ఆస్ట్రేలియాలలో 52 విద్యాసంస్థలు ఉన్నట్లు తెలిపారు.స్వామి నారాయణ్‌ట్రస్టుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం జగన్ తెలిపారు.స్వామి నారాయణ్‌ట్రస్టు ప్రతినిధులు సుఖ్‌వల్లభ్‌స్వామి,మంత్ర స్వరూప్‌స్వామి,ధ్రువ్‌స్వామి, విష్ణుదేవ్ స్వామి, మాజీ మంత్రి జలగం ప్రసాదరావు, విజయవాడ ఎంఎల్‌ఏ మల్లాది విష్ణులు సీఎం జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# పర్యాటకం పరుగులు

≫వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాలు కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్య క్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన ఆలయాల కల్పించాల్సి వుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుండి ప్రత్యేక టూరిజం సర్వీసులు ఏర్పాటు చేయడం కీలకంగా తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహం ఏర్పాటు, దానితో పాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికి వివరించాలన్నారు. మన పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు.అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికి మనం అనుకున్నట్లుగా పర్యాటక ప్రాంతాలలో అభివృద్ధి చేస్తున్న చోట సెవెన్ స్టార్,ఫైవ్ స్టార్ హోటళ్ళు అభివృద్ధి చెందాలన్నారు. విజయవాడ, విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సివుందన్నారు.ఎక్కడైన గ్రద పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార్యాచరణను రూపొందించాలన్నారు.విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు.అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు.మనం అనుకున్నట్లుగా రాష్ట్రానికు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు.ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాల్లో ప్రయోగంశాలను,విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు.మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర,ఇతర ప్రాధాన్యతలను తెలిపే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో,వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాన్ని ప్రాంతాల్లో ఇప్పటికే మనం కల్పించినట్లు ఏర్పాటు చేపట్టన్నారు.కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు.విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు.మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు.కీలకంగా అక్కడ ఆకర్షణీయంగాల తో పాటు పరిశుభ్రత,స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించే రీతిలో ఏపీ పర్యాటక రంగంలో గుర్తింపు రావాలన్నారు.సంక్షేమ కార్యక్రమాలు సంబంధించి మనం ఆంత ఆదాయం మెరుగైన రీతిలో వ్యవహరించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిదిద్దాలన్నది సీఎం జగన్ ఆదేశించారు.రాష్ట్రంలో నగర కేంద్రాలన్నింటి చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యాలున్నందున ఆయా ప్రదేశాలపై ఆసక్తి కలిగించి పర్యాటకుల ఆకర్షించాలని సీఎం జగన్ ఆదేశించారు.



## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో సీఎం వైఎస్ జగన్ సోమవారం మర్యాదపూర్వకంగా సోమవారం సాయంత్రం భేటీ అయారు.తాడేపల్లి నుంచి విజయవాడలో రాజ్‌భవన్‌కు చేరుకున్న సీఎం జగన్‌కు అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు.అనంతరం గవర్నర్‌తో సీఎం జగన్ దాదాపు గంటన్నర మాట్లాడారు.పలు అంశాలపై వారి నడుమ చర్చ జరిగింది.తాజా రాజకీయ పరిస్థితులపై సీఎం జగన్‌ను గవర్నర్ అబ్దుల్ నజీర్ అడిగి తెలుసుకున్నారు.వైఎస్సార్ ఆసరాతో పాటుగా 2023-24ఆర్థిక సంవత్సరంలో అమలు చేసే పలు సంక్షేమ కార్యక్రమాలు, సంబంధిత క్యాలెండరు ఇతరాంశాలపై సీఎం జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు.అసెంబ్లీ సమావేశాలు,ఎంఎల్‌సి ఎన్నికలు ఇతర రాజకీయాంశాలపైన సీఎం జగన్,గవర్నర్ అబ్దుల్ నజీర్ నడుమ చర్చకు వచ్చినట్లు సమాచారం.గవర్నర్‌తో భేటీ అనంతరం సీఎం జగన్ తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరుకున్నారు.గవర్నర్‌తో భేటీ సందర్భంలో ఆయనను సీఎం జగన్ సత్కరించారు.ఆయనకు ప్లాంట్ మెమొంటోను అందజేశారు.



సోమవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఈవో ఏవీ ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాజ్ భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకున్న సందర్భంలో ఆయనను వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానిస్తూ శుభపత్రికను అందజేశారు.ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 9వ వరకు జరుగుతాయి.ఉత్సవాలను విశిష్టతను గురించి ఈవో ధర్మారెడ్డి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్‌కు వివరించారు. గవర్నర అబ్దుల్ నసీర్‌ను టీటీడీ తరపున ఈవో సత్కరించారు.ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు.సమకాలీన పరిస్థితులపై కొద్దిసేపు గవర్నర్ అబ్దుల్ నసీర్‌తో జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ ముచ్చటించినట్లు సమాచారం.

# అచ్చెన్న హత్యకేసులో ముగ్గురి అరెస్ట్

≫ నాయక్ ముగ్గురు కలిసి హత్యకు కుట్ర పన్నారని ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ గువ్వల చెరువు ఘాట్‌లో ఒక గుర్తు తెలియని మృతదేహం లభించడంతో ఆ మృతదేహాన్ని పరిశీలించగా అచ్చెన్నదని భావించి రామాపురం పోలీసు స్టేషన్ పరిధిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహంలోని కొన్ని ఆధారాలను ఎఫ్ఎస్ఎల్ రిపోర్టుకు పంపించామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే మరికొందరిని విచారించి హత్యలో సంబంధం ఉన్న వారిని అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. వీరి ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. విచారణ కొనసాగుతోందని ప్రమేయం ఉన్న ఎవరినీ వదిలిపెట్టమని వివరించారు. **సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి : మందా కృష్ణ మాదిగ:** అచ్చన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అచ్చన్న హత్యకు గురైన రామాపురం గువ్వల చెరువు ఘాట్‌లోని సంఘటనా స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసి అచ్చన్న హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యాలయ ఉద్యోగుల హత్య పాల్పడితే దళిత ఉద్యోగులకు రక్షణ ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఈ హత్య వెనక అధికారి ప్రమేయం కూడా వెలికితీయాలని ఎస్పీని కోరారు. కడప అనంతపురం, విశాఖ, కాకినాడలో దళిత ఉద్యోగులు హత్యకు గురి కావడం చూస్తుంటే రాష్ట్రంలో దళితుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందన్నారు. కడపలో అచ్చన్న తనకు ప్రాణాపాయం ఉందని లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ హత్య వెనక ఉన్న ఉన్నతాధికారుల హస్తం బయటపడాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవ్థాపకుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కాగా ఫిర్యాదు చేసిన వారిలో ఒక్కరినీ విచారిం చలేదని తెలిపారు. మృతదేహం లభ్యమయ్యాకే హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని క్రిష్ణ మాదిగ హెచ్చరించారు.

| SINGAM KUIL YELLOW MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
| 1st Prize Rs.100000/- 925118 | 1st Prize Rs.100000/- 726529 |
| 2nd Prize Rs.7000/- 27125 | 2nd Prize Rs.7000/- 34792 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18818 29506 42229 44503 47484 | 08946 10067 20573 35545 51161 |
| 59212 69448 75319 89862 92546 | 52135 58833 61256 77040 80811 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1352 2088 3260 3336 4500 6288 7242 | 0574 1601 1865 3247 3340 6972 7042 |
| 7477 8385 9101 | 7265 9233 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 1309 3928 3956 4266 5362 7064 | 0725 0870 0899 1362 3094 5331 5465 |
| 7640 8209 9209 | 6856 8605 9730 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1647 3559 4792 6168 7286 8871 | 0006 1640 3183 4983 6328 7382 9424 |
| 0104 1659 3579 4828 6226 7455 8949 | 0070 1645 3208 5125 6338 7401 9485 |
| 0113 1751 3611 4837 6254 7520 8990 | 0105 1715 3322 5141 6383 7443 9560 |
| 0138 1808 3767 4900 6320 7602 9308 | 0188 1885 3396 5264 6486 7578 9700 |
| 0254 2090 3912 4957 6363 7709 9463 | 0330 1992 3501 5349 6501 7853 9721 |
| 0255 2177 3943 5035 6430 7781 9479 | 0348 2111 3670 5627 6534 7977 9722 |
| 0279 2260 3955 5131 6532 8014 9507 | 0549 2480 3875 5750 6660 8229 9799 |
| 0284 2836 4024 5157 6644 8185 9795 | 0754 2517 3892 5857 6757 8278 9869 |
| 0302 2920 4179 5346 6771 8280 9842 | 0785 2802 4007 5863 6834 8316 9963 |
| 0360 2962 4388 5498 6873 8436 9930 | 0893 2884 4024 5953 6896 8432 9977 |
| 0726 2998 4517 5520 6906 8473 | 0955 2953 4107 6051 6912 8560 |
| 0940 3346 4640 5566 7005 8491 | 1053 2974 4169 6115 7056 8750 |
| 1130 3480 4657 5763 7021 8602 | 1337 3026 4597 6146 7127 8883 |
| 1250 3484 4720 5764 7129 8831 | 1591 3043 4738 6162 7177 8985 |
| 1504 3507 4752 5939 7168 8868 | 1594 3057 4776 6295 7213 9091 |

| ROSA DEAR ROYAL MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
| 1st Prize Rs.100000/- 213247 | 1st Prize Rs.100000/- 578964 |
| 2nd Prize Rs.7000/- 70125 | 2nd Prize Rs.7000/- 69847 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02480 08159 17013 38621 51528 | 10145 14517 24739 45662 48615 |
| 67133 68033 73460 75356 80738 | 56954 58425 59235 87853 94632 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1175 1182 1702 3829 3900 4035 5045 | 1583 2091 2350 2419 5650 6237 6630 |
| 5168 5790 8498 | 6824 9699 9719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0173 1689 2627 3749 4868 7237 8256 | 0096 0593 0832 3130 3600 3829 5596 |
| 8681 8723 8938 | 7907 8101 9182 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0161 1692 2778 3704 5473 6813 8829 | 0051 1393 2604 4874 6526 7870 9121 |
| 0359 1696 2817 3727 5521 7050 8892 | 0108 1711 2632 5507 6585 7905 9189 |
| 0480 1801 2871 3754 5531 7369 8978 | 0138 1853 2849 5549 6781 8088 9295 |
| 0497 1868 3025 3780 5669 7435 9112 | 0202 1854 2944 5666 6834 8148 9509 |
| 0539 1887 3179 4073 5696 7573 9116 | 0350 1957 3393 5745 6869 8178 9553 |
| 0611 1906 3225 4202 5714 7768 9117 | 0370 2049 3606 5755 6981 8198 9583 |
| 0661 1913 3228 4314 5800 7789 9446 | 0401 2093 3804 5817 7025 8254 9629 |
| 0716 2002 3230 4548 5815 7812 9776 | 0402 2193 3873 5849 7038 8260 9640 |
| 0732 2006 3312 4664 6075 8049 9837 | 0406 2214 4080 5873 7107 8548 9647 |
| 0788 2284 3422 4673 6188 8499 9947 | 0817 2294 4171 5927 7316 8653 9995 |
| 0875 2314 3446 4965 6192 8540 | 0835 2306 4229 6004 7399 8723 |
| 1025 2343 3544 5153 6481 8666 | 0999 2428 4684 6163 7717 8797 |
| 1139 2576 3627 5200 6717 8731 | 1154 2491 4751 6248 7811 8893 |
| 1242 2603 3630 5227 6792 8798 | 1155 2529 4756 6265 7815 9034 |
| 1378 2714 3674 5426 6808 8824 | 1205 2543 4837 6384 7855 9100 |

| THANGAM VAIRAM LUCK MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
| 1st Prize Rs.100000/- 664395 | 1st Prize Rs.50000/- 512986 |
| 2nd Prize Rs.7000/- 11470 | 2nd Prize Rs.7000/- 91990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03244 17759 36865 57579 58688 | 01923 18804 20395 20872 37575 |
| 60639 67701 72465 82590 86069 | 42994 44693 66453 93707 95035 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2480 2601 3163 4393 5534 5739 6792 | 2057 2136 3483 3612 3930 4287 7452 |
| 7161 7303 7747 | 7533 7583 7833 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0331 3154 3866 5084 6968 7328 8830 | 1337 1495 3857 4129 4453 6869 6903 |
| 8840 9070 9806 | 7772 9121 9136 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0014 1616 3104 4058 5580 7447 9218 | 0021 1319 2910 5058 6671 7863 9192 |
| 0044 1662 3120 4081 5617 7728 9388 | 0111 1595 3176 5151 6688 7888 9285 |
| 0064 1696 3234 4101 5764 7830 9423 | 0131 1633 3213 5215 6819 7974 9397 |
| 0091 1872 3264 4257 5906 7883 9534 | 0173 1667 3412 5328 6870 8048 9431 |
| 0113 1933 3273 4335 6010 7954 9554 | 0235 1693 3477 5353 6904 8118 9449 |
| 0138 1959 3315 4456 6019 8325 9618 | 0236 1713 3913 5549 6991 8179 9452 |
| 0277 2109 3397 4722 6086 8459 9624 | 0248 2010 4122 5564 7051 8279 9499 |
| 0439 2111 3548 4812 6330 8568 9639 | 0303 2085 4139 5649 7054 8726 9691 |
| 0459 2244 3618 4851 6524 8581 9785 | 0325 2132 4231 5687 7080 8727 9807 |
| 0663 2353 3694 5034 6706 8648 9894 | 0333 2453 4434 5781 7127 8802 9909 |
| 0670 2404 3776 5173 6730 8816 | 0412 2498 4490 5960 7183 8821 |
| 0865 2502 3803 5437 6764 8918 | 0891 2678 4575 6018 7266 8853 |
| 0868 2600 3889 5456 7243 8968 | 0946 2733 4807 6174 7297 9110 |
| 1013 2948 4023 5462 7266 9008 | 1039 2751 4810 6297 7629 9179 |
| 1200 3101 4050 5496 7402 9091 | 1219 2908 5043 6327 7745 9181 |

| NALLANERAM MANI LUCK MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
| 1st Prize Rs.50000/- 223157 | 1st Prize Rs.50000/- 437582 |
| 2nd Prize Rs.7000/- 49822 | 2nd Prize Rs.7000/- 07730 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16843 18945 20259 31454 41199 | 05833 07550 27319 29302 32188 |
| 48001 51823 92484 93123 99060 | 50980 52728 56017 63914 84771 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0209 1894 2518 4636 5398 6005 6935 | 1854 2124 3988 3997 4505 4830 4861 |
| 7640 9373 9587 | 7748 7942 9207 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1346 1533 1877 3205 6566 6931 7487 | 0196 1337 2426 2901 3065 3377 3523 |
| 7934 9265 9789 | 7673 9372 9898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0344 1408 2930 4532 5376 8010 9013 | 0344 1758 2956 3928 5654 7452 9275 |
| 0391 1515 3138 4671 5469 8066 9241 | 0381 1761 2996 4302 5665 7461 9291 |
| 0418 1536 3606 4906 5711 8090 9286 | 0498 1836 3067 4303 5821 7488 9399 |
| 0680 1696 3622 4930 5879 8202 9308 | 0683 1877 3112 4317 6213 7515 9435 |
| 0711 1861 3725 4956 5884 8355 9537 | 0800 1906 3390 4342 6326 7692 9464 |
| 0730 1881 3763 5039 5982 8356 9543 | 0820 1953 3432 4372 6370 8481 9532 |
| 0745 1943 3796 5046 6010 8406 9569 | 0839 2102 3492 4532 6419 8585 9626 |
| 0747 1966 3952 5091 6361 8455 9708 | 0859 2104 3625 4562 6485 8587 9807 |
| 0956 2021 4032 5105 6526 8494 9787 | 0925 2327 3684 4594 6560 8670 9867 |
| 0961 2217 4041 5116 6552 8593 9868 | 1103 2334 3722 4671 6661 8826 9913 |
| 1020 2514 4118 5181 6586 8606 | 1152 2449 3737 5027 6937 8883 |
| 1073 2724 4150 5202 6856 8685 | 1301 2477 3773 5235 6954 8910 |
| 1221 2767 4233 5229 7040 8955 | 1320 2541 3865 5273 7067 8958 |
| 1304 2773 4325 5266 7757 8957 | 1573 2794 3885 5339 7098 8988 |
| 1336 2880 4516 5277 8009 8958 | 1682 2830 3897 5448 7162 9106 |

| KUMARAN VISHNU SUN MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
| 1st Prize Rs.50000/- 375914 | 1st Prize Rs.50000/- 968593 |
| 2nd Prize Rs.7000/- 37587 | 2nd Prize Rs.7000/- 46735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09154 24698 47528 47622 56767 | 00791 14862 21862 29702 35567 |
| 60328 67718 77590 78532 95418 | 41676 82719 90219 92775 96857 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4245 4470 5707 6388 6515 7309 7828 | 0651 2761 4101 4276 4439 8160 9068 |
| 7956 9139 9683 | 9422 9539 9569 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1759 1767 3383 3444 4550 5553 5633 | 0382 0805 0918 1416 4518 5820 7145 |
| 6813 8108 9953 | 7209 7808 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 0977 3361 4743 6211 7412 9065 | 0019 1219 2368 3771 5475 6984 9024 |
| 0097 1037 3516 5002 6324 7467 9142 | 0030 1302 2400 3803 5503 7005 9034 |
| 0113 1125 3570 5286 6325 7565 9224 | 0033 1311 2431 3891 5524 7190 9043 |
| 0223 1131 3647 5417 6423 7709 9283 | 0149 1315 2474 3965 5939 7351 9081 |
| 0265 1959 3721 5587 6505 7889 9359 | 0153 1393 2574 4115 5969 7584 9263 |
| 0327 2048 3804 5670 6657 8095 9376 | 0249 1406 2661 4142 6085 7612 9691 |
| 0401 2354 3837 5671 6685 8131 9435 | 0270 1717 2832 4262 6178 7657 9700 |
| 0435 2395 3892 5700 6720 8432 9688 | 0430 1817 2833 4843 6391 7836 9756 |
| 0466 2746 3990 5846 6915 8555 9909 | 0456 1845 2967 4857 6409 7926 9872 |
| 0513 2795 3999 5937 7060 8649 9934 | 0547 1965 3112 5126 6558 7930 9957 |
| 0526 2800 4063 5954 7074 8699 | 0686 2000 3152 5220 6567 8063 |
| 0536 2817 4076 5957 7151 8807 | 0711 2009 3339 5276 6652 8141 |
| 0607 2842 4268 5965 7208 8848 | 0736 2125 3472 5305 6672 8641 |
| 0672 3063 4359 6088 7238 8886 | 0828 2150 3516 5317 6674 8725 |
| 0871 3282 4495 6152 7345 8932 | 0879 2338 3647 5324 6909 9017 |

| SWARNALAXMI LION PEARL MONDAY DrawDate on:27/03/23 | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
| 1st Prize Rs.50000/- 126542 | 1st Prize Rs.50000/- 745845 |
| 2nd Prize Rs.7000/- 17594 | 2nd Prize Rs.7000/- 59632 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18509 25567 28564 39675 47290 | 12247 14684 24783 35063 35478 |
| 59375 74938 85742 90453 97323 | 58341 63280 73509 84342 96361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0068 0237 1392 1599 4238 4555 4580 | 1566 1715 4899 5804 6256 7166 7271 |
| 5055 5374 9107 | 7731 8320 9471 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0060 1670 2326 4342 6461 6551 7920 | 0104 0808 2465 2723 3922 5079 6884 |
| 8710 9678 9875 | 8539 8970 9162 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1528 3003 4922 6083 7535 8782 | 0008 1160 2940 3651 5750 7434 8470 |
| 0028 1643 3036 5068 6090 7536 8852 | 0268 1261 2983 3683 5842 7463 8623 |
| 0057 2012 3056 5223 6356 7797 8953 | 0466 1517 2987 3972 5955 7469 8839 |
| 0106 2021 3109 5289 6479 7907 9054 | 0483 1738 3128 4089 6022 7479 8938 |
| 0403 2064 3200 5295 6502 7919 9144 | 0517 1909 3146 4254 6172 7511 8954 |
| 0503 2310 3511 5300 6531 7921 9269 | 0539 1970 3278 4324 6183 7745 8988 |
| 0589 2322 3590 5522 6673 7993 9279 | 0556 2000 3302 4446 6571 7883 9179 |
| 0659 2379 3976 5536 6819 8110 9603 | 0587 2019 3345 4648 6592 7947 9230 |
| 0883 2446 4304 5559 6821 8127 9736 | 0653 2158 3371 4781 6823 7979 9462 |
| 0898 2737 4400 5598 6881 8160 9741 | 0658 2385 3525 4951 6961 8159 9964 |
| 0976 2780 4438 5687 7070 8473 | 0703 2430 3602 4992 7052 8285 |
| 0994 2825 4443 5772 7273 8495 | 1041 2464 3613 5065 7090 8332 |
| 1005 2880 4520 5800 7413 8558 | 1052 2485 3620 5174 7204 8348 |
| 1173 2934 4587 5943 7471 8682 | 1122 2558 3642 5185 7244 8390 |
| 1433 2964 4813 5961 7521 8737 | 1128 2699 3646 5604 7395 8464 |

# వెంకన్న దర్శన టిక్కెట్ల కోటాకు 'కోత'!

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వేసవిసెలవులు, శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తరలిరానున్న అశేషసంఖ్య భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 15వతేదీ నుంచి జులై 15వరకు మూడునెలలు అన్ని రకాల దర్శన టిక్కెట్ల సంఖ్యను కుదించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. వేసవిసెలవుల్లో దేశవిదేశాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందనేది టిటిడి పెద్దల అభిప్రాయం. ఇప్పటికే కోవిడ్ పూర్తిగా నిర్వీర్యం కావడంతో గత ఏడాది ఏప్రిల్ నుంచి అశేషసంఖ్యలో తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ రద్దీని ముందుగానే అంచనావేస్తున్న టిటిడి అధికారులు ఈ ఏడాది వేసవిసెలవులు మొదలయ్యే ఏప్రిల్ 15నుంచి జులై 15వరకు సామాన్యభక్తులకు అధిక ప్రాధాన్యతకల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా సిఫార్సు లేఖలపై జారీచేస్తున్న విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి బ్రేక్, పర్యాటకశాఖకు ఇస్తున్న ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, వర్చువల్ సేవలు, ఆన్‌లైన్‌లో,సిఫార్సులపై ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లనుకూడా తగ్గించే దిశగా టిటిడి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏప్రిల్ 15వతేదీ తిరుమలలో జరగనున్న టిటిడి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుని అమలుచేస్తామని సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. భక్తుల సూచనలు పరిగణనలోనికి తీసుకుని ఏప్రిల్ 1నుంచి దివ్యదర్శనమ్ టోకెన్లు జారీచేస్తామని,వేసవిసెలవుల్లో సామాన్యభక్తులకు త్వరగా, వెంకన్న దర్శనమ్ కల్పించేందుకు అన్నిరకాల సిఫార్సులకోటా తగ్గిస్తామన్నారు. విఐపిలు కూడా రానున్న మూడునెలలు సిఫార్సు లేఖలను తగ్గించాలని కోరారు. దీనివల్ల సామాన్యభక్తులు వెంకన్న దర్శనం కోసం ఎక్కువ సమయం వేచివుండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుం దన్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500 గదులు ఉన్నాయని, ముఖగుర్తింపు సాంకేతికత ఆధారంగా గదులు కేటాయింపు జరుగుతుండటంతో 85శాతం గదులు సామాన్యభక్తులకు కేటాయిస్తు న్నామన్నారు. తిరుమలలో భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలందించేందుకు మరింతమందిఎక్కువగా శ్రీవారిసేవకుల సహాయం అందుకుంటామన్నారు. భక్తులకు అదనపు లడ్డూలు సిద్ధం చేస్తామన్నారు. వేసవిసెలవుల్లో ఇబ్బందులు లేకుండా సామాన్యభక్తుల దర్శనాలకు ప్రాధాన్యతనిస్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి వెల్లడించారు. ఈ మీడియా సమావేశం లో డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, విజిఒ బాలిరెడ్డి, ఏసిఆర్ఒ నీలిమా, కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు.

# 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

≫ తీసుకున్నామని ఆయా సెక్టర్లులో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ గ్రీన్ హైడ్రోజన్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్ ఎరోస్పేస్ రంగాలలో 15వందల కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న దేశ విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే.. రాష్ట్రంలోన సుస్థిర ప్రభుత్వం సంస్కరణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని వివరించారు. ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 947కిలోమీటర్లు సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నమని తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీటిని ఆనుకుని సుమారు 48వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్‌షిప్ కింద కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రియల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని కూడా మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్షను తీసకురానున్నామని ఆయన చెప్పారు.ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కన్సెప్ట్‌ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హోదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లోకాస్ట్‌లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకువస్తున్నామని అమర్నాథ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవ్తేతలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తొడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి?ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రుపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి అందుకు తగ్గట్టు ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రియల్ పాలసీ ఆపరేషన్ గైడ్‌లో లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్ శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐడిసి చైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దర్యాప్తు ఇంకా ఎంతకాలం?

≫ మారిందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. హత్యకు గల ప్రధాన కారణాలు,ఉద్దేశాలు ముందు సిబిఐ బయట పెట్టాలని ఆదేశించింది.ఎన్నాళ్ళు నుంచి విచారిస్తున్నారు.హత్యకు కారణాలు గురించి ఏమీ తెలుసుకున్నారో వెల్లడించండని ప్రశ్నించింది.ఈ కేసులో సిబిఐ దర్యాప్తు అధికారి ఎం చేస్తున్నారు.ఆయనను వెంటనే మార్చండి.ఇంకో అధికారిని నియమించండంటూ ఆదేశించండి.కాదు ఇప్పుడున్న అధికారినే విచారణ అధికారిగా కొనసాగించాలనుకుంటే అలానే చేయండి,కేసు దర్యాప్తు ఎందుకు జాప్యం అవుతుందో వెల్లడిం చాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ కేసులో సిబిఐ డైరెక్టర్ నుంచి ఒక కీలక నిర్ణయం తీసుకోవాలని కోరింది.సీబీఐ దాఖలు చేసిన సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. కేసు అంతా రిపోర్టులో రాజకీయశత్రుత్వంతో జరిగిందని రాసారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.మేరిట్స్ మీద ఎటు వంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది.ఈ కేసు విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

## వడ్డీకాసులవాడికే జరిమానా!

≫చేయడం సంచలనంగా మారింది. **ఆర్‌బిఐ జరిమానా చెల్లిస్తాం:టిటిడి:** దీనిపై తాజాగా సోమవారం మధ్యాహ్నం తిరుమలలో మీడియా సమావేశంలో ఆర్‌బిఐ వేసిన జరిమానాను కట్టి స్తామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. విదేశాల నుంచి త్వరలో ఎఫ్‌సిఆర్ఎ లైసెన్స్ కాలపరిమితి ముగియడంతో రెన్యూవల్ చేయమని కోరామన్నారు. వెంకన్న హుండీలో కానుకల ద్వారా టిటిడి ఖజానాలో 30కోట్ల రూపాయలు విదేశీ కరెన్సీ ఉందని చెప్పారు.



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి

## వారం - వర్జ్యం

28-3-2023 మంగళవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తె ఉత్తరాభాద్ర
సప్తమి రా.08-24; మృగశిర సా.06-59
వర్జ్యం తె.04-05 ల 05-49
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రముఖులను సందర్శిస్తారు. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృషభం:** కుటుంబ గౌరవం పెంపొందు తుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**మిథునం:** ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**సింహం:** వ్యాపారులకు బాగుం టుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** సామాన్య ధన లాభం. మానసిక అలసటకు లోనవుతారు.

**తుల:** శుభ కార్య ఆలోచనలు ఫలిస్తాయి. సంతాన ప్రాప్తి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృశ్చికం:** విద్యార్థులకు శ్రమ అధికం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. బంధువులను కలుసుకుంటారు.

**మకరం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబ సౌఖ్యం. చర్చలు ఫలిస్తాయి.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నకిలీ పోలీసు అరెస్టు

## ఎస్ఐ టి.జి.నరేంద్రప్రసాద్ వెల్లడి


రాజవొమ్మంగి పోలీసులు పట్టుకున్న నకిలీ పోలీసు

**రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త:** పోలీసు అంటూ నమ్మించి మోటార్ బైకులు చోరీ చేస్తున్న నకిలీ పోలీసును అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పోలీసులు సోమవారం రాజవొమ్మంగి శివారున పట్టుకుని అరెస్టు చేసి రంపచోడవరం కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 23 తేదీన రాజవొమ్మంగి పోలీసులకు కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన దూరి వెంకటప్రసాద్ తన మోటార్‌బైక్ ను పోలీసు అంటూ ఈనెల 23 తేదీన చోరీ కాబడిందని ఫిర్యాదు చేసారన్నారు. 27తేదీ రాజవొమ్మంగి గ్రామశివారున మోటార్‌బైక్‌తో నకిలీపోలీసు అయిన కాకినాడ జిల్లా శంఖవరం మండలం వేళంగి గ్రామానికి చెందిన వెలగల వెంకటరమణను పట్టుకున్నామన్నారు, అరెస్టు కాబడిన ముద్దాయి గతంలో కాకినాడ, నక్కపల్లి, శ్రీకాకుళం, ఏలూరు, సత్తెనపల్లి ప్రాంతాల్లో 20 మోటార్ బైకులను పోలీసు అంటూ చోరీ చేసి పట్టుబడి జైలు శిక్షను అనుభవించడం జరిగిందని ఎస్ఐ గోపి నరేంద్రప్రసాద్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్లు చంద్ర, బాలాజీలు విధులను నిర్వహించారు.

# నేటి నుంచి విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు



**విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త:** జి-20 ఇండియన్ ప్రెసిడెన్సీలో రెండవ జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజి) సమావేశాలు 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయి. జి-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుండి దాదాపు 63 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. భారత జి-20 ప్రెసిడెన్సీలో 2023మౌలిక సదుపాయాల ఎజెండాపై చర్చిస్తారు. దీనికి జనవరి 2023లో పూణేలో జరిగిన మొదటి సమావేశంలో జరిగిన చర్చలను సమీక్షిస్తారు. అదేవిధంగా జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతుంది. ఇందులో మౌలిక సదుపాయాలను త్వరితగతిన అభివృద్ధి చేయడంపై నిర్ణయాలు ఉంటాయి. నాణ్యమైన మౌలిక సదుపాయాలు పెట్టుబడిని ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలు పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వినూత్న సాధనాలను గుర్తించడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఫలితాలు జి-20 ఫైనాన్స్ ట్రాక్ ప్రాధాన్యతలకు నమోదు చేస్తారు. మౌలికసదుపాయాల అభివృద్ధిని ఈ సమావేశాలు ప్రోత్సహిస్తాయి. ఇండియన్ జి-20 ప్రెసిడెన్సీ యొక్క థీమ్ ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే అంశంపై చర్చిస్తారు. చర్చల కేంద్రఎజెండా, ఇది స్థితిస్థాపకంగా కలుపుకుని, స్థిరంగానిర్మించడం జరుగుతుంది. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశంలో ప్రతినిధుల కోసం పలుఅధికారిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతోపాటు, ప్రతినిధులు విశాఖపట్నం యొక్క గొప్ప సంస్కృతి, అందమైన ప్రకృతి దృశ్యాలను వీక్షించే అవకాశం కల్పిస్తారు.


ఒంటిమిట్ట కోదండరామస్వామి కల్యాణానికి సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణానికి సిఎం జగన్‌కు ఆహ్వానం

**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆయన నివాసంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు సోమవారం కలిసారు.స్వామి వారి కల్యాణోత్సవాలకు సీఎం జగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహోత్స ఆహ్వాన శుభపత్రికను సీఎం జగన్‌కు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు అందజేసారు.ఏప్రిల్ 5వ తేదీన రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం జరుగుతుంది.ఈ నెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ 9తేదీ వరకు ఒంటిమిట్టలో శ్రీరామనవమి సందర్భంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉంది.అన్ని రామాలయాల్లో మాదిరిగా ఇక్కడ శ్రీరామనవమి రోజున స్వామి కల్యాణం జరగదు.ఇది సంప్రదాయంగా వస్తున్న కార్యక్రమం.శ్రీరాముని కల్యాణం ప్రత్యేక సుముహూర్తాన్ని అనుసరించి బ్రహ్మోత్సవాల్లో అంతర్భాగంగా జరుగుతుంది.రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ సరిహద్దు జిల్లాల నుంచి ఒంటిమిట్టలో శ్రీరాముని కల్యాణానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

# కాలినడక భక్తులకు 'దివ్య' దర్శనం షురూ!



## ఏప్రిల్ 1నుంచి రోజుకు 15వేల టోకెన్లు జారీ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశవిదేశాల్లోని హిందూ భక్తులు తమకు ఏదైనా ఆపదలకలిగినా, కష్టాలు ఎదురైనా....ఇబ్బందుల నుంచి గట్టెక్కితే కాలినడకన తిరుమలను వస్తామని మొక్కుకుని, ఆపదలు తొలగిన తరువాత భక్తులు మొక్కుతీర్చుకునేందుకు తిరుపతి నుంచి అలిపిరి మెట్ల మార్గంగానీ, చంద్రగిరి శ్రీవారిమెట్టుమార్గంలో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నారు. ఇలా రోజువారీగా సుమారు 15వేలమంది నుంచి 20 వేల మంది వరకు సామాన్యభక్తులు ఈ మార్గంలో తిరుమలకు వస్తున్నారు. ఈ భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు శుభవార్త చెప్పారు. కాలినడకన కొండకు వస్తే త్వరగా, సాఫీగా సంతృప్తికర వెంకన్న దర్శనం కల్పించేందుకు దివ్యదర్శనం' టోకెన్లు జారీని పునరుద్ధరిస్తోంది. ఈ టోకెన్లు ఏప్రిల్ 1తేదీ శనివారం వేకువజాము నుంచి మంజూరుచేసేలా టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ప్రణాళికలు సిద్ధం చేశారు. తిరుపతి అలిపిరి మెట్ల మార్గంలో రోజుకు 10వేల దివ్యదర్శనమ్ టోకెన్లు, శ్రీవారిమెట్లమార్గంలో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేస్తారు. ఈ టోకెన్లు కాలినడకన మెట్ల మార్గంలో వచ్చే భక్తులు ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికే జారీచేసేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేశారు. ఆధార్‌కార్డు ఆధారంగా జారీచేసే టిక్కెట్లు, టోకెన్లను సామాన్యభక్తులు అందుకుని ఇష్టదైవం దర్శనం చేసుకునేలా కసరత్తు పూర్తి చేశారు. ఆ దిశగా కాలినడక భక్తులకు రోజుకు 15వేల టోకెన్లు జారీ చేస్తారు. వేసవిసెలవుల్లో ఈ టోకెన్లు భక్తులు అందుకుని కొండకు చేరుకుంటే మూడుగంటలనుంచి రెండుగంటల్లోపు గోవిందుడిని దర్శనం చేసుకునే భాగ్యం కలగనుంది. 2020ఏడాదిలో కరోనా వైరస్ వ్యాప్తితో భక్తులను తిరుమలకు అనుమతించడం నిలుపుదల చేశారు. దీంతో ఈ దివ్యదర్శనమ్ టోకెన్లు కూడా రద్దయ్యాయి. ఆ తరువాత భక్తుల విజ్ఞప్తుల మేరకు టిటిడి తాజాగా దివ్యదర్శనమ్ టోకెన్ల జారీని పునరుద్ధరించింది. ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం నుంచి ఈ టోకెన్లు భక్తులు అందుకునేలా ఇఒ ధర్మారెడ్డి ఆదేశించారు. తిరుమలకు వచ్చే సామాన్యభక్తులు సౌకర్యార్థం టిటిడి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఇఒ తెలిపారు.గతంలో రోజువారీగా 15వేలమందికి పైగా భక్తులు కాలినడకన వచ్చేవారు. ఇక వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో నడకమార్గాల్లో20వేలమంది భక్తుల సంఖ్య దాటిన సందర్భాలు ఉన్నాయి.

**భక్తుల మనోభావాలకు అనుగుణంగా:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తుల మనోభావాలకు అనుగుణంగా కాలినడక భక్తులకు దివ్యదర్శనమ్ టోకెన్లను టిటిడి పునరుద్ధరించింది. ఈ టోకెన్లు అందుకున్న భక్తులకు స్వామివారి దర్శనానంతరం ఒక ఉచిత లడ్డు ప్రసాదాన్ని వేసవులకు కలుగుతుంది. గతంలో లాగా కాలినడక భక్తులకు 20రూపాయల సబ్సిడీతో రెండు లడ్డూలు, 70 రూపాయలకు 4లడ్డూలు అందుకునే విధానాన్ని రద్దుచేసిన విషయం విదితమే. ఆయితే వెంకన్న భక్తుల మాత్రం తమ మొక్కుబడుల్లో భాగంగా కాలినడక మొక్కులు తీర్చుకునే విశ్వాసంతోనే తిరుమలకు చేరుకుంటామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్1వతేదీ నుంచి జారీకానున్న 15వేల దివ్యదర్శనమ్ టోకెన్లు సామాన్యభక్తులు అందుకునే విధంగా టిటిడి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

# దర్శనాల్లో చిన్నచిన్న తప్పిదాలుంటే రాజకీయం చేయడం తగదు

## అన్నా రాంబాబు వ్యాఖ్యలపై సొంతపార్టీ ఎమ్మెల్యే వాసుబాబు కౌంటర్

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిబంధనలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, అధికారులు తిరుమలకు వచ్చి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవాలిగానీ, చిన్నచిన్న తప్పిదాలు ఉంటే రాజకీయం చేయడం తగదని సొంతపార్టీ వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు ,ఆ పార్టీ ఎమ్మెల్యే అన్నారాంబాబు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి, రాజకీయనాయకులు మంచిగా ప్రవర్తించాలన్నారు. అంతేగానీ దర్శనాల విషయంలో రాద్ధాంతం చేసి, రాజకీయంగా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. సోమవారం ఉదయం వైసిపి ఎమ్మెల్యే వాసుబాబు కుటుంబంతో తిరుమలకుచేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. సామాన్యభక్తులకు టిటిడి చక్కటి దర్శన సౌకర్యం కల్పిస్తోందన్నారు.



# అశోక్‌బాబు మాతృమూర్తి కోటమ్మకు జగన్ నివాళి

## వరికూటి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిఎం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** వైకాపా కొండపి నియోజకవర్గ ఇంఛార్జీ వరికూటి అశోక్‌బాబు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణిల మాతృమూర్తి అయిన వరికూటి కోటమ్మకు సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆమె పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఆయన ఘనంగా నివాళ్లులర్పించారు. అనంతరం వరికూటి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పార్టీ అండగా ఉంటుందని జగన్ వారికి భరోసా కల్పించారు. అశోక్‌బాబు తల్లి దివంగత కోటమ్మ ఈనెల 25న వయోభారంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తుల మధ్య ఆమె అంత్యక్రియలు వారు ఘనంగా కారుమంచి గ్రామంలో నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మండలంలోని కారుమంచి గ్రామంలో గల జడ్పీహైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిఫాడ్ వద్దకు రాగానే జిల్లాకు చెందిన మంత్రులు అయిన జిల్లా ఇంఛార్జీ మంత్రి, రాష్ట్ర సాంఘికసంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు ఎమ్మెల్యేలు అయిన బాలినేని శ్రీనివాసరెడ్డి, కరణం బలరామకృష్ణమూర్తి, అన్నా రాంబాబు, టీజేఆర్ సుధాకర్‌బాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, చీరాల వైకాపా ఇంఛార్జీ కరణం వెంకటేష్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కొండపి నియోజకవర్గ నాయకులు తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం జగన్ హెలిప్యాడ్ నుండి నేరుగా గ్రామంలోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంకమ్మ గుడి వద్ద టెంటు వద్ద ఏర్పాటు చేసిన కోటమ్మ పార్థివ దేహానికివచ్చి నివాళ్లులర్పిచారు. కొండపి నియోజకవర్గ వైకాపా ఇంఛార్జీ వరికూటి అశోక్‌బాబు తల్లి పార్థివదేహాన్ని సందర్శించడానికి వచ్చినందుకు కొండపినియోజకవర్గ వైకాపా శ్రేణులు ఆనందోత్సవాల వైకాపా పార్టీకి, కొండపి నియోజకవర్గానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వైకాపా శ్రేణులు ఆకాంక్షించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య సీఎం జగన్ పర్యటన సోమవారం కారుమంచిలో కొన సాగింది. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా జేసీ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌కుమార్, ఒంగోలు డీఎస్పీ నాగరాజు, దిశ డీఎస్పీ పల్లంరాజుతోపాటు సీఐలు, ఎస్సైలు భారీగా పోలీసులు కొండపి నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుండి వైకాపా ముఖ్య నాయకులు, వైకాపా శ్రేణులు, అధికారులు, ప్రజలు భారీగా జగన్ పర్యట నలో పాల్గొన్నారు.

# రూ.18కోట్లతో భక్తుల రవాణాకు 10 'విద్యుత్ ధర్మరథాలు'

## తిరుమలఅంతటా ఉచిత బస్సుల సేవలు

**తిరుమల,మార్చి 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ వాహనకాలుష్యం తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా విద్యుత్‌తో నడిచే 'ధర్మరథాలు' ఉచిత విద్యుత్ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానం అందుబాటులోకి తీసుకు వచ్చింది. హైదరాబాద్ మేఘా సంస్థ 18కోట్ల రూపాయలు విరాళాలతో 10 విద్యుత్ బస్సులను ఉచితంగా అందించింది. సోమవారం మధ్యాహ్నం ఈ ధర్మ రథాలను రాంభగీచా అతిథి గృహాల వద్ద టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, ఒలెక్ట్రా సంస్థ సిఎండి కెవి ప్రదీప్, రవాణా జిఎం శేషారెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. టిటిడి సిఇ నాగే శ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్పి ముని రామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యుత్ ధర్మరథాలు ఏప్రిల్ 15వతేదీ నుంచి భక్తులకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ బస్సులను నడిపేందుకు టిటిడి డ్రైవర్లకు తగిన శిక్షణ, తిరుమలలోని వర్క్‌షాప్ సమీపంలో విద్యుత్ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కూడా



హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ చర్యలు తీసుకుంటుం దన్నారు మొదటి దశలో తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు 35కార్లు విద్యుత్‌తో నడిచేవి ఇచ్చా మన్నారు. ఆ తరువాత ఆర్టీసి యాజ మాన్యం 60బస్సులను విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ బస్సులు ఘాట్‌లో భక్తులను సాఫీగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నాయని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పచ్చజెండా ఊపి ప్రారంభించిన విద్యుత్ ధర్మ రథాల్లో టిటిడి అధికారులు ప్రయాణించి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

# ఉండవల్లి శ్రీదేవి నమ్మక ద్రోహం చేసారు: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మార్చి27,ప్రభాతవార్తప్రతినిధి:** తాడికొండ ఎమ్మెలే ఉండవల్లి శ్రీదేవిది నమ్మక ద్రోహమని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆరోపించారు. ఆమెకు నియోజకవర్గంలో ఆదరణ తగ్గిందన్నారు.నియోజకవర్గంలో ప్రజల మధ్యకు ముఖ్యంగా గడప,గడపకు వెళ్లలేని పరిస్థితి అన్నారు.ఆమెకు టిక్కెట్లు వచ్చే ఎన్నికల్లో ఇవ్వడం సాధ్యపడే పరిస్థితి కాదని పార్టీ అంతర్గత సమావేశాల్లో సీఎం జగన్ స్పష్టంచేసారన్నారు.పద్ధతి మార్చుకుని ప్రజల వద్దకు వెళ్లాలని చెప్పారన్నారు.ఆమెకు సీఎం జగన్ ఇచ్చిన గౌరవం, ప్రాధాన్యతను మరిచిపోయి ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు.ఉండవల్లి శ్రీదేవి శాసనమండలి ఎన్నికల్లో నమ్మక ద్రోహం చేసింది కాక, అవమానించారంటూ అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు.ఆమె పట్ల నియోజకవర్గంలో ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉందో సీఎం జగన్ నేరుగా ఆమెకే తెలిపారన్నారు.చంద్రబాబు గురించి పదే,పదే మాట్లాడాలన్న చికాకు అన్పిస్తుందన్నారు.అతని చరిత్ర అంతా కొనుగోలు రాజకీయమేనని నాని ఆరోపించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచింది చంద్రబాబేనన్నారు.ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు.ఓటుకు కోట్లు కేసులో దొరికిన చరిత్ర చంద్రబాబుది కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చింది నిజం కాదా అన్నారు. కొనడం,అమ్మడం చంద్రబాబు విజయ రహస్యమని ధ్వజమెత్తారు.23 మంది ఎంఎల్ఎలను కొనుగోలు చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. చంద్రబాబు అంటేనే నయవంచన,నమ్మకద్రోహం, వెన్నుపోటు అని అభియోగించారు.

# శ్రీరామనవమికి ముస్తాబవుతున్న మందిరాలు


సీతారాముల కల్యాణోత్సవం చిత్రం(ఫైల్)

**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి.ఈ నెల 30 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది కూడా ధర్మకర్తల మండలి చైర్మెన్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు.ఇందుకు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**గ్రామాల్లో సందడే సందడి:** సాధారణంగా శ్రీరామనవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా అంగరంగవైభవంగా నిర్వహించటం ఆనవాయితి. ఒక్కొక్క మందిరం పరిధిలోని అన్ని కుటుంబాల వారు భాగస్వాములుగా ఉభయాల్ని అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి అంటే పల్లెల్లో ఎక్కడ లేని సంబరాలు, పోటీలు పడి ఉత్సవాలు నిర్వహిస్తారు. అయితే రెండేళ్ళ పాటు ఈ సంబరాల్ని కోవిడ్ మింగేసింది. ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలుచేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నెహ్రూవీధిలోని శ్రీ పట్టాభిరామ మందిరంలో బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాల్ని నేడు నిర్వహించనున్నారు. ఇప్పటికే మందిరంను శుభ్రం చేసి చలువ పందిళ్ళు వేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో సుమారు 70 మందిరాలు ఉన్నాయి. ఒక్కొక్క మందిరంలో పురాతన కాలం నాటి సీతారామలక్ష్మణుల చిత్రపటాలున్నాయి. ఆ రోజుల్లోనే ఉభయదారులు చిత్రపటాల్లోని శ్రీరాముని చిత్రాల్ని బంగారు పూతతో తయారు చేయించుకున్నారు. వాటిని గుర్తించిన దొంగలు కొందరు చిత్రపటాల్ని తీసుకెళ్ళారు.

ఇటీవల కాలంలో సన్నిధివీధి, గాంధీవీధి, వైష్ణవకోనేరు వద్ద శ్రీరామమందిరాలు జీర్ణోద్ధారణ గావించారు. ఉత్సవాల్ని ప్రతి వీధిలోనూ ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. సన్నిధివీధి, అగ్రహారంలోని మందిరంలో భారీ ఎత్తున ఉత్సవాలు నిర్వహించటం జరుగు తుంది. దేవస్థానం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ సీతారాముల కళ్యాణాన్ని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే వారు. ఇదో పండగ వాతావరణం చోటు చేసుకునేది. ఇప్పటికే రామమందిరాలు ముస్తాబు అయ్యాయి.

శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో శ్రీరామనవమిని ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి గ్రామంలో రెండు మూడు రామమందిరాలుంటున్నాయి. ఇక్కడ ఉభయదారులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారు.ప్రతి రోజూ రాత్రి వేళల్లో ఉభయదారులు పోటీలు పడి ఉత్సవాల్ని నిర్వహిస్తారు. కొన్ని గ్రామాల్లో 15రోజుల పాటు ఉత్సవాల్ని నిర్వహిస్తారు. ఏ రోజుకారోజు పోటీలుపడి సంబరాలు జరుపుతారు.ముఖ్యంగా పట్టాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం అంటే పండగల కన్నా అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. శ్రీకాళహస్తిలోనిరామమందిరాల్లో చిత్రపటాలుంటే సన్నిధివీధిలో సీతారామలక్ష్మణ భరతశత్రుఘ్నుల విగ్రహాల్నితయారు చేసి పూజలు జరుపుతున్నారు.


ఎంఓయు పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

# ఎఎన్‌యు, ప్రెస్ అకాడమీ సంయుక్తంగా జర్నలిజం డిప్లమో కోర్సు

## మూడేళ్ల అనుభవం, ఇంటర్ అర్హతతో ప్రవేశాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి27, ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల్లో వృత్తి నైపుణ్యం పెంచడం లక్ష్యంగా సి.రాఘవాచారి ఏపి ప్రెస్ అకాడమీ జర్నలిజంలో డిప్లమో కోర్సులను ప్రారంభించనుందని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. జర్నలిజంలో డిప్లమో కోర్సు ఏర్పాటుపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని జర్నలిజం విభాగంతో సోమవారం ఎంఓయు కుదుర్చుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6నెలల వ్యవధితో కూడిన డిప్లమో కోర్సుకు ఇప్పటికే సిలబస్‌ను రూపొందించినట్లు చెప్పారు. ఈ కోర్సులో ప్రవేశాలు పొందాలంటే జర్నలిజంలో 3ఏళ్ళ అనుభవం ఉండి, ఇంటర్ అర్హత కలిగినట్లయితే ఈ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చునన్నారు. ప్రధానంగా గ్రామీణప్రాంత విలేకరులు జర్నలిజంలో డిప్లమో పూర్తిచేయడం ద్వారా తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చునన్నారు. దాంతోపాటుగా విద్యార్హత కూడా వస్తుందన్నారు. ఈ కోర్సు ఆన్‌లైన్ విధానంలో అందిస్తున్నట్లు చెప్పారు. నాగార్జున యూనివర్సిటీ పరీక్షలు నిర్వహించడం డిప్లమో సర్టిఫికెట్ ఇవ్వడం వంటి అకడమిక్ అంశాలను నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం నిర్వహిస్తుందన్నారు. నాగార్జున యూనివర్సిటీ అకడమిక్‌గా ప్రతిష్టాత్మక కోర్సులతో ఉన్నత విద్యను అందిస్తుందని పేద విద్యార్థులు అధికసంఖ్యలో ఇక్కడ విద్యనభ్యసించడం జరుగుతుందని అభినందించారు. ఇక్కడ విద్యార్థుల ఎంతో మంది ఉన్నత శిఖరాలు అదిరోహించారని కొనియాడారు. రానున్న రోజుల్లో నాగార్జున యూనివర్సిటీ సెంట్రల్ యూనివర్సిటీగా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ జర్నలిజంలో డిప్లమో కోర్సు ఏర్పాటుతో ఎంఓయు కుదుర్చుకున్నందుకు ప్రెస్ అకాడమీకి, చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. అకడమిక్ అంశాల్లో తమ వర్సిటీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందన్నారు. ఇప్పటికే జర్నలిజం కోర్సు చేసిన విద్యార్థులు దేశ వ్యాప్తంగా అనేక మీడియా సంస్థల్లో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. దాదాపు 100వాతం ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సుల్లో జర్నలిజం మొదటిస్థానంలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ బి.కరుణ, ప్రెస్ అకాడమీకార్యదర్శి ఎం.బాలగంగా ధర్‌తిలక్‌లు ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి డా॥అనిత, డా॥మధుబాబు, డా॥మాణిక్యరావు, ఆచార్య ఉదయ కుమార్, ఆచార్య చెన్నారెడ్డి, డా॥ నాగరాజు, ఆచార్య శ్రీనివాసరెడ్డి, డా॥నాగకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కట్టడికి పక్కా చర్యలు

## అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ ఆదేశం

**చిత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త:** డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పక్కా చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సోమవారం చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తయారీ, సరఫరా, విక్రయం, కొనుగోలు వరకు సంబంధం వున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పలు రకాల నిందితులు వుంటారని, ఈ వ్యవహారంలో కీలక నిందితులు ఎక్కడో వుంటారన్నారు. గంజాయి ఎక్కడో పండించి అమ్మేవారు, ఎక్కడో వుండి సరుకు రిసీవ్ చేసుకొనే వారు, ట్రాన్స్‌పోర్టు చేసిన వారితో పాటు లోకల్ పెడ్లర్స్‌ను నిందితులుగా చేర్చాలన్నారు. అలాగే కమర్షియల్ క్వాంటిటీ



కేసుల్లో 20 కేజీల కంటే ఎక్కువ మోతాదులో గంజాయి వుంటే లోకల్‌గా విక్రయించే వారిని గుర్తించి ఇందుకు సంబం ధించిన కీలక నిందితులు ఎవరనే విషయంను కనిపెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మూడు అంతకంటే ఎక్కువ ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేయాలన్నారు. అలాగే చెక్‌పోస్టులు, ప్రత్యేక దాడులు నిర్వహించి మాదకద్రవ్యాలు కట్టడికి చర్యలు తీసుకో వాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో చిత్తూరుజిల్లా ఎస్పీ రిశాం త్‌రెడ్డి, శ్రీసత్యసాయి,అనంతపురం జిల్లాల ఎస్పీలు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలి

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త :** బిజెపి ప్రభుత్వం రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇప్పటికైన ప్రభుత్వం కళ్లు తెరవాలని ఆయన హితవు పలికారు.




సస్పెండ్ చేసిన రోజునే రాహుల్ గాంధీని క్వార్టర్స్ కూడా ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గపు చర్య అని రుద్రరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, లీగల్ సెల్ చైర్మన్ వి. గురునాథం, పి.వై కిరణ్, గొల్లకృష్ణ, లామ్ తాంతియా కుమారి మేడా సురేష్, మీసాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొని కాగడాల ప్రదర్శనను విజయవంతం చేశారు.

VMRDA
విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

ఆర్.సి. నెం. 11021/17/2023 (E-2028099), తేది. 25-03-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీమతి సాగి గంగా భవాని & శ్రీ రవి వర్మ సాగి, SGB ఎస్టేట్స్ ద్వారా ప్రతినిధి సౌభాగ్యపురం గ్రామం, పెందుర్తి మండలం నందలి సర్వే సంఖ్య 110/1B మొత్తం ఎకరములు 3.9456 సెంట్లు గల భూమిని లే అవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం.11021/17/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

వార్త


పోరాటం ద్వారానే ప్రగతి లభిస్తుంది. ప్రపంచంలోని తుఫానులు, ఒత్తిళ్ల ద్వారానే సత్ఫలం ఏర్పడుతుంది.

-విల్‌డ్యూరాంట్

# రాబడికోసం భద్రతకు నీళ్లు!


దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. 'ఏ నిమిషానికి ఏమి జరుగునోనన్నట్లు' ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలు పోతాయేమోననే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశంలో యేటా సగటున ఐదులక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అంచనా. దేశవ్యాప్తంగా 2021లో మొత్తం నాలుగు లక్షల పన్నెండువేలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకోగా వీటిలో లక్షయాభైనాలుగువేల మంది మరణించారు. మరో మూడులక్షల ఎనభైనాలుగు వేల మందికిపైగా గాయపడినట్లు జాతీయ నేరగణాంక సంస్థ (ఎన్‌సీఆర్బీ)స్పష్టం చేసింది. మృతుల్లో దాదాపు డెబ్బైవేల మందికిపైగా ద్విచక్ర వాహనదారులేనని వివరించింది. కారు ప్రమాదాల్లో ఇరవైమూడువేల ఐదువందల మందికిపైగా మరణించగా, లారీ,భారీ వాహనాల ప్రమాదాల్లో పధ్నాలుగువేల ఆరువందల మంది మృత్యువాత పడినట్లు ఎన్‌సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఆ యేడాది ద్విచక్రవాహనాల ప్రమాదాల్లో అత్యధికంగా తమిళనాడులో ఎనిమిదివేల రెండువందల యాభైమందికిపైగా మరణించారు. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ, శరవేగంగా సాగుతున్నది. కొన్ని ప్రాంతాల్లో ఆరు,ఎనిమిది వరుస రహదారులు కూడా నిర్మిస్తున్నారు. మరొకపక్క అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో మెరుపు వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న వాహనాలు అందుబాటులోకి వస్తున్నాయి. దీంతో వాహనాలపై వేగం నియంత్రణ కోల్పోయి ప్రమాదాలకు గురవుతున్నారనే ఆ నివేదిక వెల్లడించింది. రహదారిప్రయాణం అత్యంత ప్రమాదకరంగా పరిణమించిన దేశాల జాబితాలో ప్రస్తుతం ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. రెండు,మూడు స్థానాల్లో నిలిచి చైనా, బ్రెజిల్ దేశాల్లో రోడ్డుప్రమాదాల మృతులను కలిపి లెక్కించినా వాటి సంఖ్య లక్షలోపేఉంది. గత పదేళ్లలో దాదాపు పదిహేను లక్షల మందికిపైగా కేవలం ప్రమాదాల్లోనే మృతిచెందారు. ఇక క్షతగాత్రుల సంఖ్యకు అంతేలేదు. యేటా నాలుగైదు లక్షలమంది ఈ ప్రమాదాల్లో క్షతగాత్రులవుతున్నారు. గాయపడిన వారు కొందరు శాశ్వతంగా అంగవికలురై మంచానికే పరిమితమై కుటుంబానికి భారమవుతున్నారు. అభివృద్ధికి సోపానాలైన రోడ్లే మృత్యువుమార్గాలై మానవాళిని కబళిస్తుంటే ప్రమాదాలను నివారించలేమా? ఇందుకు ఎవరు బాధ్యులు? లోపం ఎక్కడున్నది? అనే ప్రశ్నలకుజవాబులు అందరికితెలిసినా ఆకోణంలో చర్యలు తీసుకోలేకపోతున్నారు. ప్రమాదాల నివారణకు అడపాదడప ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అధ్యయనాలు జరిగాయి. నివేదికలు తెప్పించుకున్నారు. కారణాలు ఏమిటో, కారకులు ఎవరో కూడా నిపుణులు అధ్యయనం చేసి రిపోర్టులు ఇచ్చారు. కానీ ఆ నివేదికలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ఎవరైన ముఖ్యులు చనిపోయినప్పుడు పెద్దసంఖ్యలో పేద ప్రజలు, కూలీనాలి జనాలు రహదారి ప్రమాదాల్లో మరణించినప్పుడు వీటి గురించి చర్చించడం, చర్యలు తీసుకుంటున్నట్లు పునరావృతం కాకుండా చేస్తామని హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. ఇది ఇప్పటినుంచి కాదు మూడు, నాలుగు దశాబ్దాలుగా జరుగుతూనే ఉంది. సమీక్షల మీద సమీక్షలు చేస్తున్నారు. ఆదేశాలు ఇస్తున్నారు. అవేమీ అమలుకు నోచుకోవడం లేదనే చెప్పొచ్చు. ప్రమాదాలనివారణ విషయంలో చిత్తశుద్ధి ఉన్నట్లు కన్పించడం లేదు. ఎవరు ఎలాపోయినా, ఎంత మంది ప్రాణాలు అర్థాంతరంగా గాలిలో కలిసిపోయినా, ఎన్నిలక్షల కుటుంబాలు వీధిన పడినా ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ఎన్నిసార్లు నిబంధనలను ఉల్లంఘించినా, కాలంచెల్లిన వాహనాలతోకాసులు దండుకుంటున్నా తమకు డబ్బుకడితే చాలునని అధికారులు వ్యవహరిస్తుంటే మహా అయితే జరిమానా చెల్లిస్తే చాలు అనే ధీమాతో వాహనచోదకులు బరితెగిస్తున్నారు. ఖజానాకు డబ్బువస్తే చాలునన్నట్లు పాలకులు వ్యవహరిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నిర్దిష్ట శాశ్వత చర్యలు చేపట్టని పాలకులు నిబంధనలను అతిక్రమించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారి నుండి జరిమానా వసూలు చేయాలనే అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నది. ప్రమాదాలు జరగకుండా చూడడంకంటే నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించడం తద్వారా ప్రభుత్వ ఖజానాకు రాబడి ఇబ్బడిముబ్బడిగా పెంచడమే ఉద్దేశ్యంగా ప్రభుత్వాలు ఆదేశాలు ఇస్తున్నాయి. నెలనెలా ఎన్ని కేసులు పెట్టాలో, ఎంత వసూలు చేయాలో లక్ష్యాలు నిర్ణయిస్తున్నది. గత నాలుగైదు యేళ్లుగా చలాన్ల రూపంలో వసూలు చేస్తున్న డబ్బు ఎన్ని రెట్లు పెరిగిందో మరెన్ని కోట్ల రూపాయలకు చేరుకున్నదో రికార్డులు చూస్తే విస్తుపోవాల్సి వస్తున్నది. ఇదే సమయంలో సందట్లో సడేమియా అన్నట్లు కొందరు అధికారులు ఈ పేరుతో సొంత ఖజానాను నింపుకుంటున్నారు. దీంతో ప్రమాదాల నివారణ అందుకుకారణమయ్యే వాహనాల కట్టడి అనే లక్ష్యం నీరుగారిపోతుంది. మద్యం, మాదకద్రవ్యాలు కూడా మరొక ప్రధానకారణంగా చెప్పొచ్చు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. మద్యం సేవించో, లేక అలక్ష్యం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోగొట్టాలి. అమెరికాతోపాటు కొన్ని దేశాల్లో లాగా మొదటితప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడు నెలల లైసెన్సుసస్పెన్షన్ ఆ తర్వాత కూడా అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి.

ఒక జెండా ఉంటే చాలు, జనాన్ని ఎక్కడకు కావాలంటే అక్కడకు తీసుకుపోవచ్చు.



థియోడర్ హెర్జల్

ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.



థామస్ జఫర్సన్

## ప్రజావాక్కు



### ఇసుక అక్రమాలు!

రాష్ట్రంలో ఇసుకసరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత తొమ్మిది నెలలుగా ఇసుక డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ లవలుకూలేదు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రి అక్రమతవ్వకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలకపార్టీలోనే ఈ అక్రమదందాల్లో కొట్లాటలు నిత్యంపత్రికల్లో చూస్తున్నాం. ఇసుక అక్రమ లావాదేవీల్లో చిక్కుకొని ఆత్మహత్యలకుసైతం పాల్పడుతున్నవార్తలు వెలుగుచూస్తున్నాయి. గత ప్రభుత్వంపైఅసత్యఆరోపణలు చేసిబడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రజల సౌలభ్యంకోసం రాష్ట్ర లోకాయుక్త కర్నూల్‌తో పాటువిజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 15నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాల ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడా లేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయంలో దాదాపు 70 పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళీనగర్, విశాఖపట్నం

### రాజధాని భూములు

రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుని ఉల్లంఘిస్తూ అమరావతి ప్రాంతంలో భూముల ఇళ్లస్థలాలకు అమ్మకానికి పెట్టడం వివాదాస్పదం అవుతోంది. ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన జి.ఓ. లు చెల్లుబాటు కావు. ఈ ప్రభుత్వం ఉండేది ఒక సంవత్సర కాలం మాత్రమే. కొత్త ప్రభుత్వం కోర్టు తీర్పుని గౌరవిస్తూ మాస్టర్ ప్లాన్‌ను అమలుపరిచే చర్యలు చేపడితే స్థలాలు కొన్నవారు చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు న్యాయపరమైన వివాదాలతో కోర్టుల సమీక్షకు వెళ్లడం చూస్తున్నాం. ప్రజలు ఇలాంటి వాటిలో అప్రమత్తంగా ఉండాలి

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రైతులను ఆదుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో గత రెండురోజులుగా కురుస్తున్న భారీవర్షాలు, వడగళ్ల వానవల్ల అన్నిగ్రామాలలో వడగళ్లవానతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. కోతకి వచ్చిన మామిడి, మిర్చి,పత్తి, అరటిపండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అకాల వర్షాలవల్లఅపారనష్టాన్నికలిగించింది. మిరప,వరి, మొక్కజొన్న, మామిడి, టమాటో,వరి, కూరగాయలు వంటి పంటలతోపాటు కొన్ని చోట్ల ఇండ్లు దెబ్బతిన్నాయి. పిడుగుపాటుకు సుమారు 13 దుక్కిటెద్దులు మరణించాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అధిక నష్టం జరిగింది. నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అధికారులు పంట నష్టాల అంచనా వేయాలి. వ్యవసాయ,రెవెన్యూ వంటి శాఖల అధికారులు సర్వే నిర్వహించి,పంటనష్టాలు అంచనాలు తేలిన తర్వాత పరిహారం అందించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేల కోటానుంచి రాష్ట్ర శాసనమండలికి సభ్యులను ఎన్నుకోవడానికి ఈ నెల 23వ తేదీన జరిగిన ఎన్నికల్లో నాలుగు అధికార పార్టీ సభ్యులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేశారని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అన్ని ఆధారాలతో రుజువైన తర్వాతే చర్య తీసుకున్నామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. అయితేరాజ్యాంగ,చట్ట నిబంధనల మేరకు ఓటింగ్ రహస్యంగాజరగాలి. ఎవరుఎవరికి ఓటు వేశారు అనేది బహిర్గతం కాకూడదు. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ కోడింగ్ అమలు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడింది. ఇందుకు బాధ్యులైన వారిపై ఎన్నికల సంఘం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫీజుల జులం

కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారి ఫీజులపై కూడా ఫైన్‌లువిధిస్తుండడం దారుణం. నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఫైన్‌తోపాటు పూర్తి ఫీజు చెల్లించకుంటే విద్యార్థిని పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వబోమని హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రైవేట్‌విద్యాసంస్థల అక్రమాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఫీజులపై పెనాల్టీలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాహుల్ అనర్హతలో రాజకీయ కోణం!

**నేర నిర్ధారణనుకాక, శిక్ష అమ లును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థ లో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలు గుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి.**



మన్నారం నాగరాజు

రాజకీయాల్లో హత్యలుండవు, ఆత్మహత్యలే ఉంటాయ్! అనే బలమైన నానుడి ఒకటి ఉంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ ఉదంతంలో బిజెపి చర్యలు కూడా అందుకు నిదర్శనమని చెప్పవచ్చు. ఇలా సూరత్ కోర్టు తీర్పు రాగానే అలా ఆగమేఘాల మీద రాహుల్‌ను చట్టసభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడంలో మోడీ ప్రభుత్వానికి ఉన్న ఆతృత అందరికి తెలిసిందే. గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చేసిన ఒక వ్యాఖ్యలో కొందరు మోడీల మీద విమర్శ ఉన్నదా, అందరు మోడీల మీద నింద ఉన్నదా, నిజానికి మోడీలకు అంటూ ఒక గుంపు, కులం, కోవ ఉన్నాయా? ఈ ప్రశ్నల మీద రాజకీయ విశ్లేషకులు ఇంకా చర్చిస్తూనే ఉన్నారు. నేర నిర్ధారణనుకాక, శిక్ష అమలును మాత్రం నెల రోజులు వాయిదావేసి అప్పీలుకు వీలు కల్పించారు. ఆ వెనువెంటనే ఆగమేఘాలమీద పరిణామాలు సంభవించి, మరునాడే రాహుల్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా లోక్‌సభసచివాలయం ప్రకటించింది. మొత్తం విషయంలో న్యాయ పరమైన వివాదాంశాలు అనేకం ఉన్నాయి. కానీ అంతా సజావుగానే జరిగిందనుకున్నప్పటికీ, రాహుల్‌ను ఎంపిగా తప్పించడానికి వ్యవస్థలో ఎంతో ఆతృత, శ్రద్ధ, పట్టింపు, వేగం కనిపించాయి. రాజకీయ దృష్టితోనే ఇంత హడావిడి అనర్హత జరిగిందన్న అభిప్రాయం కలుగుతోందంటే అందులో అసహజం ఏమీలేదు. దీనికి బిజెపికిఉండే కారణం దానికి ఉందని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ఆయన్ను పార్లమెంట్ నుంచి బయటికి పంపిస్తే ఇక లోక్‌సభలో గౌతమ్ అదానీ గురించి గట్టిగా నిలదీసే ఒక పెద్ద నాయకుడు ఉండడు. వేరే పార్టీ నాయకులు ఎవరూ అంత సాహసం చేయరు. చేసినా ఇటువంటి గతి పట్టిస్తామని మోడీసర్కారు ఈ వ్యవహారాన్ని తెర పైకి తీసుకొచ్చిందో తెలియదు. ఈ పరిణామం మాత్రం రాజకీయంగా బిజెపికి లబ్ధి చేకూరుస్తుందని ఎవరూ చెప్పలేరు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ ప్రధానిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలుఉన్నాయి. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 499,500ల కింద రాహుల్‌పై కేసు నమోదైంది. ఈ సెక్షన్ల ప్రకారం సూరత్ దిగువ కోర్టులో నేరం రుజువైనట్టు తీర్పువచ్చింది. ఆ వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయనకు రెండేళ్ల జైలు శిక్షపడింది. రాహుల్‌ను దోషిగా గుర్తించి, తీర్పు ప్రకటించిన తర్వాత కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది. పై కోర్టులో అప్పీలు చేసుకొనేందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. రాహుల్‌పై ఫిర్యాదు దాఖలు చేసింది. బిజెపి ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ అని అందరికి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం నాటి ఒక క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునివ్వడంతో, దాన్ని కారణంగా చూపిస్తూ ఎంపిగా ఆయనపై అనర్హత వేటు వేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102(1), ప్రజాప్రాతినిధ్యం చట్టం 1951ప్రకారం రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటిస్తున్నట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ నోటీసులు జారీ చేయడంతో వివాదం షురూ అయింది. కేరళలోని వాయనాడ్ నుంచి ఎంపిగా గెలుపొందిన రాహుల్‌తాజా పరిణామాల నేపథ్యంలో లోక్‌సభలో తన ప్రాతినిధ్యాన్ని కోల్పోవలసి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీనేతలు, ఎంపిలు ఈ విషయంలో ఐక్యంగా పోరాడితేనే రేపు బిజెపియేతర పక్షాలు రాజకీయంగా బతికి బట్టకడతాయని చెప్పకతప్పదు. రాహుల్‌గాంధీ వంటి నేతనే సాంప్రదాయాలకు భిన్నంగా అనర్హుడిని బిజెపి ప్రభుత్వం చేసిందంటే ప్రాంతీయ పార్టీలు చిన్నాచితక పార్టీల పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. సుమారు నాలుగు నెలల పాటు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్‌జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు దేశంలోనేకాదు అంతర్జాతీయంగా మంచి పేరులభించింది. ఈ పాదయాత్రపైముఖ్యంగావిదేశీ మీడియా కూడా ఆసక్తి కనబరిచింది. జర్మనీకి చెందినప్రభుత్వ మీడియా ఛానల్ డిడబ్ల్యు గత డిసెంబర్ రెండోవారంలో ఒక అద్భుత కథనం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర ద్వారా



రాహుల్ గాంధీ

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, మతపరమైన సమస్యలను లేవనెత్తుతూ కోల్పోయిన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పొందాలని కోరుకుంటోంది. రాహుల్ గాంధీని మాస్‌లీడర్‌గా నిలబెట్టాలని కూడా అనుకుంటోంది. తన 100సంవత్సరాల సుదీర్ఘచరిత్రలో చాలావరకు భారత రాజకీయాలకు మార్గనిర్దేశం చేసిన రాజకీయపార్టీ ఇప్పుడు 2024 సాధారణ ఎన్నికలకు ముందు ఏదోఒక విధంగా పునరుజ్జీవం పొందడానికి ప్రయత్నిస్తోంది. ఒకప్పుడు భారత రాజకీయాలను శాసించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం భారతదేశంలోని మొత్తం31రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేవలం మూడింటిలో మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ హిమాచల్‌ప్రదేశ్‌లలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉంది. అదే సమయంలో తమిళనాడు, బీహార్, జార్ఖండ్‌లలో ప్రాంతీయ భాగస్వామ్య పార్టీలతో అధికారం పంచుకుంటోంది. గతంలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష పాత్ర పోషించింది. అయితే ప్రతిపక్ష నేత కావడానికి కూడా కాంగ్రెస్‌కు ఎంపిలు లేకపోవడం, ఇదే తొలిసారి అని రాసింది. దాంతోపాటు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు జోయాహాసన్ ఇటీవల ప్రచురించిన తన పుస్తకం 'ఐడియాలజీ అండ్ ఆర్గనైజేషన్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్'లో కాంగ్రెస్ పతనాన్ని గత దశాబ్దంలో భారత రాజకీయాల్లో వచ్చిన విస్తృత మార్పులతో ముడిపెట్టారు. డిడబ్ల్యుతో హాసన్ మాట్లాడుతూ భారతదేశం గురించి కాంగ్రెస్ పార్టీ ఆలోచనకు హిందూ జాతీయవాదం ఒక ముఖ్యమైన సవాలుగా మారింది. గ్రౌండ్ రియాలిటీ గాని, వ్యూహాత్మకంగా చూసినా మతతత్వంతో కూడిన రాజకీయాల కలయిక కాంగ్రెస్ పార్టీకి ప్రయోజనాలు ఇవ్వదు. అటువంటి పరిస్థితుల్లో రాజకీయ ప్రత్యామ్నాయాన్ని సృష్టించాలి అని అభిప్రాయపడ్డారు. ఇండియాలో ఈ ఏడాది చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి ముఖ్యమైన రాష్ట్రాలు కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ బిజెపి రాజకీయ వ్యూహం, కాంగ్రెస్ అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ రెండు రాష్ట్రాల్లో మాత్రమే తన ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగింది. ఈ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలల అనంతరం 2024లో భారత్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ఏదో విధంగాతమ పార్టీ పట్ల సామాన్య ఓటర్లలో ఉత్సాహం నింపాలని ప్రయత్నిస్తున్నారు. భారతదేశ 75 ఏళ్ల సుదీర్ఘ ప్రజాస్వామ్య రాజకీయ ప్రయాణంలో మూడింట రెండొంతులవరకు కాంగ్రెస్ పార్టీ దేశానికి నాయకత్వం వహించింది. దాదాపు 40 యేళ్ల పాటు భారతదేశాన్ని పాలించిన గాంధీ, నెహ్రూ కుటుంబం ఈ దేశానికి ముగ్గురు ప్రధానులను అందించింది. అయితే రాహుల్ నాయకత్వంలో అదేపార్టీ అసెంబ్లీ ఎన్నికల నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నిరంతర ఓటమిని చవిచూస్తోంది. ప్రస్తుతం భారత పార్లమెంటులో కాంగ్రెస్‌పార్టీ ఎంపిల సంఖ్య 53 మాత్రమే. అయితే బిజెపి ఎంపిల సంఖ్య 303గా ఉంది. వివిధ వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో గాంధీ కుటుంబం విఫలమైన తీరు స్థానికస్థాయిలో స్తబ్దతతోపాటు పెద్ద నాయకులు పార్టీని వీడేందుకు కారణమైందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అని కథనంలోరాశారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం అనర్హత వేటుపడకుండా తనను కాపాడగలిగే ఒక ఆర్డినెన్స్‌ను గతంలో రాహుల్‌గాంధీ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈరోజు లోక్‌సభ సభ్యత్వం విషయంలో తాను ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి రక్షించగలిగే ఒక ఆర్డినెన్స్‌ను పదేళ్లకిందట రాహుల్ గాంధీ వ్యతిరేకించారు. అసంబద్ధమైనదిగా రాహుల్ గాంధీ 2013 సెప్టెంబర్‌లో అభివర్ణించారు. ఈ ఆర్డినెన్స్‌లోనికొన్ని షరతుల ప్రకారం కోర్టులో దోషులుగా తేలిన తర్వాత కూడా ఎంపిలు, ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయరాదని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా రాహుల్‌గాంధీఉన్నారు. కళంకిత ఎంపిలు, ఎమ్మెల్యేలపై యూపిఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను అసంబద్ధమైనదిగా అభివర్ణించిన రాహుల్‌గాంధీ దాన్ని చింపి పారేయాలని అన్నారు. ఆర్డినెన్స్‌గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ దేశంలోని ప్రజలు నిజంగా అవినీతిపై పోరాడాలనుకుంటే ఇలాంటి చిన్నచిన్న రాజీలను చేయకూడదు. ఇప్పుడు ఒక చిన్న రాజీకి తలొంచితే ముందుముందు అన్నిరకాల ఒత్తిడిలకు తలొగ్గాల్సి ఉంటుంది. ఆ తర్వాత యూపిఏ ప్రభుత్వం ఆ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం దక్కి ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో సూరత్‌కోర్టు తీర్పుకారణంగా రాహుల్ గాంధీ ఈ అనర్హత వేటు నుంచి బయటపడి ఉండేవారు. ●

# ఆర్థిక అసమానతలు తొలగేదెలా?


ఐ.ప్రసాదరావు

భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. దేశజాతీయ స్థూల ఉత్పత్తి రోజురోజుకు పెరుగుతూ, జిఎస్టీ రాబడి నెలకు దాదాపు లక్షాయాభైవేల కోట్ల రూపాయలకు చేరుతూ ఇన్‌కంటాక్స్ రిటర్న్లు పెరుగుతూ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్న తరుణంలో మరోవైపు సెన్సెక్స్, నిఫ్టీ సూచి పెరుగుతున్నాయి. అయినా దేశంలో పేదరికం, ఆకలికేకలు, నిరుద్యోగం, అనారోగ్యం వెంటాడుతూ ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. నేటికీ ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం నిర్వహించే మానవ అభివృద్ధి సూచికలో 2021-22లో 132 స్థానంలో భారత్ నిలుచుట గమనార్హం. దీనికి కారణాలు నేటి ప్రభుత్వాలు విశ్లేషణ చేయాలి. అధికార పక్షం క్రాస్ ఓటింగ్ ద్వారా తన బలాన్ని పోగొట్టుకున్న వానివలే, అంకెలు చూసుకొని అభివృద్ధి చెందినామని ప్రభుత్వాలు భావిస్తే బోర్లా పడ్డట్టే. కావున ఇకనైనా ప్రజల వాస్తవ జీవితాల్లో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు కంకణం కట్టుకోవాలి. మానవ అభివృద్ధి సూచికలో ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి నార్డిక్ దేశాలు ముందంజలో ఎలా ఉంటున్నాయో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయో గ్రహించాలి. ఒకదేశం అభివృద్ధి విద్య, వైద్య రంగాలపై ఆధారపడి ఉంటుందనే విషయం మరువరాదు. గత రెండు సంవత్సరాలుగా వివిధ దేశాల్లో భారత్ ప్రపంచంలో చాలా వెనుకబడి ఉన్నట్లు అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయి. పేదరికంలో 66వ స్థానం, ఆకలి సూచి 107, మహిళాభద్రతలో 133, నిరుద్యోగ రేటు 23.01 శాతం, అవినీతిలో 85వ స్థానం, సంతోషంలో 139, లింగ వివక్షతలో 140వస్థానంలో ఉండుట గమనార్హం. మానవుడు సగౌరవంగా జీవించడానికి మూడుపుటలా తిండి, కనీస అవసరాలతో జీవించాలి అని అనేక అంతర్జాతీయ చట్టాలు, ఆ మాటకు వస్తే భారత రాజ్యాంగం సమానంగా జీవించేందుకు హక్కు ఇచ్చింది. అయినప్పటికీ ఈ డెబ్బైఐదు సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు, పార్టీలు, నాయకులు, ప్రజలకు కావలసిన కూడు, గూడు గుడ్డ నేటికీ అందించలేకపోవడం దురదృష్టకరం. ఎన్నికలవేళ అనేక వాగ్దానాలు ఇస్తూప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ ఓట్లు దండుకునే పథకాలే అమలు చేస్తూ గద్దెనెక్కుతూ పాలన అందిస్తున్నారు. ఇంకా ఓట్లు అధిక సంఖ్యలో రాబట్టుకునే క్రమంలో ప్రజల మధ్య కుల, మత, జాతి, లింగ, ప్రాంతీయ భాషాచిచ్చులు పెడుతూ లాభం పొందుట పరిపాటిగా మారుతుంది. అంతేగాని దేశ ప్రజలు అందరూ సమానంగా జీవించేందుకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారు. కనీసం అందరికీ మంచినీటి సౌకర్యం అందించలేకపోవడం బాధాకరం. అందరికీ సమానమైన నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేయడం లేదు. విద్యావైద్య రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి రకరకాల మార్గాలు ప్రవేశపెట్టారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. దీనికిఅంతటికి కారణం దేశంలోని సంపద కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైఉంది. 77శాతం సంపద కేవలం పదిశాతం జనాభా వద్ద ఉండుట గమనార్హం. పబ్లిక్ బ్యాంకులు, ప్రభుత్వాలునిధులు రకరకాల పేర్లతో కార్పొరేట్లకు దోచిపెడుతున్నారు. ధనికులు భూస్వాములు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, వైండప్, రైట్ చేయడం ద్వారా ప్రజలసొమ్మును కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం జరుగుతుంది. అందరికీ విద్య అందని ద్రాక్షగా ఉండుట వలన చాలామంది అనేక రంగాల్లో వెనుకబడుట జరుగుతుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు, గిరిజనులు అభివృద్ధి నేటికీ ఆమడదూరంలో ఉండుట గమనార్హం. అందరికీ నాణ్యమైన విద్యవైద్యం అందించేందుకు ప్రభుత్వాలు నేటికీ కృషి చేయడం లేదు. హెల్త్‌కేర్, శానిటేషన్, క్లీన్‌వాటర్, ఎనర్జీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, మంచి పర్యావరణం, మహిళాభద్రత, అవినీతి రహిత సమాజం, ఉద్యోగఉపాధి అవకాశాలు, లింగవివక్షత లేని సమాజం ఏర్పాటు చేసే విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా పాటుపడాలి. ప్రభుత్వరంగ సంస్థలు, ప్రజల కనీస అవసరాలు తీర్చే అంశాలపై దృష్టి సారించాలి. బడ్జెట్లో నిధులు కేటాయింపులు పెంచాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంస్థలకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం భవిష్యత్తులో వివక్షతలు, అసమానతలు లేని దేశంగా భారత్‌ను నిలుపగలుగుతారని ఆశిద్దాం. ●

# ఆహారాన్ని వృధా చేయడమూ పెద్ద నేరమే

బి.మధుసూదన్ రెడ్డి

అన్నం పరబ్రహ్మస్వరూపం అన్న వేద భూమి భారతం. మెతుకు విలువ తెలిసిన నేల మన దేశం. పళ్లెంలో ఒక్క మెతుకు కూడా మిగల్చకుండా దేవుడి ప్రసాదంలా భావించే రైతు శ్రమ ఫలం ఆదర్శప్రాయం. ఇలాంటి దేశంలో నిరుపేదలకు రెండుపూటల ఆహారం దొరక్క ఆకలి కేకలు పెడుతున్న ఇండియాలో కూడా ఆహారాన్ని వ్యర్థ పదార్థ రూపంలో డస్ట్‌బిన్ పాలు కావడం శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 931 మిలియన్ టన్నుల ఆహారాన్ని వ్యర్థ పదార్థాంగా, ఇందులో 569 మిలియన్ టన్నుల గృహ వ్యర్థాలు (61శాతం), 244 మిలియన్ టన్నులు ఆహార సేవల వ్యర్థాలు (26శాతం), 118 మిలియన్ టన్నుల రిటేల్ ఆహార వ్యర్థాలు (13శాతం) ఉన్నాయని విశ్లేషించబడింది. ప్రపంచ దేశాల వార్షిక తలసరి వ్యర్థాలు 121 కేజీలు ఉండగా అందులో 74 కేజీలు గృహవ్యర్థాలు, 32 కేజీలు ఆహార సేవల్లో వ్యర్థాలు, రిటేల్‌లో 15 కేజీల ఆహారం వ్యర్థం అవుతున్నది. ఇండియాలో 68.7 మిలియన్ టన్నుల (వార్షిక తలసరి ఫుడ్‌వేస్ట్ 50 కేజీలు) ఆహారాన్ని వ్యర్థ పదార్థంగా ఇంట్లోంచి చెత్తకుప్పల్లో వేస్తున్నారని ఐక్యరాజ్యసమితి ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ ఆహార వ్యర్థాల సూచిక-2021 నివేదిక కూడా బహిర్గతపరిచింది. ఏడాదికి 690 మిలియన్ల ప్రజలు ఆకలి కోరల్లో ముఖ్యంగా కోవిడ్-19 కల్లోలం అనంతరం మూడు బిలియన్ల ప్రజలు పోషకాహారానికి దూరంగా ఉన్న వేళ ప్రపంచ ఆహార ఉత్పత్తిలో 17 శాతం ఫుడ్‌వేస్టేజ్ జరగడం విచారకరం. ప్రపంచ ఆకలి సూచీ (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) 2022 వివరాల ప్రకారం 121 దేశాల్లో 107వ స్థానంలో భారత్ ఉన్నదని తెలుస్తున్నది. ఇండియాలో వార్షిక తలసరి 50 కేజీల (దేశ ప్రజలు యేడాదికి 68.8 మిలియన్ టన్నులు) ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని నివేదిక తెలిపింది. అతి తక్కువ ఫుడ్‌వేస్ట్ ఆస్ట్రియాలో వార్షిక తలసరి వ్యర్థాలు 39 కేజీలు ఉండగా, అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలుగా నిర్ణయించబడింది. అమెరికాలో తలసరి ఫుడ్‌వేస్ట్ 9 కేజీలు (19.4 మిలియన్ టన్నులు) చైనాలో యేడాదికి తలసరి ఫుడ్‌వేస్ట్ 64 కేజీలు (91.6మిలియన్ టన్నులు)ఉందని తేల్చింది. గృహాలు, హోటల్స్, రిటేల్ ఔట్‌లెట్స్ ద్వారా ఆహారం వ్యర్థం కావడం జరుగుతోంది. భోజనం తరువాత మిగిలిన ఎముకలు, పీచుపదార్థాలు లాంటి తినడానికి వీలుకాని వ్యర్థాలను బయట వేయడం సర్వసాధారణంగా జరుగుతుంది. కానీ కొన్ని సంపన్న



గృహాలు, శుభకార్యాలు, విందుభోజనాల అనంతరం మిగిలిన శుద్ధ ఆహారాన్ని డస్ట్‌బిన్ లేదా పెంటపాలు చేయడం నేరసమానమని గమనించాలి. ఆహార ఉత్పత్తిలో అపార రైతు శ్రమ, నీటి వినియోగం, ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఆర్థికవనరులు, వ్యవసాయ వనరులు వినియోగించబడి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఫుడ్‌వేస్టేజ్‌తో వాతావరణ మార్పులు, ప్రకృతి విధ్వంసం, జీవి వైవిధ్యం, కాలుష్యం, వ్యాపారం, నీటి కొరత, భూసారం ఆర్థిక దుష్ప్రభావం, ప్రభుత్వ యంత్రాంగం, నిధుల వినియోగం, పౌర రైతు సేవలు సంబంధాన్ని కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలి. ఆహార వ్యర్థాల ఫలితంగా 8-10 శాతం హరితగృహ వాయువులు విడుదలు అవుతున్నాయని విశ్లేషించారు. విపత్తు రివకరీ ప్రణాళికల్లో ఆహార వ్యర్థాలను తగ్గించడం ప్రధాన అంశమని వివరించారు. ఆహారవ్యర్థాలను తగ్గించే యజ్ఞంలో ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు, రైతులు, పౌర సమాజం, దాతృత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయవలసి ఉంటుంది. ఆహార పదార్థాలను ఆలోచించి పరిమితంగా కొనడం, తయారు చేసుకోవడం, అవసరం మేరకే వాడడం, సమతుల పోషకాహారాన్ని ఆస్వాదించడం వంటి చర్యలతో ఆహార వ్యర్థాలు తగ్గించబడటంతోపాటు ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ రక్షణ, ఆర్థిక నష్టనివారణ సిద్ధిస్థాయి. ఆహార పదార్థాల వ్యర్థాలను కట్టడిచేయడం ద్వారా మానవాళికి కాకుండా భూగ్రహానికి కూడా ఎంతో మేలు కలుగడంతోపాటుగా ఆహారభద్రత, వాతావరణ సకారాత్మక మార్పులు, డబ్బు ఆదాయ, నీటి లభ్యత, నేల నాణ్యత, పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య స్థాపన, వ్యర్థాల నిర్వహణ లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. అభివృద్ధిచెందిన ధనిక దేశాలతో(తలసరి వార్షిక వ్యర్థాలు 79కేజీలు)పాటు, అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ (తలసరి 76 కేజీలు) అల్ప ఆదాయ పేద దేశాల్లో (తలసరి 91 కేజీలు) కూడా గృహ ఆహార పదార్థాలు అతిగా వ్యర్థం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచదేశాల్లో తలసరి వార్షిక గృహ ఆహార వ్యర్థాలు అత్యధికంగా నైజీరియాలో 189 కేజీలు, రువాండలో 164 కేజీలు, గ్రీస్‌లో 142 కేజీలు, దక్షిణ ఆఫ్రికాలో 134 కేజీలు, బెహరెన్‌లో 132 కేజీలు, టాంజానియాలో 119 కేజీలు, ఇజ్రాయిల్ 105 కేజీలు, ఆస్ట్రేలియాలో 102 కేజీలు, కెన్యాలో 100 కేజీలుగా నమోదు అయ్యాయి. దక్షిణ ఆసియా దేశాల్లో ఇండియాలో గృహ తలసరి వార్షిక వ్యర్థాలు 50 కేజీలు ఉండగా, అఫ్ఘనిస్థాన్‌లో 82 కేజీలు, భూటాన్‌లో 79 కేజీలు, శ్రీలంకలో 76 కేజీలు, పాకిస్థాన్‌లో 74 కేజీలు, బంగ్లాదేశ్‌లో 65 కేజీలు రికార్డు అయ్యాయి. అన్నాన్ని జీవ ఇంధనంగా భావించి ఒక్కొక్క మెతుకులో దాగిన కర్షక శ్రమను గౌరవించి, ముద్ద ముద్దలో అన్నదాతకు కృతజ్ఞతలు తెలిపి, ఆకలి లేని లోకాన్ని స్వప్నిస్తూ, ఆహార పదార్థాలను వ్యర్థం కాకుండా జాగ్రత్తపడుతూ, ఆరోగ్య మానవాళిని నిర్మించుకుందాం. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 28 మార్చి 2023


# నలుగురు ప్రధానులను అందించిన రాజ్యసభకు ఏప్రిల్ 3న 71ఏళ్లు




**- శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఎగువసభ పనితీరు -102 శాతం ఎంపీ విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

భారత పార్లమెంట్ ఎగువసభ శాశ్వత సభ అయిన రాజ్యసభకు రేపు వచ్చే ఏప్రిల్ 3న 71 సంవత్సరాలు నిండుతున్నాయి. ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన ముఖ్యాంశం ఏమంటే గడిచిన శీతాకాల సమావేశాల్లో రాజ్యసభ పనితీరు 102 శాతం, ముందు నిర్ణయించిన ప్రకారం ఈసమావేశాల్లో రాజ్యసభ పనితీరు 102 శాతం ముందు నిర్ణయించిన ప్రకారం ఈ సమావేశాల్లో రాజ్యసభకు 63 గంటల 26నిమిషాలు కేటాయించగా వాస్తవానికి 13 సిట్టింగుల్లో 64 గంటల 50 నిమిషాల పాటు సభ పనిచేసింది. కిందటేడాది 14వ రాష్ట్రపతిగా ఎన్నికైన జగదీష్ ధంఖడ్ భారత రాజ్యాంగం ప్రకారం 2022 డిసెంబర్ 7న రాజ్యసభ 14వ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కొత్త సభాధ్యక్షుడి నేతృత్వంలో రాజ్యసభ కిందట శీతాకాం సమావేశాల్లో సంపూర్ణ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం విశేషం రాజ్యాంగంలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే బాధ్యతలు అప్పగించిన కారణంగా సభను తొలుత ఇంగ్లీష్‌లో కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ అని పేర్కొన్నారు. హిందీలో రాజ్య అంటే రాష్ట్రం అని అర్ధం హిందీలో ఇకనుంచి పార్లమెంటు ఎగువసభను రాజ్యసభ అని పిలుస్తారని 1954 ఆగస్ట్ 23 తొలి సభాధ్యక్షుడు ఉపరాష్ట్రపతి డాక్టర్ మిగతా 7లో

# కరోనా పదివేలు దాటిన క్రియాశీల కేసులు

**134 రోజుల తర్వాత ఇదే అత్యధికం**




విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

వైరస్ గుబులు ఇంకా తొలగిపోలేదు. కొత్త కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. సోమవారం కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం... 24 గంటల వ్యవధిలో 56,551 మందిని పరీక్షించడగా 1,805మందికి వైరస్ సోకినట్లు తేలించది. ముందురోజు కూడా ఇదేస్థాయి (1,890)లో కేసులు వచ్చాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 3.19 శాతంగా ఉంది కొత్త కేసులు పెరుగుతుండటంతో క్రియాశీల కేసులు (ఆక్టివ్ కోవిడ్ కేస్స్) 10వేల మార్కు తాటాయి. 134 రోజుల తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం నిన్న ఆరుగురు మరణించారు ఇప్పటివరకూ 4.47 కోట్ల మందికి కరోనా సోకగా 5.30 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు రికవరీ రేటు 98.79 శాతంగా నమోదైంది.

# నేటి నుంచి రెండు రోజుల పాటు జి-20 వర్కింగ్ గ్రూప్ రెండో విడత సమావేశాలు

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

జి-20 ఇండియన్ ప్రెసిడెన్సీలో రెండవ జి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐ డబ్ల్యుజి) సమావేశాలు 2023 మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతాయి. జి-20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి దాదాపు 63 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. భారత జి-20 ప్రెసిడెన్సీలో 2023 మౌళిక సదుపాయాల ఎజెండాపై చర్చిస్తారు. దీనికి జనవరి 2023లో పూణేలో జరిగిన మొదటి సమావేశంలో జరిగిన చర్చలను సమీక్షిస్తారు. అదేవిధంగా జ్ఞి-20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్‌లకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతుంది. ఇందులో మౌళిక సదుపాయాలను త్వరితగతిన అభివృద్ధి చేయడంపై నిర్ణయాలు ఉంటాయి. నాణ్యమైన మౌళిక సదుపాయాల పెట్టుబడిని ప్రోత్సహించడం, మౌళిక సదుపాయాల పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడానికి వినూత్న సాధనాలను గుర్తించడానికి ప్రాధాన్యత ఇస్తారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరి ౖంగ్ గ్రూపు ఫలితాలు జి-20 ఫైనాన్స్ ట్రాక్ ప్రాధాన్యతలకు నమోదు చేస్తారు. మౌళిక సదుపాయాల అభివృద్ధిని ఈ సమావేశాలు ప్రోత్సహిస్తాయి. ఇండియన్ జి-20 ప్రెసిడెన్సీ యొక్క థీమ్ ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అనే అంశంపై చర్చిస్తారు. చర్చల కేంద్ర ఎజెండా, ఇది స్థితిస్థాపకంగా కలుపుకుని, స్థిరంగా నిర్మించడం జరుగుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశంలో ప్రతినిధుల కోసం పలు అధికారిక సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతో పాటు, ప్రతినిధులు విశాఖపట్నం యొక్క గొప్ప సంస్కృతి, అందమైన ప్రకృతి దృశ్యాలను వీక్షించే అవకాశం కల్పిస్తారు.










# పరిశ్రమల స్థాపనకు 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

**-లోకాస్ట్‌లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా ఏపీ పారిశ్రామిక విధానం-వేర్ హౌసింగ్‌కి ఇండస్ట్రీయల్ స్టేటస్**

**-పిపిపి కింద కొత్త ఇండస్ట్రీయల్ పార్కులు-వైఎస్సార్ ఏపీ 1 యాప్ ద్వారా 21 రోజుల్లో 96 క్లియరెన్స్‌లు**

**-2023-27 ఇండస్ట్రీయల్ పాలసీ ఆవిష్కరణ సభలో మంత్రి అమర్నాథ్ వెల్లడి**

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పారిశ్రామిక విధానాలను ఐదేళ్లకోసారి ప్రకటిస్తాయి. చాలావరకు ప్రభుత్వాలు పాలసీ కాలపరిమితి పూర్తయినప్పుడికీ కూడా కొత్త పాలసీని తీసుకువచ్చేందుకు కొంత సమయం తీసుకుంటుంది. దీనివలన పారిశ్రామికవేత్తలు పలు రకాల అసౌకర్యాలకు గురవుతుంటారు ఈ పరిస్థితికి స్వస్తి పలికి, ప్రస్తుత ఇండస్ట్రీయల్ పాలసీ కాలపరిమితి పూర్తి కాకుండానే 2023-27 సంవత్సరానికి మిగతా7లో









# మంత్రి అమర్నాథ్‌తో కొరియా ప్రతినిధుల బృందం భేటీ


7లో

- ఇరుదేశాల పరస్పర వాణిజ్య సహకారాలపై చర్చ
- ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానమని ప్రశంస

# విరబూసిన కాఫీ పూత సువాసనలు

- వెదజల్లుతున్న కాఫీ తోటలు




7లో

# మానవత్వం చాటుకున్న సీతంరాజు సుధాకర్

**5 మందికి 50 వేలు చొప్పున ఆర్థిక సహాయం**



విశాఖపట్నం మార్చి 27, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 29వ వార్డు మహారాణిపేట ఏరియా రామజోగిపేటలో రెండుస్థుల భవనం కూలిపోయిన కారణంగా ప్రాణాలు కోల్పోయిన కారణంగా ముగ్గురికి గాయాలపాలైన క్షతగాత్రులను కింగ్‌జార్జ్ ఆసుప త్రికి వెళ్లి పరామరి ్శంచిన వైసీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. గాయాలపాలైన క్షతగాత్రలను పరామర్శించారు. బాధితులకు అండగా సీతంరాజు సుధాకర్ వున్నారని భరోసా ఇచ్చారు. మొత్తం ఐదుగురికి తన సొంత నిధుల నుంచి 50 వేలు అర్థిక సహాయం చేసిన పేదల పాలిట అపద్బాంధువుడు సుధాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు కార్పొరేటర్ చెన్న జానకీరామ్, కేజీహెచ్ యూనియన్ ప్రెసిడెంట్ ఎన్ అప్పారావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు

**- డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు-104 అంబులెన్స్‌లను ప్రారంభించిన బూడి**



వార్త 7లో



# అత్యాధునిక బస్ షెల్టర్ ప్రారంభం



7లో

# అభివృద్ధి సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు...

**అవినీతి రహితంగా చేర్చడమే మా ధ్యేయం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి**



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త



56వ వార్డు నందు ఆడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం సచివాలయం గొల్ల కంచర పాలెం ఏరియాకి సంబంధించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, విశాఖ పశ్చిమ నియోజ కవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 400 గడప గడపలను సందర్శించిన వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటకి పరిష్కారాల కోసం సంబందిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మిగతా7లో

# అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సింహాచలం, ప్రభాతవార్త

సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని మాజి మంత్రి టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, తన అనుచరులతో స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ పర్యవేక్షణాధికారి జి.అప్పలనాయుడు, పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానించారు. తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ పర్యవేక్షణాధికారి స్వామివారి శేషవ స్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విలేకరి అడిగిన ప్రశ్నకు మీరు ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తారు అని అడుగగా సమయం ఉంది మిత్రమా అన్నారు. మూడు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీలో మిగతా7లో





# పెద్ద గొగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఈర్ల అనురాధ

విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

ఏపీలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జగన్ సర్కార్ కీలక ముందడగు వేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కార్ కీలక ముందడుగు వేస్తోందని జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్ల అనురాధ అన్నారు. ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచనలు మేరకు ప్రాథమికంగా ప్రజలకు వైద్యసేవల్ని మరింత బలోపేతం చేయాలని మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని అందుకే రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలి డాక ్టర్ విధానాన్ని తీసుకొస్తున్నామన్నారు. మండలంలోని పెద్ద గొగాడ ప్రాథమిక ఆరోగ ్య కేంద్రాన్ని ఉమ్మడి జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ సందర్శించారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.





# డిప్యూటీ సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన విద్యాధికారిని

12లో



## బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రభుత్వ నిర్ణయం పట్ల గిరిజన ఎమ్మెల్యేలు తమవైఖరి ప్రకటించాలి

### గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స డిమాండ్

పాడేరు, మార్చి 27,ప్రభాతవార్త




అర్హులు కాని బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు మార్చి 24వ తేదీన అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఏకగ్రీవంగా ఆమోదించిందని ప్రభుత్వ తీర్మాణాన్ని గిరిజనులు, గిరిజన ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో గిరిజన ఎమ్మెల్యేలు తమ వైఖరి ప్రకటించాలని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. సోమవారం గిరిజన సంఘం కార్యాలమంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అప్పలనర్స మాట్లాడారు. అసెంబ్లీలో బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ తీర్మాణం ప్రవేశ పెట్టి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ప్రకటించారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఏడుగురు గిరిజన ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా ఉండిపోయారని అప్పలనర్స ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం ప్రకటించే ప్రతీ విధానాన్ని ప్రతిఘటిస్తున్న టిడిపి, బిజెపిలు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. వీరంతా అవకాశవాధ రాజకీయాల కోసం గిరిజనులను బలిచేయడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అసెంబ్లీ సాక్షిగా అబద్దపు ప్రచారం చేయడం తగదని ఆయన అన్నారు. 5వ షెడ్యూల్ ఏరియాలో ఇప్పటికీ 7 అసెంబ్లీ, ఒక ఎంపి స్థానిక గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ రాజ్యాంగం కల్పించిందని ఆ స్థానాల్లో బోయవాల్మీకులు గిరిజన ప్రజా ప్రతినిధులుగా పోటీ చేయడానికి అర్హత పొందుతారని అప్పలనర్స ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలు రద్దు చేసి నిజమైన గిరిజనులకు అన్యాయం చేయనున్నారని ఆయన అన్నారు. గిరిజన సలహా మండలి వెంటనే ఏర్పాటు చేసి బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని తీర్మాణం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సిఫార్సులు చేయాలని ఇప్పటికే జిఒ 3 రద్దు చేసి రెండున్నర సంవత్సరాలు అయినా నేటికి పునరుద్దరణ కాలేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో గిరిజన సంఘం నాయకులు ఎల్.సుందరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చిరంజీవిరావుకు శుభాకాంక్షలు

గాజువాక, మార్చి 27, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర శిష్టకర్ణ బీసీ సాధికార రాష్ట్ర కన్వీనర్ అక్కుమంత్రి రాజా ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా శిష్టకర్ణ బీసీ సాధికార కన్వీనర్ బలివాడ సత్యారావు అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో ఇటీవల ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన వి.చిరంజీవిరావును సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిరంజీవిరావు మాట్లాడుతూ తన విజయానికి విశేష కృషి చేసిన శిష్టకర్ణాల కుటుంబాలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళ్లలా తమకు అందుబాటులో ఉంటామని ఓబీసీ సాధనలో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, బాసంగి తిరుపతిరావు, కె.గౌరీప్రసాద్‌రావు, కె.ప్రసాద్‌రావు, ఎంఎస్ ప్రసాద్, ఎన్.వెంకటేశ్వర పట్నాయక్, మణిపాత్రుని సత్యనారాయణ, బి.విజయ, ఉమా, పీవీటీ రమణారావు, సాలూరు మోహన్‌రావు, హరగోపాల్, పి.బాలా, పీవీఎన్ మూర్తి, జక్కువ గోపీనాథ్, ఎస్.వెంకటేశ్వరరావు, మధు, ఎం.తిలక్, ఎన్.ఝాన్సీరాణి, బాసూరు శ్రీనివాసరావు, కె.వరలక్ష్మీ, ఎఆర్‌కె రావు, పి.మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకుల వెంకటేశ్‌కు ఉగాది పురస్కారం



గాజువాక, మార్చి 27, ప్రభాతవార్త

శ్రీ పైడిమాంబ ఫైన్ ఆర్ట్స్ వివిద రంగాల్లో వారిని ఎంపిక చేసి ఉగాది పురస్కారాలను అందజేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, హాజరయ్యారు. రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకులు, జాతీయ బీసీ సంఘం యువనేత, ఉత్తరాంధ్ర గౌతు లచ్చన్న యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏకుల వెంకటేశ్‌కు ఉత్తమ నాయకుడు క్యాటగిరిలో ఉగాది పురస్కారం అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ కళలను ప్రోత్సహించి వివిద రంగాల్లో నిష్ణాతులైన వారికి ఉగాది పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పైడి హేమలత, పాలపర్తి కృష్ణవేణి, నెల్లి తులసి, నటుడు బెల్లాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం



గాజువాక, మార్చి 27, ప్రభాతవార్త

శ్రీహరిపురం విశాఖ జిల్లా కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రచార కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు నివాసం దగ్గర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరపు అచ్చెంనాయుడు 53వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చెంనాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించామని, ఎమ్మెల్యే ఎన్నికల్లో కూడా విజయం సాధించే తీరు చూస్తుంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీగా గెలుపుతో టీడీపీ పూర్వ వైభవం వచ్చిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు పునాది అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం గ్రామసభలో సమాధానం లేని ప్రశ్నలు

### పెదవి విరిచిన ప్రజలు





చింతూరు మార్చి 26 ప్రభాతవార్త

చింతూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పోలవరం గ్రామ సభలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ప్రజలు పెదవి విరిచారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ స్పష్టంగా ఎంత ఇస్తారు, గృహ నిర్మాణం కోసం ఇచ్చే స్థలం ఎన్నిసెంట్లు, ఇంటి నిర్మాణానికి ఎంత సొమ్మంత, 18సం॥ నిండటం అంటే దానికి కటాఫ్ తేదీ ఏదైనా ఉందా? ఇలా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వెలువడటంతో అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. ప్రభుత్వం నుంచి తమకు ఎప్పటికి అప్పుడు ఆదేశాలు మారే అవకాశం ఉందని, ఇచ్చితూరా ఇంత అని దేనికి చెప్పలేమని స్పష్టం చేశారు. ప్రభుత్వం మ్యాపింగ్ చేసిన వాటిలో మిస్సింగ్లు, తప్పులు ఏమైనా ఉంటే తమ దృష్టికి దరఖాస్తు రూపంలో ఇస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వెళ్ళి మార్పులు చేర్పులు చేపట్టే తప్పులు ఉంటే సరిచేస్తామని అధికారులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, యంపిడిఓ ఆర్ అండ్ ఆర్ డిటి, పంచాయితీ కార్యదర్శులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి రాట





ఆరిలోవ, మార్చి 27, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీకాలనీలో కొలువైన గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి పండగ జాతర మహోత్సవాలు సందర్భంగా ఆలయ ధర్మకర్త కంపమూర్తి నాగరాజు ఆధ్వర్యంలో పందిరి రాటను ఆలయ అర్చకులు శ్రీతేజ శర్మ పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వీఎంఆర్‌డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావుతో పాటు వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాస్ హాజరయ్యారు. అనంతరం వారి చేతుల మీదుగా అమ్మవారి పందిరి రాటను వేశారు. ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ 14 గ్రామాల గ్రామదేవత పోలమాంబ అమ్మవారి పండుగకు భక్తులు అందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాకారుడు కావడం గొప్ప వరం : ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, మార్చి 27, ప్రభాతవార్త



కళాకారుడిగా రాణించడం పూర్వ జన్మ సుకృతమని, అటువంటి కళాకారులను సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. గోపాలపట్నం కళా సేవాపీఠం ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో ఇటీవల డాక్టరేట్ పొందిన ప్రముఖ చిత్రకారుడు పిట్ట జాకబ్ రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణబాబు ప్రసంగిస్తూ సొంత నిధులతో కళాకారులను ప్రోత్సహిస్తూ కళా రంగానికి అండదండలందిస్తున్న సేవాపీఠం సభ్యులు అభినందనీయులన్నారు. అధ్యక్షుడు గొరకల రామదాసు ప్రసంగిస్తూ సాంప్రదాయ కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చందు సుబ్బారావు, పి.ఆదినారాయణ, కంపర కనకరాజు, గంపల అప్పారావు, రాపేటి గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయం నడుమ గరిడీ మహోత్సవం



గోపాలపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

తోడపెద్దెలు, తప్పెటగుళ్ళు, మేళతాళాల నడుమ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు సారధ్యంలో సోమవారం చేపట్టిన గరిడీ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ సాగింది. ప్రతి ఏటా మాదిరిగానే గోపాలపట్నం నుంచి సింహాచలం వరకు చేపట్టిన గరిడీ మహోత్సవ కాలి నడక యాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా సింహాచలం చేరుకున్న గణబాబు అప్పన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో జివిఎంసి తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, గల్లా చిన్న, శరగడం రాజశేఖర్, రాపర్తి కన్నా, పివి, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## గరుడసేవ బృందంతో అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే గణబాబు

(సింహాచలం ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరహలక్ష్మి నృసింహస్వామివారిని గరుడసేవతో ఎమ్మెల్యే గణబాబు తమ కుటుంబ సభ్యులతో కాలినడక దర్శించుకున్నారు. ఆయనకు తెదేపా అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, 98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం వార్డు అధ్యక్షులు పంచదార్ల శ్రీనివాస్, సింహచలంలో ఆహ్వానం పలికారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, సుమారు 500 మంది అప్పన్న గరిడిసేవ బృందంతో మెట్ల మార్గంలో నడిచి సోమవారం దర్శించుకున్నారు. గోపాలపట్నంలో ఉన్న ఎమ్మెల్యే తమ నివాసం నుండి కాలినడకన గరిడిసేవతో హరి హరినారాయణ ఆదినారాయణ అంటూ మెట్ల మార్గం వెంబడి కాలిబాటలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం ఘనస్వాగతం అభించింది. తొలుత ఆయన కప్పస్థంబం ఆలింగనం చేసుకుని బేడాప్రదక్షిణ చేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆయన మాట్లడుతూ తాత ముత్తాతల నుండి ఆచారసంప్రదాయంను మాతో పాటు భావితరాలవారు ఆచరించే విధంగా సింహాద్రి అప్పన్నను గోపాలపట్నం మా స్వగృహం నుండి కాలినడక మెట్ల మార్గం వెంబడి దర్శించుకోవడం అనవాయితి అన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆచారంను తూచా తప్పకుండా పాటించడం హిందూ సంప్రదాయం అన్నారు. ఆయన వెంట తెదేపా నాయకులు, రాష్ట్ర యువత ప్రచార కార్యదర్శి సతివాడ శంకరరావు, రౌతు.రాంబాబు, గుసిడి.అవినాష్, సిరిపురపు సురేష్, కార్యకర్తలు అభిమానులు తదితరలు ఉన్నారు.

## రోబరీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష 5వేలు జరీమానా

గాజువాక, మార్చి 27, ప్రభాతవార్త

గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 అక్టోబర్ 13వ తేదీన హోరిజన్ పోలీమర్‌లో జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రంజాన్ దయానంద్ ఉప్పన్ అనే వ్యక్తి కంపెనీ పని మీద అచ్చుతాపురం వెళ్లడానికి విశాఖపట్నం ఎయిర్ పోర్టులో దిగి టాక్సీ కోసం ఎదురుచూస్తున్న సమయంలో అటుగా వచ్చే ఒక ఆటోడ్రైవర్ సదరు వ్యక్తిని ఆటో ఎక్కించుకొని ఎవరూ లేని ప్రాంతంలోకి ఆటో తీసుకెళ్లి అప్పటికే ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అతనిని కొట్టి అతని వద్ద బంగారుంగరం, రెండు సెల్‌ఫోన్లు, వైఫై ప్యాడ్, 2వేల రుపాయలు రోబరీ చేశారు. ఈ కేసు గాజువాక కోర్టులో సోమవారం తుది వాయిదా అయి ఇద్దరు నిందుతులకు పెంద్రా పెంటయ్య, పెంద్ర యేసులకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 5వేల రుపాయల ఫెనాల్టీ మెజిస్ట్రేట్ ఈ.రాజేంద్ర విధించారు. కేసు దర్యాప్తునకు సహకరించిన సీఐ ఎన్.సాయి, పైడిపునాయుడు, ఎన్.అశోక్‌చక్రవర్తిలను అభినందించారు.

## అడవికి నిప్పు పెట్టడం చట్టరీత్యానేరం

రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గిం.ర్తి గ్రామంలో తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన అడవికి నిప్పు పెట్టడం వలన జరిగే నష్టాలపై చెరుకుంపాలెం సెక్షన్ ఆఫీసరు కె.బాలజీ స్థానికులకు అవగాహన కల్పించి ర్యాలీని నిర్వహించారు. అడవులకు నిప్పు పెట్టడం చట్టరీత్యా నేరమన్నారు. నిప్పు పెట్టడంవలన విలువైన వనమూలికలు, వన్యమృగాలు, సరీస్రుపాలు, అంతరించిపోతాయని, మానవాళి జీవనానికి అడవులు అవసరం ఎంతో ఉందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి, సెక్షన్ ఆఫీసరు కె.బాలాజీ, బీట్‌ఆఫీసర్లు కె.అప్పారావు, సిహెచ్.నరేష్‌బాబు, ఫారెస్టు ప్రోడక్షన్ సిబ్బంది భూలోకం, కుమార్, శ్రీను, కాశీ, స్థానికులు పాల్గొన్నారు.

### నేడు రామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం.. అన్నదానం

రాజవొమ్మంగి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద మంగళవారం రుద్రాభిషేకం, కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలను జరుగనున్నాయని ఆలయ కమిటీ తెలిపారు. భక్తులు అందరూ పాల్గొనాలని కోరుతున్నారు.

### 3న మండల పరిషత్ సమావేశం

రాజవొమ్మంగి మండలపరిషత్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ మూడో తేదీన మండలపరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని యంపిడిఓ బాపన్నదొర తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమగ్ర సమాచారంతో హాజరుకావాలని తెలియజేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పంటరుణాలను చెల్లించి తిరిగి పొందండి

### : బ్రాంచ్ మేనేజర్ జి.వి.రమణ



రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త

పంట రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి తిరిగి ఖరీఫ్ సీజనుకి పొందాలని అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ జెడ్డంగి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ జి.వి.రమణ తెలియజేస్తున్నారు. గత ఏడాది 1000 మంది రైతులు రూ.6కోట్లు రుణాలను ఇచ్చామన్నారు. 80 మంది తీసుకున్న రూ.48 లక్షలు మొండి బకాయిలు కూడా ఉన్నాయన్నారు. భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటర్ పరీక్షలకు 15 మంది విద్యార్థులు గైర్హాజర్

### (8మంది ఇన్వజిలేటర్లు, చీఫ్ సూపరిండెంట్ మార్పు

### : నూతన చీఫ్ సూపరింటెండెంట్ ఈపూరి ఈశ్వర్‌ప్రసాద్

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో సోమవారం జరిగిన పరీక్షకు 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని నూతన చీఫ్ సూపరిండెంట్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. 8 మంది కళాశాల లెక్చలర్లను ఇన్వజిలేటర్ల విధుల నుండి తొలగించి ఎస్‌జిటిలను నియమించా మన్నారు. 29 తేదీ నుండి మరో ముగ్గురుని మార్చుతామన్నారు.

## కొయ్యూరు బాయ్స్2 'ఆశ్రమ'లో మెడికల్ క్యాంపు

### టిబి నిర్మూలనపై అవగాహనా ర్యాలీ



కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని కొయ్యూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలుర2)లో రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.సంపత్‌బాబు నేతృత్వంలో వైద్యసిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. త్వరలో పదోతరగతి పరీక్షలు జకగనున్న నేపథ్యంలో పాఠశాలలోని 33మంది పదోతనగతి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బంది, పాఠశాల సిబ్బంది కలిసి టిబి నిర్మూలనపై అవగాహనార్యాలీ నిర్వహించచారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్.శ్యాంసుందర్రావు, హెచ్‌డబ్ల్యూఒ దుమంతివేణు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం చెల్లాయమ్మ, పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో చలనచిత్ర నటుడు రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

పాయకరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త



పాయకరావుపేటలో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీసీనియర్ నాయకులు గెడ్డం బుజ్జీ ఆధ్వర్యంలో సోమవారం మెగా అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణ పిహెచ్‌సివద్ద ఈ సంధర్భంగా కేక్‌కట్‌చేసి రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, రాజారమేష్, బిఎస్ఎన్, ఇంజరపు సూరిబాబు, పెంకేశ్రీను. నల్లలరత్నాజీ, వెలగా బుజ్జి, మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం మీమీద ఈగ వాలనివ్వను

### వైఎస్సార్ ఆసరా పథకంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రసంగం



పాయకరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త

నేను ఎమ్మెల్యే ఉన్నంతకాలం మీమీద ఈగ కూడా వాలనివ్వనని గొల్ల బాబూరావు అన్నారు.

సోమవారం పాయకరావుపేట ఐకెపి కార్యాలయం ఎదుట నియోజకవర్గస్థాయి మూడవ విడత వైఎస్సార్ ఆసరా పథకం కార్యక్రమంలో భాగంగా పేట నియోజకవర్గంలో 4 మండలాలకు సంభందించి రూ53 కోట్ల 6 లక్షల చెక్ ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో 6వేల578 స్వయంసహాయక సంఘాలకు చెందిన 68వేల178 మంది మహిళలకు రూ53 కోట్ల 6లక్షలు ఆసరాపథకంలో భాగంగా ప్రయోజనం చేకూరుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఎస్సాఆర్ ఆసరా ద్వారా మహిళలకు ఈ పథకంలో భాగంగా చేయూతను అందిస్తున్నట్లు అన్నారు. నక్కపల్లిలో 30 పడకలుగా ఉన్న ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ డిగ్రీకాలేజీ తీసుకురావడం జరిగిందన్నారు. పేట ఆసుపత్రిని 2 కోట్లతో అభివృద్ధి చేయడం చెప్పారు. పాఠశాలలు అన్నీ ఆధునీకీకరణ చేయడంతో పాటుగా ఇంగ్లీసు విద్యాభోదనద్వారా పిల్లలను విద్యావంతులుగా ఎదిగేందుకు తదేక దృష్టిసారించడం జరిగిందన్నారు. ఐకెపి ఉద్యోగుల పనితీరుపట్ల ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అభినందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి లంకసూరిబాబు, ఎంపిపి ఇసరపు పార్వతి, వైసిపి నాయకులు మార్కెట్‌యార్డుఉపాధ్యక్షులు గూటూరు శ్రీనివాస్, మండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు, గారా ప్రసాద్, జగతాశ్రీను, కేశనకుర్తి సత్తిబాబు, వైఎస్ఆర్‌కెపి వెలుగు ఏపియం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండుటెండలో మహిళలు

పాయకరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త



పాయకరావుపేటలో ఐకెపి కార్యాలయం ఎదుట సోమవారం నియోజకవర్గస్థాయి వైఎస్సార్ ఆసరా మూడవ విడత పథకం కార్యక్రమం ప్రక్రియలో భాగంగా జరిగిన సమావేశంలో స్వయంసహాయక సంఘాలకు చెందిన అనేకమంది మహిళలు విచ్చేశారు. ఈ సమావేశంనకు సంభందించి వేసిన టెంట్ సౌకర్యాలు సరిపడక అనేకమంది మహిళలు మండల కార్యాలయం ప్రాంగణంలో రహదారులపైనే నిలుచుండిపోయారు. వీరికి సౌకర్యాలను సమకూర్చడంలో సంభందిత అధికారులు పూర్తిగా విఫలం చెందారు. ఈ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశం ఆఖరివరకూ ఎండలోనే మహిళలు నిలుచుండిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## సర్పంచ్ గారా ఉషశ్రీ ఆధ్వర్యంలో పంచాయితీ వేలంపాటలు

### రోజువారీ మార్కెట్ 6లక్షల 50వేల 500లకు పాడిన పాటదారుడు



పాయకరావుపేట, మార్చి 27 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ మేజర్ పంచాయితీలో సోమవారం రోజువారీ మార్కెట్‌కు సంభందించి జరిగిన వేలంపాట 6లక్షల 50వేల 500లకు పాటదారుడు భూపతిరవి పాడుకున్నారు. గతేడాది 6లక్షల 30వేలకు వెళ్ళగా ప్రస్తుత ఏడాది 6లక్షల 50వేల 500లకు పాట జరిగింది. సర్పంచ్ గారా ఉషశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ వేలంపాటలో ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్, ఇవో చంద్రశేఖర్ పాల్గొన్నారు. పాట నిర్వాహకుల ఆదేశాలమేరకు పంచాయితీ సిబ్బంది వరహాలు, జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌కుమార్‌సాహూ పాటవిధివిధానాలను పాటదారులకు వివరించారు. రోజువారీమార్కెట్‌కు వేలంపాటకు సంభందించి తొలుత దేవుడిపాటగా 7లక్షల 50వేల నుంచి పాట మొదలైంది. 12మంది పాటదారులు ఈ పాటలో పాల్గొన్నారు. గతేడాది జరిగిన వేలంపాటలో అప్పట్లో 6లక్షల 30వేలకు వెళ్ళిన రోజువారీ వేలంపాట ఈ ఏడాది సర్పంచ్ ఆధ్వర్యంలో పాటదారులు పాడిన పాటకు హెచ్చుపాటపాడిన రవి 6లక్షల 50వేలకు పాడుకున్నారు. గతేడాదిపాట రింగ్ అవ్వడం పైగా పాటదారులు పాటవద్దనుండి బైటకు వెళ్ళి సిండికేట్ కావడంతో అప్పటి అధికారుల మెతకదనం వల్ల ఇష్టానుసారంగా జరిగిన అప్పటి పరిస్థితులు ప్రస్తుతం కొంతమేర చక్కబడ్డాయి. ఈ ఏడాది పాట సమయంలో కూడా పాటదారులు కొంతసేపు మాట్లాడుకునేందుకు బైటకువెళ్ళిపోయారు. సర్పంచ్ గారా ఉషశ్రీ ఖరాఖండీగా వ్యవహరించడంతో బైటకు వెళ్ళిన పాటదారులు పాటప్రదేశం వద్దకు రావాలని పదేపదే తెలియజేశారు. దీంతో బైటకు వెళ్ళిన వారంతా రావడంతో పాట సక్రమంగా జరిగింది. 12 మంది పాటదారులతో జరగాల్సిన రోజువారీ మార్కెట్ దాదాపు 50మంది వరకూ అనర్హులు పాట ప్రదేశంలో ఉన్నారు. పరిస్థితులు చక్కదిద్దేందుకు పోలీసు ప్రొటక్షన్ పంచాయితీ కోరింది. దీంతో ఎస్ఐ జోగారావు వేలంపాటలో రక్షణగా ఉన్నప్పటికీ గతేడాది మాదిరిగానే పాటకొనసాగింది. పాటదారులు మాత్రమే ఉండాల్సిన వేలంపాటలో అనర్హులు కూడా ఉండటం విశేషం. అంతా తెలుసున్నవారే ఏంచేస్తాం అన్నట్టుగా అధికారుల పరిస్థితి ప్రత్యక్షంగా ఉంది. చేపలమార్కెట్‌కు సంభందించి జరిగిన వేలంపాట రూ73వేల 500లకు, మేకల కమేళా రూ48వేలు చెట్ల ఫలసాయం రూ33వేల 700వీటికి సంభందించి పాటదారులు ఆయాపాటలను పాడుకున్నారు.

## అగ్నిప్రమాదంలో గాయపడిన చిన్నారికి ఆర్థికసాయమందించిన శివప్రసాద్

కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త



అతనికి తెలిసిందల్లా మానవత్వమే, అందుకే అతనికి మంచిమనస్సు అంటూ అందరినోళ్లలో నలుగుతారు. అతనే అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు కె.శివప్రసాద్. ఇటీవల పాడేరుమండలం, వంజంగి పంచాయితీ, దొడ్డిపల్లి గ్రామానికిచెందిన లక్ష్మయ్య, అశ్వరమ్మ దంపతుల కుమార్తె మహి(6) ఉగాదిరోజున దురదృష్టవశాత్తూ జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయి గాయపడింది. ఈ చిన్నారి నర్సీపట్నంలోని ఉమానారాయణ హాస్పటల్‌లో చికిత్సపొందుతున్న విషయం తెలుసుకున్న అరకుఎంపి మాధవి తాను అందుబాటులో లేకపోవడంతో తనభర్త నేనుసైతం శివప్రసాద్ దృష్టిలో పడేయడంతో హుటాహుటిన సోమవారం హాస్పిటల్‌కివెళ్లిన నేనుసైతం శివప్రసాద్ చిన్నారి ఆరోగ్యపరిస్తితిని, అందుతున్న వైద్యచికిత్సతీరును అడుగితెలుసుకుని, మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. అంతేగాక చిన్నారి కుటుంబీకులకు రూ.5వేలు ఆర్థికసాయమందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో నేనుసైతం డైరెక్టర్ బాలకృష్ణమాస్టారు, పంచాడ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు సెక్టార్‌లో ఘనంగా పోషణ్ పక్వాడా వేడుకలు

### గర్భిణీలకు శీమంతాలు - పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన



కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులోని కొయ్యూరు సెక్టార్‌పరిధిలోని అన్ని అంగనవాడికేంద్రాల కార్యకర్తలు, హెల్పర్లు కించవానిపాలెం అంగనవాడి కేంద్రంలో పోషణ్ పక్వాడా వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పౌష్టికాహారం ప్రాముఖ్యతను గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. ఆరునెలలలోపు పసిపిల్లలకు విధిగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. బరువు తక్కువ గల పిల్లలకు ఖచ్చితంగా పౌష్టికాహారం అందించాలన్నారు. పలువురు గర్భిణీలకు సామూహిక శీమంతాలు నిర్వహించారు. అటుపై పోషణ్ పక్వాడాపై ర్యాలీ,ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరేంద్రపాలెం, కొయ్యూరు, కించవానిపాలెం, మంప, తుమ్మలబంద, రేవళ్లు, ఆర్.కంఠారం, గంగవరం, బాలరేవుల, చింతవానిపాలెం తదితర అంగనవాడికేంద్రాల పరిధి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## మోడీ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. ఛలోఢిల్లీ

కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేకవిధానాలను నిరశిస్తూ ఏప్రిల్5న ఛలోఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు సిఐటియు మండలనేత వై.అప్పలనాయుడు, సిపిఎంనేత ఎస్.నూకిబాబు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంవద్ద ఏప్రిల్5 ఛలోఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మోడీ చేపడుతున్న ప్రజావ్యతి రేకవిధానాలుతో ఉద్యోగులు, కార్మికులు, రైతులు, నిరుపేదలు నష్టపోతున్నారన్నారు. కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేకవిధానాలపై ఏప్రిల్5న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద అన్నిప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. దీనికి ప్రతీఒక్కరూ విధిగా హాజరై విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్ను యూనియన్ నేత నూకరత్నం, సత్యవతి,వెంకటలక్ష్మి, చిన్నారి, కొమ్మిక, దేగలపాలెం హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాటకం ద్వారా మానసిక ఉల్లాసం



జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త

నాటకంను తిలకించడం ద్వారా మానసిక ఉల్లాసం లభిస్తుందని, దానిలో నీతిని అర్థం చేసుకుంటే మన ప్రవర్తనలోను, సమాజంలో జరుగుతున్న పరిణామాలను బేరేజు వేసుకుని ఆలోచిస్తే నాటకం విలువ మరింత పెరుగుతుందని మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం డిసిహెచ్ తిరుపతిరాజు సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకుని కెవి మెమోరియల్ అసిసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో కెవి మెమోరియల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శివప్రసాద్ గత 36ఏళ్ళగా అందించిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షతవహించిన కార్యక్రమంలోఉస్మానియా విశ్వవిద్యాలయం రంగస్థల మాజీ అధిపతి డా.జిఎస్.ప్రసాద్, నాటక ప్రయోక్త చలసాని కృష్ణప్రసాద్, నాటక దర్శకుడు పిటి మాధవ్, నాటక విశ్లేషకులు బి.ధవళేశ్వరరావు, నాగక రంగ ప్రోత్సాహకులు ఎస్.మందారావు, వ్యాఖ్యాత వజ్రరెనాంచారయ్య తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా పూడి కేశవరావు, సిగ్ధ,పసుమర్తి సన్యాసిరావు, మద్దూరి సుబ్రహ్మణ్యంలను అతిథులు ఘనంగా సత్కరించారు. తొలుత శివజ్యోతి, సంధ్య, ప్రిదర్శిని, డేవిడ్,కుమారి, స్వర్ణలు ప్రదర్శించిన కామెడీస్కిట్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.

## అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 40 ఫిర్యాదులు

అనకాపల్లి, మార్చి 27,ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం 27వ తేదీ ఎస్పీ గౌతమిశాలి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెల్సుకుని సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా భూతగాదాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.

## స్పందనకు 175 దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి 27,ప్రభాతవార్త

స్పందన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్‌కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరస్కరించిన దరఖాస్తులలో కారణాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. జాయింట్‌కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమన కూడా దరకాస్తులను సేకరించారు. డిఆర్‌ఓ వెంకటరమణ వికలాంగుల వద్దకు వెళ్ళి స్వయంగా దరకాస్తులను స్వీకరించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 175 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులంతా పాల్గొన్నారు.

## నూకాంబికా దేవస్థానం ఇఒగా బాధితులు చేపట్టిన ప్రసాదు



అనకాపల్లి, మార్చి 27,ప్రభాతవార్త

శ్రీనూకాంబికా దేవస్థానం నూతన ఇఒగా బండారి ప్రసాద్ సోమవారం భాద్యతలు సేకరణ చేపట్టారు. విశాఖపట్నం మురళీనగర్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇఒగా పనిచేస్తున్న బండారు ప్రసాద్ దేవస్థానం ఇఒగా బదిలీపై వచ్చారు. ఆలయానికి వచ్చినందుకు ప్రత్యేక పూజలునిర్వహించి ఆలయ ఇఒగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## సీతారాముల పెళ్ళిరాట మహోత్సవం


అనకాపల్లి, మార్చి 27,ప్రభాతవార్త



అనకాపల్లి పట్టనం మెయిన్‌రోడ్డు చినబజార్ వద్ద కొలువైన శ్రీసీతారామ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సోమవారం ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు, మహిళలుప్రత్యేక పూజలు చేసి స్వామివారి పెళ్ళిరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 30న సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా జరుపుతామన్నారు. కళ్యాణోత్సవ తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకొచ్చిన స్వామివారి ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, ఉత్సవ విగ్రహాలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి కళ్యాణ మహోత్సవం అనంతరం భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం కార్యక్రమాలు, సీతారాముల ఊంజల సేవ జరుగుతాయని ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, కొణతల నారాయణరావు మాస్టారు, సతివాడ దుర్గారావు, సిరసపల్లి నూకరాజు, దాసరిరెడ్డి వెంకటేశ్వరరావు, శాశ్వత గౌరవ అధ్యక్షులు కొణతాల జగన్నాధరావునాయుడు (జగన్) ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల జగదీశ్వరరావు (శీలి), కార్యదర్శి కుంచా చిన్ను, కోశాధికారి పాముల ప్రసాద్ కన్వీనర్ వచ్చర్ల వెంకట అప్పారావు (బాబు),ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దూసరపాములో ఐసిడియస్ పోషణ్ పక్వాడ్ కార్యక్రమం


రాజవొమ్మంగి, మార్చి 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము .2 అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ నాగులక్ష్మి అధ్యక్షతన పోషణ్ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. పోషక విలువలు గల చిరుధాన్యాలను తినడం వలన కలిగే ఉపయోగాలను గ్రామంలో మహిళ అవగాహన కల్పించాలని సూపర్‌వైజర్ నాగులక్ష్మి అన్నారు. చిరుధాన్యాల ప్రదర్శనను సెక్టార్ పరిధిలో వర్కర్లు నిర్వహించారు. 20 తేదీనుండి ఏప్రిల్ మూడో తేదీ వరకు పోషణ్ పక్వాడ పక్షోత్సవం జరుగుతుందని సూపర్‌వైజర్ అన్నారు. ర్యాలీని నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ కృషిచేద్దాం, పార్టీని నిలబెట్టుకుందాం

కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త



ప్రతీఒక్కరూ కృషిచేసి పార్టీకి మండలంలోనేకాక నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకువద్దామంటూ సిపిఐనేతలు ప్రతినబూనారు. సోమవారం మండలంలోని అంతాడపంచాయితీ, కొత్తపల్లిలో కూడాకొండమ్మ అధ్యక్షతన సిపిఐ మండలసమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అల్లూరిసీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ మాట్లాడుతూ-రాష్ట్రంలో ప్రస్తుతం అధికృత పార్టీగా కుటుంబవిధానాన్ని. గ్రామస్థాయినుండి రాష్ట్రస్థాయి వరకు ప్రజాసమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై యధావిధిగా కొనసాగించాలని కోరారు. అనుపు కొత్తపల్లి అగ్నిప్రమాదబాధితులకు నిత్యావసరసరుకులు పంపిణీచేసారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి జరువాడదేవుడు, సహాయకార్యదర్శి పొట్టికమల్లేష్, రావణాపల్లి ఎంపిటీసి జరువాడసత్యవాణి, నేతలు విద్యాసాగర్‌రావు, మాతేటిసత్యనారాయణ, మొల్లాదేవమణి, గుమ్మాడనాయుడు, సుద్దపల్లిరాజు, కుదుములరాజు, మాతేటిన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## బిబిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్‌గా ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్

జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త



భారత్ వికాస్ పరిషత్ ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం ప్రాంతానికి సంబంధించి బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్‌గా ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఎన్నికయ్యారు. రాజశేఖర్‌ను విశాఖపట్నం బ్రాంచ్ అధ్యక్షులుడబాయుల సన్యాసిరాజు, కార్యదర్శి జి.ఎస్.సుబ్రహ్మణ్యంతోపాటు బివిపి వివిధ శాఖలకు సంబంధించిన ప్రతినిధులు ఎన్నుకున్నారు. 2023 నుండి 2025 వరకు ఈ పదవిలోవీరు కొనసాగుతారు. బివిపి ప్రాంత వివిధ జిల్లాలకు సంబంధించిన శాఖలు దేశభక్తితోవిద్యార్థులకోసం నిర్వహించే వివిధ్య సేవా కార్యక్రమాలకుఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రాతినిధ్యంవహిస్తారు. వీరి నియామకానికి బివిపి విశాఖపట్నం శాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు,జాతీయస్థాయి ప్రతినిధి రమేష్ చంద్‌జైన్ ప్రాంతీయ స్థాయి ప్రతినిధి ఎవివి సత్యనారాయణలు హర్షవ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. 2023వ సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన ద్వారకానగర్‌పౌరగ్రంధాలయంలో నిర్వహించే బివిపిప్రాంత, వివిధ శాఖల ప్రమాణస్వీకారోత్సవంలో రాజశేఖర్ ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు.

## నలుగురు ప్రధానులను అందించిన రాజ్యసభకు ఏప్రిల్ 3న 71ఏళ్లు

5వ పేజీ తరువాయి

రాధాకృష్ణన్ ప్రకటించారు రాజ్యాంగం ప్రకారం ప్రధానమంత్రి కేంద్రమంత్రులు పార్లమెంట్ ఉభయసభల్లో ఏదో ఒక సభ సభ్యులై ఉండాలి దేశ ప్రధానుల్లో ఎక్వు మంది దిగువసభ లోక్‌సభ సభ్యులు సభ్యులై ఉండాలి దేశ ప్రధానుల్లో ఎక్కువ మంది దిగువసభ లోక్‌సభ సభ్యులై ఉండాలి దేశ ప్రధానులు పండిత జవహార్లాల్ నెహ్రూ, లాల్ బహాదూర్ శాస్త్రి వారి తర్వాత తాత్కాలిక ప్రధానిగా రెండుసార్లు పనిచేసిన గుల్జారీలాల్ నందా లోక్‌సభ సభ్యులే ఇందిరాగాంధీ తొలిసారి ప్రధాని పదవి చేపట్టింది రాజ్యసభ సభ్యురాలి హోదాలోనే రెండో ప్రధాని శాస్త్రీ జీ మంత్రివర్గంలో సమాచారం ప్రసార శాఖా మంత్రిగా ఉన్న నెహ్రు జీ కుమార్తె ఇందిరాగాంధీ మొదటిసారి భారత ప్రధాన మంత్రి పదవి చేపట్టినప్పుడు ఆమె రాజ్యసభ సభ్యురాలు 1964మే నెలలో ఆమె తండ్రి మరణానంతరం రాజ్యసభ కు ఇందిరా యూపీ నుంచి ఎన్నికయ్యారు రాజ్యసభ ఎంపీగానే ప్రధాని ఆయిన ఆమె 1967లో రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యాక మళ్లీ ఇందిరమ్మకు రాజ్యసభకు ఎన్నికయ్యే అవసరం రాలేదు. ఆమె తర్వాత 1996వరకూ రాజ్యసభ ఎంపీ భారత ప్రధాని కాలేదు. 1996పార్లమెంటు ఎన్నికల తర్వాత జూన్ ఒకటిన జనతాదళ్ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ఫ్రంట్ సర్కారుకు నాయకత్వం వహించారు. హెచ్‌డీ దేవెగౌడ, ప్రధానమంత్రి పదవి స్వీకరించే సమయానికి దేవగౌడ్ పార్లమెంటు సభ్యుడు కాకపోవడంతో తర్వాత ఆయన సొంత రాష్ట్రం కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ప్రధాని పదవిలో దాదాపు 11నెలలు కొనసాగిన దేవెగౌడ తర్వాత ఆయన పార్టీకే చెందిన విదేశాంగ మంత్రి ఇందర్ కుమార్ గుజ్రాల్ 1997ఏప్రిల్ 21న ప్రధానమంత్రి అయ్యారు. అప్పటికే బిహార్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న గుజ్రాల్ జీ 11నెలలు పదవిలో కొనసాగారు. గుజ్రాల్ తర్వాత 2004మే నెల 22న ప్రధానిగా ప్రమాణం చేసేనాటికి డాక్టర్ మన్మోహన్ సింగ్ రాజ్యసభ ఎంపీగానే పదేళ్ళు ప్రధాని పదవిలో కొనసాగారు. ఇలా రాజ్యసభ భారతదేశానికి నలుగురు ప్రధానులను అందించింది.

## పరిశ్రమల స్థాపనకు 21 రోజుల్లోనే భూ కేటాయింపులు

5వ పేజీ తరువాయి

సంబంధించి నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ ఉపాధి కల్పనపై తనకున్న నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చాటుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పారిశ్రామిక విధానాన్ని రా ష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ సోమవారం విశాఖలో ఆవిష్కరించారు. అలాగే పరిశ్రమల అనుమతులకు సంబంధించిన వైయస్సార్ ఏపీ 1 యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన రంగాలకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో పెద్దపీట వేసిందని అన్నారు. అంతేకాకుండా పరిశ్రమల స్థాపనకు అవసరమైన 96 క్లియరెన్స్‌లను కేవలం 21రోజుల్లోనే మంజూరు చేసేందుకు వైయస్సార్ ఏపీ 1 అనే కొత్త యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని చెప్పారు. విశాఖ కేంద్రంగా వైఎస్సార్ ఏపీ 1 సెంటర్‌ని అందుబాటులో తీసుకురానున్నామని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో జిల్లా పరిశ్రమల కేంద్రాలలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి అమర్నాధ్ వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి కనబరిచే వారికి 21 రోజుల్లోనే భూ కేటాయింపులు చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధి అన్ని జిల్లాలకు విస్తరించనున్నామని చెప్పారు. పారిశ్రామిక రంగంలో బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ఉమెన్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నామని మంత్రి వివరించారు. ఇటీవల జరిగిన గ్లోబల ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 14 సెక్టార్లను పరిగణలోకి తీసుకున్నామని ఆయా సెక్టర్లులో పెట్టుబడులు రాబట్టనున్నామని మంత్రి అమర్నాధ్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ డివైసెస్ తయారీ గ్రీన్ హైడ్రోజన్ రెన్యువబుల్ ఎనర్జీ రంగాలలో పెద్దఎత్తున పెట్టుబడులు రానున్నాయని ఆయన చెప్పారు. అదేవిధంగా డిఫెన్స్ ఎరోస్పేస్ రంగాలలో 15వందల కోట్ల రూపాయల జాయింట్ వెంచర్ ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్లో పాల్గొన్న దేశ విదేశాలకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారు అంటే.. రాష్ట్రంలోన సుస్థిర ప్రభుత్వం సంస్కరణలతో కూడిన పారిశ్రామిక విధానమే కారణమని ఆయన అన్నారు నూతన పారిశ్రామిక విధానంలో ఇటు ప్రభుత్వానికి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి నూతన పారిశ్రామిక విధానం అద్దం పడుతుందని వివరించారు. ఉపాధి కల్పనకు పెద్దపీట వేశామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని 947కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నమని తీరం వెంబడి పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీటిని ఆనుకుని సుమారు 48వేల ఎకరాలలో పోర్టు ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. రోడ్డు రవాణా వాడకాన్ని తగ్గించి జల రవాణాను ప్రోత్సహించనున్నామని ఆయన చెప్పారు. ఇదిలా వుండగా పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు అమర్నాథ్ తెలియజేశారు. ఇప్పటికే శ్రీ సిటీ ఇండస్ట్రియల్ పార్క్ ప్రపంచానికి ఒక ఉదాహరణగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే ప్రైవేట్ ఎం ఎస్ ఎం ఈ పార్కులను అభివృద్ధి చేయనున్నామని కూడా మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆశ్చర్యపోయే విధంగా మన రాష్ట్రంలో సరికొత్త ప్రొడక్షను తీసకురానున్నామని ఆయన చెప్పారు.ఐటీ రంగంలో మాదిరిగా వాక్ టు వర్క్ కన్సెప్ట్ ని మిగిలిన పరిశ్రమలకు తీసుకురానున్నామని ఆయన చెప్పారు. ఇన్నోవేషన్ రంగాన్ని ప్రోత్సహించేందుకు విశాఖలో ఐ స్పేస్ పేరుతో ఐకానిక్ టవర్ను నిర్మించనున్నామని తెలియజేశారు. కాగా రాష్ట్రంలోని వేర్ హౌసింగ్ కు పరిశ్రమల హోదా కల్పిస్తూ నూతన పారిశ్రామిక విధానంలో దానిని పొందు పరిచామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో లో కాస్ట్ లో రిస్క్ బిజినెస్ ప్రధానంగా పాలసీని తీసుకువస్తున్నామని అమర్నాధ్ వివరించారు. ఈ పారిశ్రామిక విధానాన్ని సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్లోనే ఎందుకు ఏర్పాటు చేయాలి?ఇక్కడ ప్రత్యేకతలు ఏమిటి? తదితర అంశాలు పారిశ్రామికవేత్తలకు తెలిసే విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రుపొందించామని పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ అన్నారు. ఏపీ పారిశ్రామిక విధానం, ఈ రంగంలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు బాగున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని పారిశ్రామిక విధానంపై ఆరా తీసిన తర్వాతే పారిశ్రామికవేత్తలు 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏ దేశాలకు ఏఏ వస్తువులు అవసరమవుతాయి అన్న సమాచారాన్ని సేకరించి అందుకు తగ్గట్టు ఉత్పత్తులను తయారు చేయాలని పారిశ్రామికవేత్తలకు ఆయన సూచించారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజనా మాట్లాడుతూ ప్లగ్ అండ్ ప్లే ఫెసిలిటీని కొత్త ఇండస్ట్రియల్ పాలసీ ఆపరేషన్ గైడ్‌లో లైన్లలో లో పొందుపరిచామని చెప్పారు. నూతన పారిశ్రామిక విధానంలో పోర్టు ఆధారిత పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ సలహాదారు శ్రీధర్ శ్రావణి షిప్పింగ్ అధినేత సాంబశివరావు, ఏపీ ఐడిసి చైర్పర్సన్ బండి పుణ్యశీల, సిఐఐ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ ఫలాలు మీ గడప గడపకు...

5వ పేజీ తరువాయి

56వ వార్డు వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు సర్వసిద్ధ సాయిలత మార్కెట్ కమిటీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల నరసింహారావు, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుక్కా వరలక్ష్మి, సచివాలయం క్లస్టర్ కన్వీనర్ పల్ల ఎర్నికుమార్ ఇతర వైఎస్సార్సీపీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, ఆర్ పిలు, వాలంటీర్లు యువత మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

5వ పేజీ తరువాయి

విజయం ఎమ్మెల్యేతో ఎన్నుకోబడిన ఎమ్మెల్సీ విజయం చూస్తే అర్థం అవుతుంది. ప్రజలు ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుంది. వైఎస్సాఆర్ పార్టీ పతనం, టిడిపి పార్టీకి ఆరంభం అన్నారు. 2019 ఎలక్షన్‌లో వైఎస్సాఆర్ పార్టీకి 50 శాతం ఓట్లు వస్తే, ఇప్పుడు 29శాతంకి పడిపోయింది. ఇటివలే రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ ఎక్కువ అవుతుంది. దీని పై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి ఆరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ పి.వి.నరసింహం, బల్ల శ్రీను, శేనపతిశంకరరావు, 98వ వార్డు టిడిపి అధ్యక్షులు పంచదర్లా శ్రీనివాసు, పట్నాల బుజ్జి తదితరలు పాల్గొన్నారు.

## సంఘాలు భలోపేతంకే.. వైఎస్అర్ ఆసరా

గొలుగొండ మార్చి 27, ప్రభాతవార్త



డ్వాక్రా సంఘాలు ఆర్థిక పురోగతి సాదించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి వైఎస్అర్ అసరా ద్వారా రుణమాఫీ అందిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. మండల కేంద్రంలో డ్వాక్రా సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన భహిరంగ సమావేశంలో మూడోవిడత వైఎస్అర్ అసరా నిదులు చెక్కును సంఘాలకు అందజేసారు. అనంతరం మాట్లాడుతూ నాడు ఇచ్చిన మాటకు నేడు అందిస్తున్న మూడోకానుక అన్నారు. నాల్గు విడతల్లో రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి డ్వాక్రా సంఘంగాకు మాట ఇచ్చారని గుర్త చేశారు. అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మెహనరెడ్డికు దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలా దోచుకోవడం కాదని ఏన్నో సంక్షమ పథకాలు అర్హులైన ప్రతీఒక్కరి బ్యాంకు ఖాతాల్లోకి వచ్చి చేరుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. అప్పటిలో దోచుకోవడం దాచుకోవడమే కాకుండా తమ నాయుకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటూ వచ్చేవారని నుడు అదుకు బిన్నంగా జగనన్న పాలన కొనసాగుతుంద్నారు. మండలానికి 7కోట్ల 18 లక్షలు డ్వాక్రా రణమాపీగా అందుతుదన్నారు. కార్యక్రమంలో ఎఎంపి చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి,జిల్లా ఎస్‌సి సెల్ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత,వైస్ ఎంపిపి సుర్ల అదినారామణ,గొలగొండ సర్పంచ్ కాసిపల్లి అప్పారావు, ఎంపిటీసి చేపల,సచివాలయాల కన్వీనర్ పాణిశాంతారాం, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ బొందల రాజు,సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనివాసరావు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు తాహాశీల్ధార్ జి అనందరావు,ఎపిఎం మంగ,పలువురు సర్పంచ్‌లు,అధికారులు, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## జగన్ ఇంటికి సాగనంపుదాం-'ఇదేమి ఖర్మ'లో మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

కొయ్యూరు, మార్చి 27, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎంజగన్ నేతృత్వంలోని వైసిపి అధికారంలోనికి వచ్చిన నాలుగేళ్లలో నిత్యావసరసరుకుల ధరలు ఆకాశానికిచేరుకోగా, నిరుపేదల బతుకులుమాత్రం అధోపాతానికి వెళ్లిపోయయని పాడేరుమాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి దుయ్యబట్టారు. సోమవారం మండలంలోని కినపర్తి, పెదమాకవరం పంచాయితీల్లో టిడిపినేతలు 'ఇందేమిఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ-ఎస్టీ,ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారిమళ్లించడంతోపాటు, 50లక్షలజనాభాగల బోయవాల్మీకి కులస్థులను ఎస్టీజాబితాలో చేర్చేందుకు తీర్మానంచేయడం' ఇవే గిరిజనులకు జగన్‌చేసిన మేలు అంటూ వ్యంగాస్త్రం సంధించారు. నియోజకవర్గంలో వైసిపిని రెండుదఫాలు అదరించిన గిరిజనులకు సిఎంజగన్ చేస్తున్న మేలు ఇదా?అని ప్రశ్నించారు. నాలుగేళ్లుగా డిఎస్సీలేదని, జీఓనెం.3పై ప్రభుత్వం పోరాడిందేలేదన్నారు. వైసిపిప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి ప్రజలు నిశ్చయించుకున్నారన్నారు. అటుపై బోయవాల్మీకి కులాలను ఎస్టీజాబితాలో చేర్చడాన్ని నిరశిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, నేతలు కొర్రురామమూర్తి, సాంబశివరావు, ఎల్.శంకర్రావు, మాజీఎంపిటిసి బి.శివరామరాజు, ఉల్లివెంకటేశ్వర్లు, పొటుకూరిసన్యాసిరావు తదితరనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరబూసిన కాఫీ పూత సువాసనలు వెదజల్లుతున్న కాఫీ తోటలు

గూడెంకొత్తవీధి మార్చి 27 ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో రైతులకు ఆదాయ వనరులుగా మారిన కాఫీ తోటలు వర్షాలు సక్రమంగా పడుతుండటంతో కాఫీ తోటల్లో పూత విరబూసి కాఫీ తోటలు సువాసన వెదజల్లుతున్నాయి. ఈ ఏడాది కాఫీ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడంతో ప్రజలు కాస్త సంతోషంగా ఉన్నమాట వాస్తవమే. ఈ ఏడాది వసంతకాలంలో కాఫీ మొక్కల్లో పూత విరబూయడంతో రైతులు ఆనందిస్తున్నారు. కాఫీ తోటల వెంబడి రహదారి వెంట వెళుతూ ఉంటే కాఫీ తోటల నుండి చక్కని సువాసనలు వెదజల్లుతూ ఉన్నాయి. ఈ వసంత కాలంలో మొదటి వారంలోనే కాఫీ తోటలు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. తోటలు ఎంతో అందంగా ఆహ్లాదకరంగా కనిపిస్తూన్నాయి.

## గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

### 104 అంబులెన్స్‌లను ప్రారంభించిన బూడి

మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్య సేవలకు వైఎస్సార్ హయంలో ఉన్న వైభవం తిరిగి తీసుకుని వచ్చే దిశగా సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు, గత ప్రభుత్వం విస్మరించిన వైద్య సేవలను వైసిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గతం కన్నా ఎక్కువ అంబులెన్స్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. సోమవారం అయినా తారువా క్యాంపు కార్యాలయంలో మాడుగుల నియోజవర్గం చెందిన 104 అంబులెన్స్‌లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్దిష్ట సమయంలో మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి అన్నారు. మాడుగుల, కోటపాడు, దేవరాపల్లి మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించిన అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించిన ఆయన వైద్య ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి కీలపర్తి భాస్కరరావు, కోటపాడు జెడ్పీటీసి అనురాధ, వైద్యాధికారి సుబ్రమణ్యం, ఎంపీహెచ్‌ఈఓ రాజశేఖర్, టిఎస్‌ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ లైన్‌మాన్

మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

వ్యవసాయ మోటార్ కనెక్షన్ కోసం ఒక రైతు నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు విద్యుత్ లైన్‌మెన్ పట్టుబడ్డాడు. మాడుగుల మండలం ఘాట్‌రోడ్ జంక్షన్‌లో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మాడుగుల మండలం కేజే పురం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లైన్‌మేన్‌గా పనిచేస్తున్న వి రమేష్ తన పరిధిలో గల రైతు గుమ్మడి కొండలరావు కేజపురం దగ్గర ఎరుకువాడ గ్రామంలో తన భార్య పేరు మీద ఉన్న 91 సెంట్ల వ్యవసాయ భూమిలో మోటార్ కనెక్షన్ వేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అందుకు 15 వేల రూపాయలు ఇవ్వాలని సదరు లైన్‌మేన్ డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేని రైతు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14400కి ఫిర్యాదు చేయడంతో పాటు, విశాఖలోగల ఏసీబీ అదనపు ఎస్పీనీ కలిసి సంప్రదించాడు. దీంతో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మాడుగుల జంక్షన్‌లో గల జ్యూస్ షాప్ వద్ద రైతు నుంచి లైన్‌మేన్ రమేష్ లంచం డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని నగదు స్వాధీన పరుచుకుని అదుపులో తీసుకొని ఏసీబీ స్పెషల్ కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఏసీబి అధికారులు మాట్లాడుతూ అధికారులు కానీ ప్రభుత్వ ఉద్యోగులు గాని ఎవరైనా ప్రజలను లంచం పేరుతో వేధించి పనులు చేయకపోతే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14,400కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి అమర్నాథ్‌తో కొరియా ప్రతినిధుల బృందం భేటీ

### ఇరుదేశాల పరస్పర వాణిజ్య సహకారాలపై చర్చ -ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు గమ్యస్థానమని ప్రశంస

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నేతృత్వంలో కొరియా అధికారులు ప్రతినిధి బృందం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను సోమవారం సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. విశాఖపట్నంలో ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్స్, ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటులో ఏ విధంగా సహకారాన్ని అందిస్తారన్న అంశంపై చర్చించామని మంత్రి అమర్నాథ్ ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలనుకున్న వారు ముందుగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటారని, పారిశ్రామికవేత్తలను ఆకర్షించే విధంగా ఉన్న రాష్ట్ర పారిశ్రామిక విధానం ఇందుకు కారణం అని కొరియా ప్రతినిధులు పేర్కొన్నట్లు అమర్నాథ్ చెప్పారు. ఇదిలా ఉండగా వర్తక వాణిజరంగంలో ఆంధ్రప్రదేశ్ సౌత్ ఏషియాకు ముఖద్వారంగా నిలిచిందని మంత్రి అమర్నాథ్ కొరియా బృందానికి వివరించారు. ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలు మరింత బలపడాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుజన తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక బస్ షెల్టర్ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక ఏయూ అవుట్ గేటు వద్ద సుమారు 19 లక్షలు వ్యయంతో అత్యాధునిక హక్కులతో గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ నిర్మించిన బస్సుషెల్టర్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, నగర మేయర్ హరి వెంకట కుమారి తదితరులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జి-20 సదస్సు నేపథ్యంలో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బీచ్ రోడ్‌లో 5 వ్యూ పాయింట్లను ఏర్పాటు చేసి పర్యాటకులను మరింతగా ఆకర్షించనున్నామని చెప్పారు. ఇటువంటి అత్యధిక బస్సు షెల్టర్లు నగరంలో పలు ప్రాంతాలలో నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఇటువంటి ఎక్కువ ఫ్రెండ్లీ బస్సు షెల్టర్లను మరిన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖ నగరానికి ఒక కొత్త లుక్ తీసుకొచ్చే విధంగా తీర్చిదిద్దబోతున్నామని చెప్పారు. విశాఖ ప్రజలకు 24 గంటలు అచ్చమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## కొప్పిశెట్టిని ఫోన్లో పరామర్శించిన గంటా శ్రీనివాసరావు

నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

గుండెకు సంబంధించిన చికిత్స చేసుకున్న టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌ను రాష్ట్ర మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఫోన్లో సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వెంకటేష్‌కు వైద్య సేవలు అందించిన అపోలో వైద్యులతో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు.

## ఘనంగా సీతారాముల పెళ్లిరాట కార్యక్రమం

పరవాడ, మార్చి 27, ప్రభాతవార్త



సీతారాముల వారి కళ్యాణంకు ఏర్పాటు పూర్తి చేసామని సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు తెలిపారు. స్థానిక రామాలయంలో సోమవారం సీతారాముల కళ్యాణం కోసం పెళ్లిరాట కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులుతో సర్పంచ్ అప్పలనాయుడు దంపతులు పాల్గొన్నారు. ఈనెల 30వ తేదిన సీతారాముల వారి కళ్యాణం కోసం భారీగా ఏర్పాట్లు చేసామని వీటిలో భాగంగా శ్రీరామనవమి రోజున ఉదయం సీతారాముల కళ్యాణం నిర్వహించి అనంతరం ఆలయం వద్ద భారీ అన్నధాన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. సాయింత్రం సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించనున్నామని తెలిపారు. రాత్రికి సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసామని అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పరవాడ ఎంపిటిసి2 పైల శ్రీనువాసరావు,మాజి సర్పంచ్ చుక్కరామునాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, మాజి ఉపసర్పంచ్ వార్డు మెంబర్ పోతల అప్పలనాయుడు, గ్రామ పెద్దలు పైల పోతినాయుడు,రెడ్డి శ్రీనువాసరావు,పైల అప్పలనాయుడు,వార్డు మెంబర్లు గండి ఈశ్వరరావు, పైల హరీష్, సిరపురపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఔన్నత్యంను దెబ్బతీస్తున్న వైసిపి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, మార్చి 27,ప్రభాతవార్త

వైసిపి పాలనలో శ్రీవెంకటేశ్వరసా ్వమి కొలువై ఉన్న తిరుమలతిరుపతి దేవస్థానం పవిత్రతను వైసిపి ప్రభుత్వం మంట గెలిసిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్దనాగజగదీశ్వరరావు తిరుమల తిరుమతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డిపై విరుచుకుపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలు నుండి తిరుమలలో అనేకమైన అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని ముందుగా అన్యమత ప్రచారాలకు అవకాశం ఇవ్వడం మద్యం మాంసం గంజాయి వంటి పదార్థాలను అనుమతించడం పర్యవేక్షణ లేకపోవడంతో ఇటువంటి దోపిడీదారులకు తిరుల అడ్డగా మారడం శ్రీవెంకటేవ్వరస్వామ భకుతలను అచంచల విశ్వాసంతో ఉన్న ప్రజలను నమ్మకం పోయే విధంగా వైసిపి పాలన తీసుకువచ్చిందని తీవ్ర స్వరంతో నాగజగదాష్ మండిపడ్డారు. అలిపిరి వద్ద తిరుమలకు వెళ్ళే భక్తులపై అనేక ఆంక్షలతో గంటలతరబడి ఇంటిజెంట్ అధికారులు తనిఖీలు పేరుతో సామాన్య భక్తులు తనిఖీచేసి వాటర్ బాటిల్‌తోసమా క్షుణ్ణంగా పరిశీలన చేసి తిరుమలకు పంపిణ పోలీసులకు గంజాయి మాసం మద్యం కనిపించలేదా? అని బుద్దనాగజగదీష్ ప్రశ్నించారు. ఒక రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయ ప్రాంతాల్లో ఉద్యోగం లేక నిరుద్యోగ యువత అడ్డదారులు తొక్కుతూ ఆర్థిక వనరులకోసం గంజాయి మాదకద్రవ్యాలను సప్లై ఏజెంట్‌గా మారుతున్నారని వార ఉబలహీనతలనున వైసిపి నాయకులు బడా నాయకులు ఇటువంటి వారిని మధ్యవర్తులుగా పెట్టుకుని వ్యాపారాలు కొనసాగించి రాష్ట్రం పరువుతీస్తున్నారని డబ్బు సంపాదిస్తున్నారని పోలసలకు పట్టుబడితే యువత బలైపోత్నూరని నాగజగదీష్ ఆవేదనను వ్యక్తం చేసారు. భగవంతుని దగ్గర ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదని ప్రత్యేక వ్యవస్థఏర్పాటు చేయడంతోపాటు తిరుమల తిరుపతి దేవస్థాన అధికారుల నిర్లక్ష్య దోరణి వదిలిపెట్టి దేవస్థాన ప్రతిష్టను దెబ్బతీయకుండా గంజాయిని అరికట్టేందుకు ప్రటిష్టవ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతిష్టను నిఘా ఏర్పాటుచేయాలని తిరుమలతిరుపతి దేవస్థానాన్ని చైర్మన్‌ను నాగజగదీష్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ లోవకృష్ణ, కోట్ని, రామకృష్ణ దొర పాల్గొన్నారు.

## సీతంలో నూతన డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



మాధవధార, మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక గాజులరేగల పరిధిలో గల సీతం కళాశాలలో నూతన డిజిటల్ లైబ్రరీ బ్లాకును మాజీ పార్లమెంట్ సభ్యురాలు, సత్యా విద్యా సంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్, డా.బొత్స ఝాన్సీలక్ష్మి ప్రారంభించారు. రూ.72 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ డిజిటల్ లైబ్రరీలో కంప్యూటర్లకు అంతర్జాల సదుపాయంతో పాటు సెంట్రలైజ్ ఏసి సదుపాయం కల్పిస్తూ, విద్యార్థులకు వివిధ కోర్సులకు సంబంధించిన ఐఈఈఈ, స్ప్రింగర్ కు చెందిన ఈ-పుస్తకాలు, ఈ-జర్నల్స్, ఎన్ పిటిఇఎల్ కు చెందిన దృశ్య, శ్రవణ ప్రసంగాలు అన్ని అందుబాటులో ఉంటాయన్నారు. డా.బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ వివిధ పార్యాంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ సందేశాలను వింటూ ఆయా సబ్జెక్టులపై పట్టు సాధిస్తూ తద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవాలని చెప్పారు. సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి భూషణ్ రావు మాట్లాడుతూ డిజిటలైజేషన్ దృష్ట్యా కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుంటూ విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని అందరూ సక్రమంగా ఉపయోగించుకుంటూ కళాశాలలో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ లైబ్రరీ బ్లాక్ ను ఏర్పాటు చేసినందుకు సత్యా విద్యాసంస్థల చైర్మన్ బొత్స సత్య నారాయణకి, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మికి, డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్ రావు కి కళాశాల లైబ్రేరియన్ డా.లెంక సత్యవతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి : మాజీ మంత్రి కిడారి

హుకుంపేట, మార్చి 27 ప్రభాతవార్త



ఆదివాసి హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అరకు నియోజక వర్గ ఇన్ఛార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. సోమవారం హుకుంపేట మండలం ప్రధాన కార్యదర్శి సరగం సూర్యకాంత సర్పంచ్ తమర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో అండిబ, బంగారు బుడ్డి గ్రామాలలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసి హక్కులను భంగం కలిగించే విధంగా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీర్మానం చేయడం ఆదివాసి హక్కులను హరించే విధంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం వారి హక్కులను హరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. శాసనసభ జరిగే సమయంలో గిరిజన ఎమ్మెల్యేలు ఉండి కూడా అభ్యంతరం చెప్పకపోవడం చాలా సిగ్గుచేటు అన్నారు. తక్షణమే ఈ తీర్మానం వెనక్కి ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొమ్మరుమ్మ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర్ సుబ్బారావు బాకూర్ సర్పంచ్ వెంకటరమణ కృష్ణారావు బొంజుగ్గువలస వైఎస్ సర్పంచులు రాజారావు భీమ రాజు మాజీ సర్పంచ్ వాసుదేవ్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి శ్రీ భీమలింగేశ్వర స్వామి వార్షికోత్సవాలు

హుకుంపేట, మార్చి 27 ప్రభాతవార్త



హుకుంపేట మండలం తడిగిరి పంచాయితీ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామి వార్షికోత్సవాలు ఏప్రిల్ 8,9,10 తేదీలలో ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు లగే చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎనిమిదో తేదీ మధ్యాహ్నం గ్రామ దేవతకు సంకుదేవునికి మొదటి పూజలు నిర్వహించి తొమ్మిదవ తేదీ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అలాగే 10న మధ్యాహ్నం గిరిజన సాంస్కృతి కార్యక్రమాలతో పాటు అన్న సమారాధన కార్యక్రమాలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పాడేరు అరకు ఎమ్మెల్యేలతోపాటు అనేకమంది ప్రముఖులు స్వామీజీలు పాల్గొంటారని కావున ఈ కార్యక్రమానికి మండల ప్రజలందరూ పాల్గొనాలని వారు కోరారు.

### రాష్ట్ర మన్యం బంద్కు అనుమతులు ఇవ్వాలంటూ

## కలెక్టర్ జిల్లా ఎస్పీలకు జేఏసి, ఉద్యోగులు సంఘం వినతి



పాడేరు, మార్చి 27, ప్రభాతవార్త

బోయవాల్మీకి, బెంతుఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర అసెంబ్లీలో మార్చి 24 తారీకున చేసిందని ఈ తీర్మానం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి మీద కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీకి పంపించడం జరిగిందని జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖ్య శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం పేర్కొన్నారు. ప్రభుత్వం ఇతర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఉద్దేశించినటువంటి జీవోను శామ్యూల్ ఆనంద్ కమిటీని నియమిస్తూ వాటిని వెంటనే తీసుకొని అశాస్త్రీయమైన పద్ధతిలో దొడ్డిదారిన అసెంబ్లీలో తీర్మానం చేశారని వారు ఆరోపించారు. ఆదివాసులకు ప్రత్యేక ప్రభుత్వ చెప్పుకోలే పాడిందని ఈ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మన్యం ప్రాంతాలన్నీ ఉద్యమాల బాట పట్టాయన్నారు. ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 31 శుక్రవారం జరుప తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ కు అనుమతి కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని జేసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి, సింహాచలం తెలిపారు. బంద్ కు అనుమతుల నిమిత్తం ప్రతి మండల తహశీల్దార్లకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి అనుమతిస్తూ హింసకు తావు లేకుండా చేసుకోవాలని సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి జేసీ ముఖ్య నాయకులు ఆ బోయపల్లి సింహాచలం వినుమలు ప్రసాదరావు, వంపురు గంగులయ్య, కూడా కృష్ణారావు, బొర్రా నాగరాజు, గురుస్వామి, గంగరాజు జీవీఎయ నాయకులు బూడిదే సుమన్ అంగన్వ ఆనంద్ అనిల్ బి.ఎస్ పి.సోమన్, జేఏసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వినియోగంతో పోషకాహారం: ఐసిడిఎస్ ఆర్.జె.డి.చిన్మయిదేవి

పాడేరు, మార్చి 27, ప్రభాతవార్త



చిరుధాన్యాల వినియోగంతో పోషకాహారం లభిస్తుందని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు చిన్మయీదేవి అన్నారు. సోమవారం స్థానిక సిడి పిఒ కార్యాలయంలో జిల్లాలోని సిడిపిఒలతో స్ఫూర్తిగా వృద్ధి లక్ష్యాల అమలు, అంగన్వాడీ సేవలు, బాలింతలు, గర్భవతులు, చిన్నారుల పోషకాహారం పంపిణీపై సమీక్షించారు. సున్నీ రావిపుర్తి లక్ష్యాల సాధనపై సిడిపిఒలు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భవతులకు, చిన్నారులకు సరఫరా చేస్తున్న పోషకాహారాలను సక్రమంగా సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. స్థానికంగా అందుబాటులో ఉన్నట్లు, కూరగాయలు వినియోగించేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోషకాహారాలను సక్రమంగా లబ్ధిదారులు వినియోగించుకోవాలని చెప్పారు. చిరుధాన్యాలలో ఉన్న పోషక విలువలను వివరించాలని అన్నారు. సిడిపిఒ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఎదుగుదల లోపం, బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాలు, గుడ్లు సక్రమంగా వినియోగించాలని పేర్కొన్నారు. ప్రతీ రోజు ఆకుకూరలు, పప్పు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం చింతపల్లి, పాడేరు బాల సదనం నిర్వహణపై సమీక్షించారు. తల్లులు, చంటి పిల్లలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్ఓపి సూర్య లక్ష్మి, పాడేరు సిడిపిఒ ఝాన్సీ లక్ష్మి, 19 ప్రాజెక్టుల సిడిపిఒలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి బాధిత కుటుంబానికి పిఎం జేజెవై బీమా పథకం కింద

## రూ.2 లక్షల చెక్ అందజేసిన ఏపీజీవీబీ అధికారులు



అరకులోయ, మార్చి 27 ప్రభాతవార్త

అరకులోయ మండలంలో బస్కి పంచాయితీ రంగిని గుడ గ్రామానికి చెందిన సమర్ది సుశీలకు సోమవారం అరకులోయ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వినోద్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, క్యాషియర్ సతీష్, మురళీమోహన్ రెండు లక్షల రూపాయల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వినోద్ విలేకరులతో మాట్లాడుతూ తమ ఖాతాదారునైన సమర్ది ధనుర్జయ దురదృష్టవశాత్తు ఏదైతే క్రితం అనారోగ్యంతో మృతి చెందారన్నారు. అయితే అతని ఖాతా ప్రారంభంలో పీఎం జీవన్ జ్యోతి బీమా నమోదు చేశామని, ఈ విషయం ఆయన కుటుంబ సభ్యులకు కూడా తెలియదని చెప్పారు. ధనుర్జయ ఖాతాకు పిఎం జెజెవై నమోదై ఉండడంతో కుటుంబ సభ్యులకు బ్యాంకు అధికారులు, బ్యాంకు వివో ప్రభుదాస్, వాలంటీర్ ఎస్.సుదేవ్ ద్వారా మృతుడి భార్య సమర్ది సుశీలకు పీఎం జేజెవై బీమ పథకం ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలియజేసి, చెక్కును అందజేసినట్లు తెలిపారు. కాగా అరకులోయ ఏపీజీవీబీ మేనేజర్ వినోద్, ఇతర సిబ్బంది పనితీరును గిరిజనులు ప్రశంసించారు. కాగా బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించకుండా విధి నిర్వహణలో తమ బాధ్యతగా భావించి ధనుర్జయ కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేయడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా కార్పెంటర్స్ డే



నర్సీపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెదబడ్డేపల్లిలో శ్రీ కామాక్షి వీరబ్రహ్మేంద్రస్వామి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్పెంటర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరం నుండి నర్సీపట్నం శ్రీకన్య కూడలి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఏడాది మార్చి 27న కార్పెంటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 27వ తేదీన కార్పెంటర్స్ డే సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. కార్పెంటర్స్ డే సందర్భంగా నిరుపేద కార్పెంటర్లకు నిత్యా వసరాలు పంపిణీ చేసి ఆదుకుంటున్నామన్నారు. కరోనా సమయం నుండి కార్పెంటర్ల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయని, కార్పెంటర్ల వృత్తిపై ఆధారపడేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. కార్పెంటర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి కార్పెంటర్లకు ఆర్థిక తోడ్పాటు అందించాలని వారు కోరారు. అన్ని చేతివృత్తుల వారికి అందిస్తున్నట్లుగానే కార్పెంటర్లను గుర్తించి ప్రభుత్వం ఏటా 10 వేలు అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాలూరి హనుమంత రావు సారధ్యంలో యూనియన్ మరింత బలోపేతం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు దిమిలి రాజేష్, ప్రధాన కార్యదర్శి గానుగుల బాబి, ఉపాధ్యక్షులు దిమిలి రమేష్, కోశాధికారి నరవ శ్రీను, కన్వీనర్ కోలంటి రాజు, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గానుగుల రమణ, బిడ్డేపల్లి కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు కోసూరి సూరిబాబు, నియోజకవర్గ కన్వీనర్ మారోజు దుర్గారావు, భారీ ఎత్తున కార్పెంటర్లు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారం : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, మార్చి 27 ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదుల సత్వర పరిష్కారంకు అధికారులు సహకరించాలని ఆర్డీవో హెచ్చి. జయరాం అధికార్లకు సూచించారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులపై అధికారులు అప్రమత్తంగా ఉండి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ ఎమర్జెన్సీ యాక్టును తక్షణమే విరమించుకోవాలి

### నర్సీపట్నంలో వైద్యులు నల్లబ్యాడ్జీలతో నిరసన



నర్సీపట్నం, మార్చి 27 ప్రభాతవార్త

రాజస్థాన్ ప్రభుత్వం తీసుకువచ్చిన మెడికల్ ఎమర్జెన్సీ యాక్టు తక్షణమే విరమించుకోవాలంటూ ఐఎంఏ డాక్టర్స్ బిల్డింగ్ వద్ద నర్సీపట్నం ఇండియన్ మెడికల్ -అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పి.లక్ష్మీకాంత్, డాక్టర్ హనుతేజ మాట్లాడుతూ రాజస్థాన్ ప్రభుత్వం రైట్ టు హెల్త్ బిల్లును ప్రవేశపెట్టడం. జరిగిందన్నారు. దీని వల్ల ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ కేసులను ఉచితంగా వైద్యం చేయించాలని, వేరే చోటకి రిఫర్ చేయాల్సి వస్తే అంబులెన్స్ సౌకర్యం కల్పించాల్సి ఉంటుందన్నారు. రాజస్థాన్లోని ఐఎంఎ ఆధ్వర్యంలో ఈ బిల్లుకు నిరసనగా ఆందోళన చేస్తే అక్కడి ప్రభుత్వం వారిపై లాఠీచార్జ్ చేయడం వంటి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాజస్థాన్ వైద్యులకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందన్నారు. దేశంలో ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈ చర్యలను బ్లాక్ డేగా ప్రకటించడం జరిగిందన్నారు. తక్షణమే రాజస్థాన్ ప్రభుత్వం ఎమర్జెన్సీ యాక్టును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే పట్టించుకోవాలని లేకుంటే ఐఎంఎ ఆదేశాల మేరకు తగుపరి కార్యాచరణ ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఐఎంఎ మెంబర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ యక్కల రామకృష్ణ, డాక్టర్ అధికారి గోపాలరావు, డాక్టర్ మారుతి కృష్ణ, డాక్టర్ విజయ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో విజయం సాధించవచ్చు

అరకులోయ, మార్చి 27, ప్రభాతవార్త



ఆత్మవిశ్వాసంతోనే పరీక్షల్లో విజయం సాధ్యమవుతుందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిడి బాబు అన్నారు. సోమవారం అరకులోయ ఏపీఆర్ఎస్ బాలికల పాఠశాలలో స్థానిక పట్టాసి ఫౌండేషన్ వైస్ చైర్మన్ పట్టాసి దీనవల్లి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అవగాహన కార్యక్రమం జరిగింది. అలాగే పరీక్షలకు సంబంధించిన సామాగ్రిని స్థానిక సీఐ జీడిబాబు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం, ధైర్యం, సమయపాలన ఈ మూడింటిని ప్రతీ విద్యార్థిని నిత్య జీవితంలో అలవర్చుకొని, గొప్ప విజేతగా భవిష్యత్తులో స్థిరపడాలన్నారు. అరకు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్ రామకృష్ణ విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెలకువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికల ఎపిఆర్ ప్రిన్సిపల్ ధర్మ రాజు, పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి చలపతిరావు నారాయణ, జగ్జీవన్ రావ్, సునీల్ కుమార్ ఎం.సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న జరిగే ఛలో ఢిల్లీ విజయవంతం కోరుతూ గోడ పత్రిక విడుదల



అరకులోయ, మార్చి 27, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 5న జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, కనీస పింఛన్ వెయ్యి రూపాయలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలని, కనీసం మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని, కేరళ తరహా రైతు రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని, ఎరువుల సబ్సిడీని పెంచాలని డిమాండ్ చేశారు. 5న జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. సిఐటియు అరకువేలి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ప్రభుదాస్, జె భగత్ రామ్, నాయకులు రాజు, కొండలరావు, జోషి సుబ్బారావు, పాల్గొన్నారు.

## 31న జరిగే రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం కోరుతూ ప్రచారం

అరకులోయ, మార్చి 27, ప్రభాతవార్త



బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న జరగనున్న రాష్ట్ర మన్యం బంద్ను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం గిరిజన సంఘం విస్తృత ప్రచారం చేసింది. దీనిలో భాగంగా అరకులోయ టౌన్, డిగ్రీ కళాశాల రవ్వలగుడ, శరభగుడ, కంతబంసుగుడ, సి.కాలని, యండపల్లివలస ప్రాంతాల్లో గిరిజన సంఘం ఆటో ద్వారా ప్రచారం చేసింది. నాయకులు పాంగి రామన్న, తామల జోషి, బుజ్జిబాబు, కె.రామారావులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ లను తుంగలో తొక్కడానికి గతంలో టిడిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తే నేడు వైసీపీ ప్రభుత్వం చేసిందని చెప్పారు. ఏపీ మన్యం బంద్ను విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా అందరూ రావాల ని గిరిజన సంఘం పిలుపునిచ్చిందన్నారు. వివిధ పనుల మీద మండల కేంద్రానికి వచ్చే గిరిజనులు గమనించాలని కోరారు. ప్రచారంలో గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5 ఛలో ఢిల్లీ విజయవంతం చేయండి



మాడుగుల, మార్చి 27, ప్రభాతవార్త

మాడుగులలో సోమవారం జరిగిన వారపు సంతలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక పోరాటాలు ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పం చుతూ పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కె.భవాని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇ.నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్లో కేటాయిం పులను 30 వేల కోట్ల కోత పెట్టింది. దానితో సంవత్సరానికి 200 రోజులు పనికల్పన కనీస వేతనం రూ.600లు ఈ పథకాన్ని విస్తరించాలని కోరికలు అందని ద్రాక్షలా మారాయన్నారు. ఉపాధి హామీకి రాష్ట్ర వాటాగా కేటాయించాల్సిన 10 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేరే పథకాలకు దారి మళ్లించింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం తన రైతు వ్యతిరేక విధానాలతో రైతులను ఆత్మహత్యలకు పురిగోల్పుతుందన్నారు. రైతుల భూములను కార్పొరేట్ కంపెనీ లకు అప్పగించే నల్ల వ్యవసాయ చట్టాలను కార్మికవర్గ మద్ధతుతో రైతు సంఘాలు ఏడాదికి పైగా ఢిల్లీ సరిహద్దుల్లో గట్టిగా పోరాడి రద్దు చేయించుకున్నాయన్నారు. రైతులకు కనీస మద్దతు ధర విద్యుత్ సంస్కరణ బిల్లు 2022ని చట్టం చేసి స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలకు పూను కుందన్నారు. మూడున్నర లక్షల కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందని అన్నారు. సోమల విజయ్ మాదల బాలకృష్ణ, ఈశ్వరమ్మ, లక్ష్మి రమణ జి.వేణుగోపాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ గ్రామసభ నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

### రైతు భరోసాకు నోచుకోని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి : మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు



గూడెంకొత్తవీధి, మార్చి 27 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం గ్రామపంచాయితీ పరిధిలో అద్దరవీధి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు పీఎం కిషన్ గ్రామసభ నిర్వహిం చారు. ఈ గ్రామసభలో రైతులతో మాట్లాడుతూ పీఎం కిసాన్, రైతు భరోసా నగదు జమకాని రైతుల సమ స్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికి రైతు భరోసా, పిఎం కిసాన్ నగదు జమ అయ్యేలాగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. డాక్యుమెంట్ల లోటుపట్ల కారణంగా కొందరికి నగదు జమ కావడంలేదని వాటన్నింటినీ పరిశీలించి సరి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఎంపి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు నిద్ర పోతున్నారా

### గిరిజన ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే నోరు మెదపరేం? దేవరపల్లి సర్పంచ్ సిరిబాల చంటిబాబు

గూడెంకొత్తవీధి మార్చి 27 ప్రభాతవార్త

బెంతు ఒరియాలు బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేరుస్తూ శాసనసభలో తీర్మానం చేస్తుంటే మీరెందుకు మౌనంగా వున్నారని దేవరపల్లి సర్పంచ్ సిరిబల్ల చంటిబాబు ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రశ్నించారు. మీరు నిజమైన ఆదివాసులేనా అంటూ వ్యతిరేకించారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించించిన హక్కులను చట్టాలను ప్రభుత్వం భంగం కలిగిస్తుంటే ఆదివాసీ ఎంపీ ఎమ్మెల్యేలు మండల పంచాయితీ స్థాయి ప్రజా ప్రతినిధులు ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. 31న జరగబోవు ఆదివాసి ఉద్యమంలో ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని లేకుంటే పదవులకు రాజీనామాలు చేయాలని అన్నారు. లేదంటే గిరిజన ద్రోహులుగా ఎంపీ ఎమ్మెల్యేలు మిగిలిపోతారని హెచ్చరించారు. గిరిజన ప్రాంత నాయకులై కనీసం శాసనసభ తీర్మానాలను ఆపె ప్రయత్నం చేయకపోవడం బాధాకరమని అన్నారు.

## సీలేరు గ్రామపంచాయితీని సందర్శించిన జిల్లా పంచాయితీ శాఖ అధికారి

### విధి నిర్వహణలో జాప్యలు సహించాం: పంచాయితీ శాఖ అధికారి కొండలరావు

గూడెంకొత్తవీధి మార్చి 27 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం సీలేరు గ్రామపంచాయితీని జిల్లా పంచాయితీ శాఖ అధికారి కొండలరావు ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్తో సమావేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయితీలలో ఇంటి పన్ను వసూళ్లు సతశాతం చేయాలని అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ బయోమెట్రిక్ హాజరు తప్పక వేయాలని, అలాగే పాఠశాలల సందర్శన, బడి ఈడు పిల్లలందరూ పాఠశాలకు వెళ్లేలాగా వాటర్ ట్యాంకులలో 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయుటకు చొరవ చూపాలని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ తెలియజేసిన అన్ని రికార్డ్స్ గ్రామపంచాయితీ సిబ్బంది సచివాల సిబ్బంది నిర్వహణ చేయాలని తెలియజేశారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు త్వరలో అందుబాటులో తీసుకురావాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ వల్లి ప్రసాద్, ఎంపీటీసీ పీ సాంబమూర్తి, వార్డ్ మెంబర్స్, మాజీ ఎంపీటీసీ, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మార్గమధ్యంలో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

గూడెంకొత్తవీధి మార్చి 27 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామానికి చెందిన మువ్వల దీపాయి(19) పురిటి నొప్పులతో బాధపడుతుండగా స్థానికులు అంబులెన్స్కు సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న అంబులెన్సులో ప్రసవ వేదనతో బాధపడుతున్న ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు తీవ్రమవ్వడంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు వైద్య సిబ్బంది హరి తెలిపారు. చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## నిర్మాణాలలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీవో

గూడెంకొత్తవీధి మార్చి 27 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండల కేంద్రం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వ హించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్ ఆదేశాల మేరకు నాడు-నేడు బిల్లులు ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలని, పాఠశాల లో బాత్రూంల నిర్మాణం త్రాగునీటి సమస్యలలో ఎటువంటి అవకతవకలు జరిగిన చర్యలు చేపట్ట బడతాయని నాడు నేడులో పాఠశాల నిర్మాణాలకు ఎప్పటికప్పుడు ఫోటోలు అప్లోడ్ చేయాలని ఇంజ నీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశాలు ఇచ్చారు. నాణ్యత లోపం లేకుండా నిర్మాణాలు జరగాలని తెలిపారు ఏటిడబ్ల్యూఓ జయలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ రఘు, ఎంఈఓ చంద్రశేఖర్, పిఓపిఆర్డి పాపారావు, ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లో పాల్గొన్నారు.

## జడ్పీటిసి శిరసం సత్యవేణికి ఎమ్మెల్యే నాగులపల్లి అధ్యక్షుల పరామర్శ



దేవీపట్నం,మార్చి 27 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియో జకవర్గ దేవిపట్నం జడ్పీటిసి శిరసం సత్యవేణికి ఒంట్లో బాగోలేదని తెలిసి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే నాగులపల్లి అధ్యక్షులు తోట రాజేశ్వరరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం ఎంపీపీ, జడ్పీటిసి, మండల కన్వీనర్, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎఎంసీ వైస్ చైర్మన్, కో-ఆప్షన్ నెంబరు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### కనకమహాలక్ష్మి అమ్మవారి గుడికి

## శంకుస్థాపన చేసిన అనురాధ



మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

చీకటి మండలం పెద్దగోగాడ గ్రామంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి పునర్నిర్మాణనికి గ్రామస్తులతో కలసి జడ్పీటిసి అనురాధ సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో గ్రామస్తులంతా ఏకమై నిర్మాణానికి పూనుకోవడంపై అనురాధ హర్షం వ్యక్తం చేశారు. తమవంతుగా సహయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ధర్మశ్రీ



మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

చోడవరం గాంధీ గ్రామం దగ్గర జరుగుతున్న రోడ్డు పనులను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు చేశారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి రోడ్డు పనులు వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డుపనంలో ఎటువంటి నాణ్యత చూపించరాదని చెప్పారు.

## పెదగోగాడ పశు వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పశు వైద్యశాల సహాయ సంచాలకులు

మాడుగుల, మార్చి 27, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం పెదగోగాడ పశు వైద్యశాలను మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు, డా.వి.చిట్టినాయుడు సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పెదగోగాడ పశు వైద్యశాల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న గాలి కుంటు వ్యాధి టీకా కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 5750 పశువులకు ఈ టీకాలు అందించినట్లు పెదగోగాడ పశువైద్య అధికారి డా.కె.వి.ఎస్.రాఘవమ్మ తెలిపారు. అనంతరం జైతవరం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు.

## అంబులెన్సులను ప్రారంభించిన ధర్మశ్రీ

మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ చెప్పారు. సోమవారం చోడవరం పార్టీ కార్యాలయం వద్ద ఆయన రెండు 104 అంబులెన్సును జెండా ఊపి ప్రారంభించారు.ఆయనమాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వైద్యా ఆరోగ్యానికి పెద్దపెట్టవేశారని, 10వ రోజున ప్రభుత్వం నిర్లక్ష్యం చేయగా మరల తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రోగి ముంగిటికే వైద్యాన్ని తీసుకొచ్చే స్థాయికి చేరుకున్నామని ఇది హర్ష దాయమని చెప్పారు. ముఖ్యంగా అంబులెన్స్ సేవలో అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెబుతూ సంబంధిత సిబ్బంది అధికారులు రోగులకు సకాలంలో సేవలు అందించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. గర్గంలో వైజాగ్ గర్ల్లు 104 సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన విద్యాధికారిణి

మాడుగుల, మార్చి 27 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా విద్యాధికారిణిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం.వెంకట లక్ష్మమ్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని తారువలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్నా, జరగనున్న పరీక్షల ఏర్పాట్లపైన, పాఠశాలలో నూతనంగా అమలవుతున్న రాగిజావ పంపిణిపై ఆమెను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ప్రేమ్కుమార్, వైఎస్సార్సీపీకి జిల్లా టీచర్స్ పెడరేషన్ అధ్యక్ష్యులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు

## రాజస్థాన్ బయలుదేరిన రాష్ట్ర క్రీడాకారులు



విజయనగరంటౌన్, మార్చి27 (ప్రభాత వార్త) :
జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల జట్టు సోమవారం రాజస్థాన్ బయలుదేరినట్లు న్యూఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ సహాయ కార్యదర్శి సి.హెచ్.వేణు గోపాల్ తెలిపారు. ఈనెల 28 నుంచి 31వ తేదీ వరకు రాజస్థాన్‌లోని కోట యూనివర్సిటీలో జరగనున్న 38వ సబ్ జూనియర్, క్యాడేట్ బాల బాలికల జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 43 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ఉమ్మడి జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఇటీవల విశాఖపట్నం జిల్లా ఎలమంచిలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి ఈ పోటీలకు ఎంపికయ్యారు. జట్టులో 20 మంది బాలికలు మరో 23 మంది బాలురు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి భాస్కర్ జట్టుకు మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను న్యూఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుతరెడ్డి కోశాధికారి బి.అర్జునరావు, ఉపాధ్యక్షులు ములంపాక అచ్చంనాయుడు తదితరులు అభినందనలు తెలిపారు.

## పన్ను సొమ్ము శత శాతం వసూలు చేయాలి



– కమీషనర్ బాలాజీ ప్రసాద్

నెల్లిమర్ల, మార్చి 27 ప్రభాతవార్త :
నగర పంచాయతీ పరిధిలో ఇంటి పన్నులు, ఖాళీ స్థలాలపై పన్నులు, నీటిపై పన్ను మొత్తం మార్చి మాసాంతం నాటికి శత శాతం వసూలుచేయాలని నగరపంచాయతీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ ఆదేశించారు. తన కార్యాలయంలో సోమవారం వార్డు సచివాలయాల పరిపాలన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వార్డుల వారీగా ఇంత వరకు వసూలైన పన్ను సొమ్ము, శాతం వివరాలను తెలుసుకుని సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కమీషనర్ బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ గడువు సమీపిస్తున్న దృష్ట్యా పన్ను సొమ్ము వసూలుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరవు, రెవెన్యూ ఇనస్పెక్టర్ కోరాడ త్రినాధనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే



బొబ్బిలి, మార్చి 27 ప్రభాతవార్త :
మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు అన్నారు. సోమవారం మండలంలో ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో మెప్మా, వెలుగు సమాఖ్య ఆద్వర్యంలో 3వవిడత కింద 10,018 మంది సభ్యులకు 5,76,23,633 కోట్ల రూపాయుల చెక్కు విడుదల చేశారు. రూరల్‌లో 14,676 మంది సభ్యులకు 8,02,14,261 రూపాయులు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మన ముఖ్యమంత్రి 2019 సార్వత్రి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళల ఖాతాలకు జమ చేస్తామన్నారు. అప్పుడు 25,571 కోట్ల అప్పు ఉండేదని ప్రస్తుతం రెండో విడతలలో 19,178,17 కోట్లను పొదుపు సంఘాల ఖాతాలలో జమ చేసినట్లయింది. బొబ్బిలిలో మూడోవిడతల కింద 14కోట్ల 78 లక్షలు ఖాతాలకు జమ చేయగం జరిగిందని అన్నారు. నాల్గవవ విడత మీ ఖాతాలకు జమ అయిన తరువాత 2024 ఎన్నికలు జరుగుతాయని అన్నారు. మీరంతా మీకుటుంబాలు వైఎస్ జగన్‌మోహన రెడ్డి ప్రభుత్వంను గెలిపించి మళ్ళీ మన ముఖ్య మంత్రిగా చూడాలన్నారు. ఇంటి గోపాలరావు, శంబంగివేణుగోపాలనాయుడు , ఎంపిపి శంబంగి లక్ష్మి మాట్లాడుతూ మళ్ళీ మన ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పధకాలు వచ్చే విధంగా మన మందరం మన ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడును గెలిపించి అబివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, కమీషనర్ శ్రీనివాసరావు, ఎంపిపిడిఓ అల్లు భాస్కరరావు, ఎపిఎం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ వేలం పాట 40 లక్షల 20 వేలు



రామభద్రపురం, మార్చి 27 ప్రభాతవార్త :
గ్రామంలో అతిపెద్ద కూరగాయల మార్కెట్‌లో బహిరంగ వేలం పాట సోమవారం ప్రకటించారు. ఈ వేలం పాట డివిజనల్ పంచాయతీ అధికారి మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఇందుకు ఉత్సాహవంతులు పాల్గొన్నారు. ఈ వేలం పాట ప్రభుత్వ నియమ నిబందనలకు అనుగుణంగా జరిగినట్లు డిపిఒ చెప్పారు. ఈ వేలం పాటలో తూముల గోపాలకృష్ణ 40 లక్షల ఇరవై వేల రూపాయలకు పాట పాడి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ చింతల రామకృష్ణ, ఈఓ సుప్రియ, ఇఒపిఆర్‌డి వెంకటరమణ పాల్గొన్నారు.

## బట్టల షాపులో చోరికి పాల్పడిన నలుగురు అరెస్ట్

– విజయనగరం వన్‌టౌన్ సిఐ బి.వెంకటరావు



విజయనగరం క్రైం, మార్చి 27 ప్రభాతవార్త :
బాలాజీ మార్కెట్ షాపు నెంబరు 304 యజమాని అరుణ్ కుమార్ అగర్వాల్ మూసివేసి ఇంటికి వెళ్లి పోగా, గుర్తు తెలియని దొంగలు మారు తాళంతో షాపు షట్టరు తలుపు తీశారు. లోపలకు ప్రవేశించి దఫ దఫాలుగా సుమారు రూ.1.90 లక్షల విలువైన బట్టల తానులను దొంగిలించి పారిపోయినట్లుగా వన్‌టౌన్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగతనంకు పాల్పడిన వ్యక్తులుగా బొండపల్లి మండలం జియ్యన్నవలసకు చెందిన చుక్క, పడాల శంకర్, ఎర్ర శ్రీను, పట్నాల అప్పలనాయుడులను ఒకటో పట్టణ పోలీసులు గుర్తించి, వారి వద్ద నుండి రూ.75 వేలు నగదు, 10 నైటీ మూటలను రికవరీ చేసి, నిందితులు నలుగురిని రిమాండుకు తరలించినట్లుగా 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు. 1వ పట్టణ ఎస్ఐలు అశోక్ కుమార్, భాస్కరరావు, హెచ్‌సి అచ్చిరాజు, సిబ్బంది క్రియాశీలకంగా పని చేశారని సిఐ తెలిపారు.

## ఘనంగా కార్పెంటర్స్ డే వేడుకలు



గజపతినగరం, మార్చి 27 ప్రభాతవార్త :
గజపతినగరంలో కార్పెంటర్స్ డే వేడుకలను సోమవారం స్థానిక కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా స్థానిక తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఉచితంగా కార్పెంటర్స్ మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గార తౌడు, ఎంపీడీవో పప్పు సుదర్శనం, ఉప తహశీల్దార్ సత్యనారాయణ తమను కలిసి కార్పెంటర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి అండ్లూరి గణేష్, మండల అధ్యక్షులు కొమ్మాజు అప్పలాచారి, కోశాధికారి సింహాద్రి సన్యాసిరావు, సభ్యులు గౌరీ శంకరరావు, కడియాల కృష్ణ, తౌడు, పి.సన్యాసిరావు, పారాది సూరిబాబు, పారాది శ్రీను, వీరాచారి పాల్గొన్నారు.

## 104 వాహనాలను ప్రారంభించిన మంత్రి బొత్స



గరివిడి, మార్చి 27 ప్రభాతవార్త :
వైద్య రంగంలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. 104 మొబైల్ మెడికల్ క్లీనిక్‌లు జిల్లాకు కొత్తగా 20 మంజూరయ్యాయి. ఈ మొబైల్ క్లీనిక్‌ల్లో స్టెతస్‌స్కోప్, వేయింగ్ మిషన్స్, బిపి ఆపరేటరస్, నెబ్యులైజర్, హీమోగ్లోబిన్ మీటర్, అంబుబేగ్, అంబుబేగ్ పీడియాట్రిక్, టార్చ్ స్పాట్‌లైట్, గ్లుకోమీటర్, హైట్ మెజర్‌మెంట్ పరికరం, ఆప్తాల్మోస్కోప్, హైట్ మెజర్‌మెంట్ పరికరం, నీడిల్ డిస్ట్రాయర్, ఓటోస్కోప్, ఇసిజి మిషన్ తదితర వివిధ రకాల వైద్య పరికరాలు ఉన్నాయి. ఈ వాహనాలను గరివిడిలో తమ క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. అనంతరం తమకు కేటాయించిన మండలాలకు వాహనాలు తరలివెళ్లాయి. ఈ కార్యక్రమంలో జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసపూరిత మాటలు నమ్మొద్దు

– బాబు వస్తే జాబులు కాదు జబ్బులు – డిప్యూటీ సీఎం రాజన్న దొర



పాచిపెంట, మార్చి 27 ప్రభాతవార్త :
నారా చంద్రబాబునాయుడు మోసపూరిత ప్రచారాలను ఏ ఒక్కరూ నమ్మవద్దని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర మహిళలకు హితవు పలికారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడుకి మీరు ఓటు వేస్తే జాబ్ కాదు జబ్బులు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న ఆవరణలో వైయస్సార్ 3వ విడత ఆసరా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కులాలకు మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి, వారి అర్హతను బట్టి అనేక సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ప్రతిఒక్కరూ ముఖ్యమంత్రి జగనన్నను దీవించి ఆయనకు అండగా ఉండాలని మహిళా సంఘాల సభ్యులను అభ్యర్థించారు. మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్క,చెల్లెమ్మలకు మొత్తం ఆర్థిక సాయాన్ని జమ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల వైస్ ఎంపీపీ వన్ నారాయణమ్మ 2వ వైస్ ఎంపీపీ కోరుపిల్లి రవీంద్ర మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు జి.ముత్యాల నాయుడు ఎంపీపీ ప్రతినిధి వీరంనాయుడు ఎంపీడీవో లక్ష్మీకాంత్ జిల్లా వైయస్సార్ పార్టీ కార్యదర్శి డోల బాబ్జి మాజీ వైస్ ఎంపీపీ గౌరీశ్వరరావు పాచిపెట ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు, కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, నీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.వేణుగోపాలరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, వెలుగు పీడి కిరణ్‌కుమార్, స్థానిక ఎస్ఐ మామిడి వెంకటరమణ, వెలుగు ఏపిఎం సత్యనారాయణ, సీసీలు లక్ష్మణరావు, జగన్ తదితరులు మహిళా సంఘసభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ సేవలు మెరుగుపడాలి

– సచివాలయం ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్



వంగర, మార్చి 27 ప్రభాతవార్త :
సచివాలయాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. వంగర మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా అందుతున్న సేవలను పరిశీలించి, అసంతృప్తిని వ్యక్తం చేశారు. సేవల సంఖ్యను పెంచాలని సూచించారు. సచివాలయం, ఆర్బికే తదితర ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, కాలనీలో రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. గర్భిణీలు, పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించాలని, హీమోగ్లోబిన్ తక్కువ ఉన్నవారికి పోషకాహారం, అవసరమైన మందులను అందించాలని సూచించారు. ఆధార్ సేవలు, పంట రుణాలు, డ్రాపౌట్లు, పోషకాహార పంపిణీ, ప్రకృతి సేద్యం, ఇతర సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అన్ని గ్రామాల్లో చెత్తశుద్ధి కేంద్రాలను నిర్మించి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన విద్యార్థులకు, జాప్యం చేయకుండా వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని, నేల సారం కోసం నవరత్నాలను సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఐజాక్, ఎంపిడిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పురోహితపై ఐటీడీఏ పీవో సమీక్ష

ఏప్రిల్ 15లోగా నిర్మాణాలు పూర్తి చేయాలి – ఐటీడీఏ పిఓ విష్ణు చరణ్



మక్కువ, మార్చి 27 ప్రభాతవార్త :
జగనన్న కాలనీ ఆర్‌సి లెవెల్‌లో ఉన్న ఇల్లు నిర్మాణాన్ని ఏప్రిల్ 15 నాటికల్లా పూర్తి చేయాలని మండల హౌసింగ్ ఏఈ సింహాచలం, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఐటీడీఏ పిఓ విష్ణు చరణ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 58 గృహాలు ఆర్.సి లెవెల్లో ఉన్నాయని, 260 ఆర్ఎల్ లెవెల్‌లో ఉన్నాయని తెలిపారు. ఆర్ఎల్ లెవెల్‌లో ఉన్న గృహాలకు కొంత వెసులుబాటు ఇస్తున్నామని ఆర్‌సి లెవెల్‌లో ఉన్న గృహాలను పూర్తి చేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాలనీ నిర్మాణాలపై నిర్దిష్ట ఆదేశాలు జారీ చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సమావేశం నిర్వహించడం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించడం జరుగుతుందని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవకుమార్, తహసీల్దార్ సూర్యనారాయన సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నిర్వహిస్తే చర్యలు



శృంగవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త :
ఇసుక అక్రమ తవ్వకాలు రవాణా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనువాసరావు తెలిపారు. సోమవారం మండలంలోని వేములా పల్లి గోస్తనీ నదితీర ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తహశీల్దార్ శ్రీనువాసరావు ఆప్రాంతానికి చేరుకుని ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను నిరోదించేందుకు జేసీబి సహాయంతో నదీ తీర ప్రాంతంలో ట్రెంచ్ లను తవ్వించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఇకపై గట్టి నిఘా పెడతామని నాటుబళ్ళు కూడా ఇకపై ఇసుక అక్రమ రవాణా చేయడానికి అనుమతులు లేవని ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవింద్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పోలమాంబ అమ్మవారి మహాచండీ హోమం



మక్కువ, మార్చి 27 ప్రభాతవార్త:
పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆఖరి మంగళవారం అమ్మవారి వనం గుడి వద్ద మహాచండీ హోమం, మహా అన్నదానం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహక అధికారి వాకచర్ల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ మహా చండీ యాగంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొనున్నారని తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years
మంగళవారం, 28 మార్చి 2023

## పార్టీలకు అతీతంగా మహిళల అభివృద్ధి



– ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం, మార్చి 27 ప్రభాతవార్త :
పార్టీలకు అతీతంగా కులాలు, మతాలతో ఏమాత్రం సంబంధం లేకుండా మహిళ అయితే చాలు వారి అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని కురుపాం ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు సోమవారం ఆమె కురుపాం నియోజకవర్గంలో కురుపాం మండలంలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం ఏ రాష్ట్రం పనిచేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇది దేశంలోనే మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనత అని ఆమె పేర్కొన్నారు. కురుపాం నియోజకవర్గంలో 4127 మహిళ గ్రూపులు ఉండగా అందులో 47,753 మంది పేద మహిళలకు గాను మూడో విడతగా 21.02 కోట్ల రూపాయలు వైఎస్సార్ ఆసరాగా అందించడం జరిగిందని ఆమె వివరించారు. కురుపాం మండలంనకు సంబంధించి మూడవ విడతకు624 మహిళ సంఘాలలో ఉన్న 7264 మంది మహిళలకు 3.03 కోట్ల రూపాయలు మూడవ విడతగా అందించడం జరిగిందన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా స్వయం సహాయక సంఘాలు లో ఉన్న పేద మహిళలకు ఆర్థిక పురోగతికై ఈ ఆసరా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ గొర్లి సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు నిషార్, వైస్ ఎంపీపీ అన్నజీ, రంగారావు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికసంఖ్యలో మహిళలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు వైద్యాధికారులు బాధ్యతల స్వీకరణ





గజపతినగరం మార్చి 27 ప్రభాతవార్త :
మండలంలోని తూర్పు గ్రామాలకు 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందించేందుకు ఇద్దరు వైద్యాధికారులు సోమవారం బాధ్యతలు స్వీకరించినట్లు మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ పి.రమణ తెలిపారు. డాక్టర్ డి.సుష్మ, డాక్టర్ కె.పుష్పాంజలిలను ఈ మేరకు ప్రభుత్వం నియామకం చేసినట్లు చెప్పారు. మహాత్మా గాంధీ మెడికల్ కాలేజీ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి ఈ వైద్యులు వైద్య విద్యను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దీంతో మండలంలో అన్ని గ్రామాలకు 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల కొరత తీరినట్లేనని చెప్పారు.

## 3వ ఆసరా సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి



కొత్తవలస, మార్చి 27 ప్రభాతవార్త :
వైఎస్ఆర్ మూడవ ఆసరా సంబరాల్లో పాల్గొన్న శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, సోమవారం కొత్తవలస లలిత కన్వెన్షన్ హాల్ నిర్వహించిన వైయస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్.కోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్కా చెల్లెమ్మల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా మూడోవిడత నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కొత్తవలసలో గల మొత్తం 1602 స్వయం సహాయ సంఘాలకు రూ.8.87కోట్ల రూపాయలను మీ ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి వల్ల రెండు సంవత్సరాల పాటు రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అల్లకల్లోలంగా ఉన్నా కూడా ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్‌రెడ్డి ప్రతిఏడాది కూడా చెప్పిన సమయానికి తమ ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేయడం జరుగుతున్నదన్నారు. ఇదంతా జగనన్నకు అక్కా చెల్లెమ్మలైన మీద ఉన్నటువంటి అమితమైన ప్రేమ వల్లనే చేస్తున్నారన్నారు. మహిళలు ఎందులోనూ తీసిపోకూడదని వారు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. కాబట్టి వారికి మీ అండదండలు ఉండాలని రాబోయే 2024 ఎన్నికల్లో తమ అభిమానాన్ని ఓటు రూపంలో జగనన్న పై చూపాలని తెలిపారు. అక్కా చెల్లెమ్మలందరి తరపున జగన్మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు,ఎంపీపీ నీలంశెట్టీ గోపమ్మ , జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, జెసిఎస్ కన్వీనర్ బోంతల వెంకటరావు,వైస్ ఎంపీపీ కర్రీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలు



విజయనగరంటౌన్, మార్చి 27 (ప్రభాత వార్త) :
ప్రముఖ యువ నటుడు, మెగా పవర్ స్టార్, గ్లోబల్ స్టార్ రాంచరణ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీ పుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత, అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు), అంజనీ పుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం అధ్యక్షుడు కొయ్యాన లక్ష్మణ్ యాదవ్ నిర్వహించారు. ముందుగా రాంచరణ్ గోత్రనామాలతో కామాక్షినగర్‌లో శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు సర్వమత ప్రార్థనలు నిర్వహించి, కామాక్షి నగర్ రెండువ లైన్‌లో మొక్కలు నాటారు. అనంతరం కామాక్షినగర్‌లో ఉన్న శ్రీ ప్రసన్న స్కూల్లో పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిలుగా హాజరైన ప్రముఖ సంఘసేవకులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గురాన అయ్యలు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు కేక్ కట్ చేసి విద్యార్థినీ విద్యార్థులకు బిస్కెట్స్, చాక్లెట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు, కర్రోతు సత్యం మాట్లాడుతూ... ప్రపంచంలోనే మెగాఫ్యామిలీ అభిమానులు సేవల్లో ముందుంటారన్నారు. దీనికి నిదర్శనం ప్రపంచ వ్యాప్తంగా చిరంజీవి అభిమానులు ఉన్నారని, ఇప్పటికే వెలకట్టలేని సేవాకార్యక్రమాలు మెగాభిమానులు చేస్తున్నారన్నారు. రాంచరణ్ నటించిన ఆర్.ఆర్.ఆర్.చిత్రంలో పాటకు ఆస్కార్‌తో ప్రపంచ ఖ్యాతి పొందిన తరుణంలో ఈ పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక మైనవని, అంజనీ పుత్ర, జిల్లా చిరంజీవి యువత చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కంటోన్మెంట్ లోఉన్న పలువురు నిరాశ్రయులకు ఆహార పొట్లాలను కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, నలమారాజు, లోక్‌నాథ్ పంచిపెట్టారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి జిల్లా కంటి వైద్య శిబిరాల కోఆర్డినేటర్ పి.సురేష్, ఆప్తాల్మిక్ టెక్నీషియన్ బి.హేమలత సేవలందించిన ఈ శిబిరంలో శ్రీ ప్రసన్న స్కూల్ ఉపాధ్యాయులు మహేష్,శివాజీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, రాష్ట్ర గిరిజన,జనసేన నాయకులు తుమ్మి అప్పలరాజు దొర,ప్రగతి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, చిరంజీవి యువత, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లాలిశెట్టి రవితేజ, ఎంటి రాజేష్,పవన్, చుక్క రవికుమార్, భాష, రవి, అప్పన్న తదితరులు హాజరయ్యారు.

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా

## ముగ్గురు రంగస్థల కళాకారులకు సత్కారం



విజయనగరంటౌన్, మార్చి27 (ప్రభాత వార్త) : ప్రపంచ రంగస్థల దినోత్సవ సందర్భంగా సోమవారం సాయంత్రం గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గురు రంగస్థల కళాకారులను సత్కరించి, ఆర్థిక సహాయం అందించారు. బేల పద్మశ్రీ, రాజు, కర్రోతు జగ్గారావు అనే ముగ్గురు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కళాకారులను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున, కోట వద్ద ఆనందా ఎన్క్లేవ్ ప్రాంగణంలో అందజేశామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాధిక మంగిపూడి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి భోగరాజు సూర్యలక్ష్మి, ఉపాధ్యక్షుడు కేఆర్కే రాజు, కుటుంబరావు, ఝాన్సీ, రుక్మిణి, రంగస్థల కళాకారుల సంఘం తరఫున సంగీత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై మంత్రి బొత్సకు వినతి



గరివిడి, మార్చి 27 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణకు యుటిఎఫ్ నాయకులు స్థానిక మంత్రి బొత్స క్యాంపు కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందించారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గొర్లె పద్మావతి, జిలా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, స్థానిక నాయకులు మీసాల రవికుమార్ సూర్యనారాయణ తదితరులు మంత్రిని కలిసి యాప్‌ల భారం తగ్గించాలని, ఒంటిపూట బడుల నిర్వహణ, సిపిఎస్ తదితర సమస్యలను విన్నవించారు. ఉపాధ్యాయుల సమస్యల వినతిపై మంత్రి ఒకింత అసహనానికి లోనయ్యారు. ఉపాధ్యాయులపై పలు ప్రశ్నలు వర్షం కురిపించారు.

**రామునాయుడు కుటుంబానికి మంత్రి బొత్స పరామర్శ :**

ఇటీవల మృతి చెందిన దుమ్మెద మాజీ సర్పంచ్ ఎలకల రామునాయుడు కుటుంబానికి రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం పరామర్శించారు. రామునాయుడు మృతి బాధకరమన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని నష్టమన్నారు. కుటుంబసభ్యులు ఎలకల సత్యం, ఎంలక అప్పలనాయుడులను మంత్రి ఓదార్చారు. కాగా ఈయన వెంట విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, వైకాపా నాయకులు ఉన్నారు.

## కొత్తగా ఇళ్లను మంజూరు చేయండి

– రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండికి డైరెక్టర్ భోగి లత విన్నపం



వీరఘట్టం, మార్చి 27 ప్రభాతవార్త : రాష్ట్రంలో కొత్తగా ఇళ్లను మంజూరు చేసి నిరుపేదలకు ఆదుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మిషాకు ఆ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ భోగి లత, ఆమె భర్త వీరఘట్టం పిఎసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖర రావు (మణి)లు సోమవారం విజయవాడలో ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇప్పటికే ఇళ్లు లేని నిరుపేదలు చాలా మంది గృహాలను మంజూ చేయాలంటూ ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారి అర్హతలను బట్టి వారికి కొత్తగా ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. అలాగే హౌసింగ్‌కు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ప్రస్తుతం ప్రధానమంత్రి అవాస్ యోజనా పథకం కింద నిర్మాణాలు జరుగుతున్న ఇళ్లకు బిల్లులు చెల్లిస్తున్నారని, అయితే వీటిని వేగవంతం చేసి సకాలంలో లబ్ధిదారులకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. అదేవిధంగా కొత్తగా జగనన్న కాలనీలో వేస్తున్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు ఎంపి దృష్టికి తీసుకువెళ్లారు. వీటన్నింటికి ఎండి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఏప్రిల్‌లో కొత్త ఇళ్ల నిర్మాణాలకు మంజూరు చేయడం జరుగుతుందని ఎండి తెలిపినట్లు వారు తెలిపారు.

## స్కిల్ హబ్ ద్వారా ఉచిత శిక్షణ



శృంగవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డేటాఎంట్రీ ఆపరేటర్ కోర్సు పై ఉచిత శిక్షణా తరగతలను నిర్వహిస్తున్నట్లు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. కేశవరావు,కోఆర్డినేటర్ జి.ఈరన్నలు తెలిపారు. పదవతరగతి,ఇంటర్,డిగ్రీ, ఐటిఐ చదువుకుని 18నుంచి23 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు అర్హులని తెలిపారు.అలాగే మూడునెలలు శిక్షణ ఇచ్చి తరువాత ప్రముఖ కంపెనీలలో ఉద్యోగవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు మంగళవారం కళాశాలకు వచ్చి పేరు నమోదు చేసుకోవాలని ఎప్రిల్ 5వతేదీ నుంచి శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఇంకా వివరాలు కోసం 7995691295, 9000234642 ఫోన్ నెంబర్‌లను సంప్రదించాలని తెలిపారు.

## వైద్య చట్టం బిల్లును ఉపసంహరించుకోవాలి



విజయనగరం, మార్చి 27 ప్రభాతవార్త : ప్రైవేటు వైద్యులపై తీవ్ర ప్రభావం చూపే విధంగా రాజస్థాన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైట్ టు హెల్త్ వైద్య బిల్లును ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జెసి నాయుడు డిమాండ్ చేశారు. ఐఎంఎ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని వైద్యులు, ప్రైవేటు నర్సింగ్ హోం, ఆసుపత్రి వైద్యులు సంయుక్తంగా సోమవారం నల్ల రిబ్బన్లు ధరించి రాజస్థాన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైట్ టు హెల్త్ వైద్య బిల్లును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ బిల్లు యావత్ వైద్య వృత్తి నే తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ఆందోళనకు దిగిన అక్కడ వైద్యులు పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నా తీవ్రంగా ఖండిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైట్ టు హెల్త్ బిల్లు ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పదిహేను రకాల నిబంధనలు ఉన్నాయి, వాటిని పాటిస్తూ, వైద్య వృత్తి చేస్తూ సుమారు 70 శాతం మంది ప్రజలకు సేవలు అందిస్తున్నారు, అటువంటి వారిపై రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన బిల్లు వలన తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందు ఉంటారు, వైద్య సౌకర్యాలు తక్కువ గా ఉండే చిన్న ఆసుపత్రిలో అత్యవసర వైద్యం అందుబాటులో ఉండదు, సంబంధించిన ఆసుపత్రికి వెళ్లాలి అని సూచించే వైద్యులు ఆ బిల్లు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆమోదయోగ్యంగా వైద్యులుతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి, లేకపోతే ఎంతటి ఆందోళనకు అయినా సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాజస్థాన్‌లో ఒక కేసులో వైద్యురాలు ఆత్మహత్యకు గురికావడం విచారకరమన్నారు. అందరికీ వైద్య సేవలు అందించే విషయం రాజకీయ కోణంలో చూడడం సరైన విధానం కాదన్నారు. ఈ సమావేశంలో వైద్యులు వెంకటేశ్వరరావు, డివిజన్ శంకరరావు, భూపతిరాజు, మధుకర్, మహేంద్ర పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఇంటర్ విద్యార్థిని మృతి



పార్వతీపురం, మార్చి27 (ప్రభాత వార్త) : పార్వతీపురం మండలంలోని వెంకంపేట గ్రామంలో సోమవారం సాయంత్రం పిడుగు పాటుకు ఇంటర్ విద్యార్థిని మృతి చెందింది. గ్రామానికి చెందిన పత్రా మౌనిక (18), తన స్నేహితురాలు కిలారి కావేరితో కలిసి కాలనీ వెనుక ఉన్న పొలాల్లోకి బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తుండగా పిడుగు పడడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె స్నేహితురాలు షాక్‌కు గురకావడంతో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు పార్వతీపురంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.

## నాన్న గారి రాజకీయ పరంపర కొనసాగిస్తా

– ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు



నెల్లిమర్ల, మార్చి 27 ప్రభాతవార్త : తన తండ్రి స్వర్గీయ పెనుమత్స సాంబశివరాజు రాజకీయ పరంపర కొనసాగే విధంగా వ్యవహరిస్తానని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) వెల్లడించారు. రెండో సారి ఎంఎల్‌సిగా ఎన్నికయిన తర్వాత తొలిసారిగా స్వగ్రామం నెల్లిమర్ల మండలం మొయిద విజయరాంపురంలోని తన స్వగృహానికి సోమవారం చేరుకున్న ఆయన తొలుత తన తండ్రి స్వర్గీయ సాంబశివరాజు సమాధి వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. అనంతరం తల్లి వెంకటరమణమ్మను కలుసుకుని పాదాభివందనం చేసి ఆమె నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఎంఎల్‌సి సురేష్‌బాబు మాట్లాడుతూ తన తండ్రిపై ఉన్న అభిమానంతోనే సిఎం జగన్మోహనరెడ్డి తనకు రెండో సారి ఎంఎల్‌సిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. సిఎంకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ కార్యక్రమాలను, సిఎం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తన జీవితాంతం జగన్మోహనరెడ్డితోనే ఉంటానని స్పష్టం చేశారు

**ఘన స్వాగతం పలికిన అభిమానులు :**

రెండో సారి ఎంఎల్‌సి గా విజయం సాధించి తొలి సారిగా మొయిద చేరుకున్న డాక్టర్ సురేష్ బాబుకు ఘన స్వాగతం లభించింది. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో పాటు మొయిద పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు మన్యపురి మోహనరావు, జూట్ మిల్లు శ్రామిక సంఘం మాజీ అధ్యక్షుడు పతివాడ అప్పారావు,మొయిద సర్పంచ్ అట్టాడ కృష్ణ, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, మద్దిల వెంకటరమణ,మద్దిల ప్రసాద్, ధవళ లక్ష్మణరావు,అట్టాడ శ్రీనివాసరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : గొంప



కొత్తవలస మార్చి 27 ప్రభాతవార్త : మండలంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు సుమారు 229 పరీక్షా కిట్లు టీడీపీ యువనేత గొంప క్రిష్ణ పంపిణీ చేశారు. వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులకు, వియ్యం పేట జెడ్పీ హైస్కూల్ వేపాడ మండలంలో జెడ్పీ హైస్కూల్ బొద్దాం, కే.జి.పూడి, గురుకుల పాఠశాలలో ఎస్.ఎస్.సి చదువుతున్న 229 విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్ కోసం పరీక్ష రాసే ప్యాడ్‌లు, పెన్నులు, ఇతర స్టేషనరీ మెటీరియల్‌లను పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి తల్లితండ్రులకు, ఉపాధ్యాయాలుకు మంచి పేరు తీసికురావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గొంప వెంకటరమణ (వేపాడ తెలుగుదేశం మండల పార్టీ అధక్ష్యులు) గొరపల్లి రాము (కొత్తవలస తెలుగుదేశం మండల పార్టీ అధక్ష్యులు), లంక శ్రీను (విశాఖ తెలుగు యువత అధక్ష్యులు), గుమ్మడి భారతి (శృంగవరపుకోట నియోజవర్గం మహిళా అధక్ష్యులు), పులిబంటి రాము(వియ్యంపేట సర్పంచ్) మంచిన అప్పలసూరి (ఆకుల సీతంపేట మాజీ సర్పంచ్), సేనాపతి గణేష్ ఐటీడీపీ వేపాడ మండల ప్రెసిడెంట్), గొర్లి నాగరాజు (బల్లంకి మాజీ సర్పంచ్), జనపురెడ్డి ఈశ్వరావు (బొద్దాం మాజి సర్పంచ్),సేనాపతి అప్పారావు (వీలుపర్తి ప్రెసిడెంట్ ), సిరికి రమణ (ఆతవ మాజీ.సర్పంచ్), వై సూర్యం (కరకవలస), కొటానా అర్జునరావు (వీలుపర్తిమాజీ వైస్ సర్పంచ్),సిరికి సూర్యనారాయణ (గుడివాడ మాజీ సర్పంచ్),పి.సత్యంనాయుడు (వార్డ్ నెంబర్),జె.ఈశవరావు (బొద్దాం మాజీ సర్పంచ్), సూరి నూకరాజు (కొత్తవలస మేజర్ పంచాయత్ 1వ వార్డు మెంబర్), సతీష్, వెంకటరావు, చంటి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్రోఅల్లాయిస్ విద్యుత్ భారంపై సిటు ధర్నా



గరివిడి, మార్చి 27 ప్రభాతవార్త : ఫెర్రోఅల్లాయిస్ పరిశ్రమలపై అదనపు విద్యుత్ చార్జీలమోత మోగించడంపై కార్మిక లోకం కన్నెర్ర చేసింది. ఇప్పటికే నష్టాల్లో నడుస్తున్న ఫెర్రో పరిశ్రమలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం విద్యుత్ భారంతో మరింత నష్టాల్లోకి నెట్టింది. ఫెర్రో పరిశ్రమలు సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో మూసివేతే శరణ్యంగా కనిపిస్తున్న పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ చార్జీలు పెంచడంపై సిటు నాయకులు సోమవారం గరివిడి తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. పరిశ్రమలు మూస్తే 30 వేల మంది కార్మికులు వీధిన పడతారని నినదించారు. కొత్త పరిశ్రమలు స్థాపనకు పాట్లు పడుతున్న ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు మూసివేసే పరిస్థితి కల్పించడంపై సిటునేతలు ధ్వజమెత్తారు. విద్యుత్ భారం తగ్గించే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ ఆందోళనలో సిటు జిల్లా ఉపాధ్యక్షులు ఎ.గౌరినాయుడు, కార్మికులు పాల్గొన్నారు.


## నగరాభివృద్ధే ధ్యేయం : మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త : నగరాభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని మేయర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మేయర్ విజయలక్ష్మి అజెండాలోని అంశాల వారీగా సభ్యులు అభిప్రాయాలను స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నగరంలో చేపట్టబోయే అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన 45 అంశాలను పొందుపరిచామన్నారు. అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు పట్నాన పైడ్రాజు, ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, అధికారులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ




గుర్ల, మార్చి 27ప్రభాతవార్త : రాష్ట్రంలోని మహిళలకు అండగా నిలుస్తూ, వారిని ఆర్థికంగా చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం గూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరంగుర్ల మండల కేంద్రం వై.ఎస్.ఆర్.ఆసరా 3విడత పంపిణీలో పాల్గొన్న మంత్రి బొత్స మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్రంలోని 78,94,169 మంది పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మల ఖాతాల్లో రూ.6,419.89 కోట్ల నగదునుజమ చేశారన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల ఆర్థిక ఇబ్బందులను పాదయాత్రలో కళ్ళారా చూసి, చలించి, తన ప్రభుత్వం వచ్చిన తక్షణమే అక్క చెల్లెమ్మలను ఉన్న పొదుపు సంఘాల బ్యాంకు ఋణాల మొత్తాన్ని 4 విడతల్లో పొదుపు సంఘాల ఖాతాల ద్వారా నేరుగా అందిస్తానని తెలియచేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపి బెల్లానా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు ప్రతీ ఒక్కటి రాష్ట్ర ప్రజలకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాని కార్యదర్శి కెవి సూర్య నారాయణ రాజు, డిఎల్‌డిఎ చైర్మెన్ బంగారు నాయుడు, వైఎస్సార్ పార్టీ నేతలు పొట్నూరు సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపి లు తోట తిరుపతి రావు, అంబల్ల లక్ష్మి, కెంగువ మధు, స్వామినాయుడు, అప్పల నరసయ్య, అప్పల రాజు ఎంపిడిఒ కళ్యాణి, జిల్లా పిడి చక్రవర్తి, ఎమ్ ఇ ఓ బానుప్రకష్, తహసీల్దార్ పద్మావతి, తదితర నేతలు కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపర్చడమే ప్రభుత్వ ధ్యేయం

– రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ – మహిళా సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ



వంగర, మార్చి 27 ప్రభాతవార్త : ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దీనికోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. వంగర మండల కేంద్రంలో రూ.90 లక్షలతో కొత్తగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని, రూ.12.5 లక్షలతో ఆధునీకరించిన కోల్డ్ స్టోరేజ్‌ని, రూ.15.5 లక్షలతో ఆధునీకరించిన వ్యవసాయ వృత్తిదారుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడికి సమీపంలో ఏర్పాటు చేసిన సభలో వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడవ విడత పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. మండలంలోని 772 సంఘాలకు చెందిన 8,306 మంది మహిళలకు రూ.5,55,00,000 విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తమది చేతల ప్రభుత్వమని, ఏదైతే చెబుతామో...దానిని చేసి చూపిస్తామని అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబులా ప్రజల్ని మోసం చేసే అలవాటు తమకు లేదని అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయడం ద్వారా, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి పూర్తిగా నిలబెట్టుకున్నారని చెప్పారు. జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడం ద్వారా, ప్రజల కళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని చెప్పారు. ఈ మూడేళ్లలో కేవలం మండలంలోని మహిళా సంఘాలకే, వైఎస్ఆర్ ఆసరా పథకం కింద సుమారు రూ.16 కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజలంతా ఆర్థికంగా బలోపేతం కావాలని, సుఖ సంతోషాలతో ఉండాలన్న ఉద్దేశంతో, ముఖ్యమంత్రి పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, ఆర్‌డిఓ అప్పారావు, శ్రీకాకుళం జెడ్‌పి వైస్ చైర్మన్ జగన్మోహనరరావు, జడ్పీటీసీ కరణం రాధ, ఎంపిపి ఉత్తరావల్లి సురేష్ ముఖర్జి, తహశీల్దార్ ఐజాక్, ఎంపిడిఓ వి.శ్రీనివాసరావు, పలువురు మండల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అనుసరనీయం



పాచిపెంట, మార్చి 27 ప్రభాతవార్త : పాచిపెంట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పూల మాలవేసి, అంబేద్కర్ ఆశయాల్ని స్మరించుకున్నారు. సందర్భంగా ఆయన అభివృద్ధి పనులు ఎంపీపీలు ఎంపీటీ సీలతో కొద్దిసేపు ముచ్చటించారు. పాచిపెంట వీరంనాయుడు, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ముత్యాలనాయుడు, ఎంపీడీవో, వైస్ ఎంపీపీ కొల్లి రవీంద్ర, పాచిపెంట మాజీ వైస్ ఎంపీపీ తట్టికాయల గౌరీశ్వరరావు పలువురు సర్పంచ్‌లు రాము, ఐ.అప్పల నాయుడు పాల్గొన్నారు.

## మార్కెట్ ఆశీల పాట వాయిదా!



గజపతినగరం, మార్చి 27 ప్రభాతవార్త : గజపతినగరం మేజర్ పంచాయతీ రోజువారి మార్కెట్ ఆశీలు వేలం పాట వాయిదా పడింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను గజపతినగరం రోజువారి మార్కెట్ ఆశీలు వసూళ్ళకు సోమవారం మధ్యాహ్నం ఈఓపిఆర్‌డి డి.జనార్ధనరావు అధ్యక్షతన బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంపాటలో తొలుత ఇద్దరు పాటదారులు మాత్రమే పాతికవేలు డిపాజిట్ చెల్లించగా ఒకరు మాత్రమే వేలంపాటలో పాల్గొన్నారు. దీంతో పంచాయతీ అధికారులు పాట నిర్వహణపై సందిగ్ధంలో పడ్డారు. ఈ లోపు మరో పాటదారుడు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనడంతో ఇద్దరు మధ్య పోటీ నెలకొంది. అయితే గత ఏడాది రెండు లక్షల ఇరవై ఒక్క వేలకు పాట వెళ్ళగా ఈసారి 1,11,000 వరకు మాత్రమే పాట వెళ్లడంతో మంగళవారానికి పాటను వాయిదా వేసినట్లు ఈఓపిఆర్‌డి జనార్ధనరావు తెలిపారు. దీంతో తక్కువ మొత్తంలో పాట దక్కించుకోవాలని వ్యూహరచన పన్నిన పాటదారుల ఆశలపై నీళ్ళుచల్లినట్లు అయింది. మంగళవారం మద్యాహ్నం మళ్ళీ పాట నిర్వహిస్తామని ఆసక్తి ఉన్న పాటదారులు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ వేలం పాట నిర్వహణలో పంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శి మంత్రి రమణ, ఉప సర్పంచ్ కర్రీ రాంనాయుడు పాల్గొన్నారు.

## బైక్‌ల నుంచి పెట్రోల్ చోరీ


లక్కవరపుకోట, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఆదివారం రాత్రి పెట్రోల్ దొంగలు చెలరేగి పోయారు. అర్ధరాత్రి దాటాక ఇంటి వరండాలో పార్క్ చేసివున్న బైక్‌ల్లోను, బయట పార్క్ చేసిన బైక్‌ల నుంచి 10 లీటర్‌ల పెట్రోల్ దొంతనం చేశారు. ఒక బైక్ ఎల్ కోట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌ది కాగా ఇంకోటి మండల రిపోర్టర్ బైక్ కావడంతో విషయం పోలీసుల వరకు వెళ్ళింది. ఇంతకు ముందు ఇదే వీధిలో అలవిల్లి నాగు అనే అయన బైక్ నుంచి పెట్రోల్ దొంగిలించారు అని తెలిసింది. ఇంతవరకు ఎవరు బయటకు చెప్పు కోలేదు గాని ఇలా చాల బైక్‌ల్లో పెట్రోల్ దొంగిలిస్తున్నారని సమాచారం. ఈ పెట్రోల్ దొంగలు ఎక్కడి నుంచో రాలేదని ఈ గ్రామానికి చెందిన వారే అయి ఉండొచ్చని వాహనదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఎల్‌కోట మండలంలో పోలీసులు నైట్ బీట్ నిర్వహించక పోవడంతోనే ఇటువంటి వారు తమ చేతివాటం చూపిస్తున్నారు అని ప్రజలు అంటున్నారు. ఈ విషయంపై ఎల్ కోట ఎస్.ఐ ముకుందరావు ను వివరణ అడుగగా సిబ్బంది తక్కువుగా ఉండడం తో నైట్ బీట్ లు వేయడం లేదని ఇక నుంచి నైట్ బీట్ లు వేస్తాము అని పెట్రోల్ దొంగలను పట్టుకుంటాము అన్నారు పోలీస్ లు ఈ విషయము సీరియస్ గా తీసుకోకపోతే ఇప్పుడు పెట్రోల్ రానున్న రోజుల్లో ఇంకోటి దొంగతనము చేస్తారు కనుక ప్రజలు వాహన దారులు కూడా ఒక కన్ను ఈ పెట్రోల్ దొంగల పై ఉంచాలని పలువురు సూచిస్తున్నారు.

## కిసాన్ మేళాలో గిరిజన ప్రజాప్రతినిధులకు తీరని అన్యాయం



కురుపాం, మార్చి 27 ప్రభాతవార్త : మండలంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన మెగా కిసాన్ మేళాలో గిరిజన ప్రతినిధులతో సహా గిరిజన రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని గిరిజనులు వాపోతున్నారు. శనివారం జరిగిన కిసాన్‌మేళాలో ఇతర మండలాల రైతులకు పిలుపునిచ్చి స్థానిక మండలం గిరిజన రైతులకు విస్మరించడం జరిగిందని గిరిజన రైతులు అంటున్నారు. కురుపాం మండల గిరిజన నాయకులైన రైతుభరోసా అధ్యక్షురాలు బొడ్డుధర దమయంతి, మండల ఉపాధ్యక్షుడు మండంగి అన్నజీ, పాపారావు సుబ్బు గిరిజన నాయకులు అన్నారు. గిరిజన రైతులు కోసం ఏర్పాటు చేసిన కృషివిజ్ఞాన కేంద్రమని అటువంటిది గిరిజనుల ను విస్మరించారన్నారు. గిరిజన రైతులు కోసం వచ్చిన పనిముట్లను ఇతర ప్రాంతాలఎన్ జి ఓ లకు ఇవ్వటం ఎంతవరకు ఇవ్వటం సబబు అని అన్నారు. ఆ ఎన్‌జిఓలు ఈ ప్రాంత గిరిజనులు కోసం ఎప్పుడు పనిచేయలేదన్నారు. అలాగే అవకతవకలు జరుగుతున్నాయని అవి బయట పడతాయనే ఉద్దేశ్యంతోనే తమకు పిలవకుండా విస్మరించారని వారు అన్నారు.

## టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించాలి : గొంప కృష్ణ



వేపాడ, మార్చి 27 ప్రభాతవార్త : విద్యార్థులందరూ పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచిపేరు తీసుకురావాలని ఎస్.కోట నియోజకవర్గం యువనేత గొంప కృష్ణ కోరారు. సోమవారం వేపాడ మండలంలోని వావిలాపాడు, నీలకంఠపురం, వేపాడ, సోంపురం, బొద్దాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బక్కునాయుడుపేట వద్ద గల కస్తూర్బా గాంధీ, మోడల్ స్కూల్, కేజిపూడి వద్ద గల గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాసి ప్యాడ్‌లు, పెన్‌లు ఇతర స్టేషనరీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు, ఎస్.కోట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎస్.కోట నియోజకవర్గ ఎస్.డి.టి అధ్యక్షుడు శానపతి గణేష్, మంచిన అప్పలసూరి, పి.సూర్యనారాయణ, దేముడు, తాడ్డి కృష్ణ, నిరుద్యోగ వెంకటరావు, వై.సూర్యం, కె.అర్జునరావు, పలువురు గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలమాంబ ఆలయ ఉత్సవ రాట మహోత్సవం కార్యక్రమం

## -పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ ఉత్సవరాట

## : ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, విజయనిర్మల



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

వచ్చేనెల 4వ తేదీ నుంచి జరగనున్న శ్రీ కరకచెట్టు పోలమాంబ దేవాలయ పండుగ సందర్భంగా అమ్మ వారి ఉత్సవరాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల స్థానిక కార్పొరేటర్లు మువ్వల లక్ష్మిసురేష్ గేదల లావణ్య నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ శంకర్‌రెడ్డి నీలా రెడ్డి ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేష్ బాబా, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పెద వాల్తేరు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారివద్ద నుంచి సంబందిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రీవెన్స్‌లో ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, వార్డు అధ్యక్షులు నీలి రవి, కె పి రత్నాకర్ వెలమ సమాజిక వర్గ ప్రతినిధి బాపు నాయుడు, యువజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్ షేఖ్ బాబ్జి, వై సిద్ధర్ధ, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ మెన్ టోర్నమెంట్‌లో మూడవ స్థానం

# పొందిన ఎసిఆర్ఐ మెడికల్ కాలేజ్ విద్యార్థులు



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

డాక్టర్ వైఎస్సార్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విజయవాడ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో ఇంటర్ కాలేజీ క్రికెట్ మెన్ టోర్నమెంట్ శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ తిరుపతి నందు ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించబడిన ఇందులో ఎస్ ఆర్ ఐ మెడికల్ కాలేజ్ సంగివలస టీమ్‌కు మూడవ స్థానం లభించింది. ఈ సందర్భంగా సీఈఓ నిరంజన్ కుమార్, ప్రిన్సిపాల్ రాధా మాదవ త్రిపాఠి, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్‌రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివప్రసాద్, హెచ్ఆర్ శ్రీకాంత్ ఫిసికల్ డైరెక్టర్ గున్నాజీ ఫిసికల్ డైరెక్టర్ వేణుగోపాల్‌టీమ్‌ని అభినందించారు.

# పనిచేసే ప్రాంతాల్లో లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు



జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త

యాక్షన్ ఎయిడ్ ఇంటర్నేషనల్ ఎన్‌జిఒ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని మధురవాడ స్వతంత్రనగర్ అంగన్‌వాడీకేంద్రంలో హ్యూమన్‌రైట్స్ డిఫెండర్ డి.ఇందు నిర్వహణలో మహిళ కార్మికులు వారు పనిచేస్తున్న స్థలాలు, కాలేజీలు, స్కూళ్ళు, షాపింగ్‌మాల్‌లో నిత్యం ప్రతి ఒక్కరు ఎదో ఒక లైంగిక హింసకు గురవుతున్నారన్నారు. ఈ అంశంపై అవగాహనసదస్సు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వారు ఎదుర్కొంటున్న సమస్యను ఎలా గుర్తించాలి దానిని పరిష్కారమార్గాల వైపు ఎలా నడిపించాలి దానికి కావాల్సిన చట్టాలు ఏమిటి, అందులో ఏఏ విషయాలు పొందుపరచబడి ఉన్నాయి, వాటి పరిష్కార మార్గాలు వైపు ఎలా నడిపించాలి, దానికి కావాల్సిన చట్టాలు ఏమిటి అందులో మరింకెన్ని అంశాలున్నాయన్న దానిపై ప్రసంగించారు. దీనిలో భాగంగా సెక్స్యువల్ హెరస్‌మెంట్ పై ఒకకమిటిని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడ అయితే 10 నుండి 15 మంది సిబ్బంది ఉంటారో అక్కడ ఈ ఈ కమిటి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపు 9 నుండి10 ఏరియాల్లో మహిళా కార్మికులు 50నుంచి 60 మంది పాల్గొన్నారు.

# నిందితుడు జాఫర్ ఆలీని ఉరితీయాలి

## దళిత సేన మహిళ విభాగం డిమాండ్



జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త

పెళ్ళి చేసుకుంటానని నమ్మించి దళిత యువతిని అత్యాచారంచేసి కిరాతకంగా హతమార్చిన జాఫర్‌వలీని ఉరితీయాలని దళితసేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు, మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక దళిత సేన కార్యాలయంలో దళితసేన నిందితుడిని కఠినంగా శిక్షించి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుని న్యాయం చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బుక్క రాయసముద్రం బొండలవాడ గ్రామానికి చెందిన దళిత యువతి (24) ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా పనిచేస్తుందన్నారు. వివాహితుడైన ఆటోడ్రైవర్ జాఫర్‌వలీ మాయమాటలతో ప్రేమలోకి దింపి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి బుక్కరాయ సముద్రం చెరువు కట్ట వద్దకు తీసుకువెళ్ళి గింతునిలుమి చంపేశాడని ఆరోపించారు. మృతదేమాన్ని చెరువులో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించే రయత్నం చేశాడన్నారు. 20 రోజుల తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి మృతదేహాన్ని వెలికితీయడంతో నిజాలు బయటపడ్డాయని వెల్లడించారు. న్యాయస్థానం ప్రభుత్వాలు తక్షణమే చొరవ తీసుకుని నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ళ నాగమణి, సిటీ కన్వీనర్ గొల్లమాల మీన, నగర అధ్యక్షుడు పుచ్చా కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారాం, కార్యదర్శి చింతాల మల్లికార్జునరావు, సిటీ సెక్రటరీ పట్నాల ఝాన్సీ, మానవహక్కుల సంఘం ఎస్.గోపి, రాంజీ అభ్యదయ సేవా సంఘం కార్యవర్గం పాల్గొన్నారు.

# గడప గడపకు ఆత్మీయ స్వాగతం

## 54వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు సిద్ధార్థ నగర్ సచివాలయం గజపతినగరం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు నిజాయితీగా నిష్పక్షపాతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రెయ్యి వెంకట్‌రమణ, కంటిసాము కామేశ్వరి కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, ఆళ్ళ శ్రీనివాస్ ఏపిడిఈ పద్మావతి వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, రాష్ట్ర చైర్మన్ డైరెక్టర్లు పిల్లి సుజాత రాయుడు శ్రీను నూకరాజు,యన్ రవికుమార్, రమేష్, 54వ వార్డు నాయకులు కడితి చిరంజీవి రవణమ్మ, అచ్చుతరావు దిలీప్ సారిపల్లి జగదీష్, రాధాకృష్ణ, శివ పల్లా సోమేష్, బి కళ్యాణ్ బాబ్జి, కె చిన్నా, రాఘవులు రమణరెడ్డి, గురువోజీ, వసంతల అప్పారావు, నరసింగ్ గజపతి నగర్ పెద్దలు సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న కృష్ణా కాలేజ్ ప్రోగ్రాం ఆఫీసర్

## పోలా ఉమామహేశ్వరరావుకు అభినందనలు



విశాఖపట్నం మార్చి 27, ప్రభాతవార్త

స్థానిక డా. విఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు కేంద్ర యువజనుల శాఖ క్రీడలు మంత్రిత్వ శాఖ ఏయూ జాతీయ సేవా పథకం నిర్వాహకులు ఆదేశాల మేరకు శ్రీ జగన్నాథ్ వేదకర్మకాండ, మహావిద్యాలయం పూరిలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరానికి ఆంధ్రప్రదేశ్ కంటింజెంట లీడర్‌గా ఎంపిక చేయబడ్డారు. ఈ శిబిరానికి ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు ప్రోగ్రాం ఆఫీసర్ ఉమామహేశ్వరరావు ని అభినందించారు. అనంతరం జాతీయ సమైక్యత శిబిరానికి డా.పోలా ఉమామహేశ్వరరావు ఏయూ నుంచి ఎంపిక చేయబడిన ఎనిమిది మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి 18మార్చి నుంచి 25మార్చి వరకు ఒరిస్సా రాష్ట్రంలో గల పూరీలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంస్కృతిక సాంప్రదాయాలను వారంరోజులు పాటు ప్రదర్శించారు. ఏపీ నుంచి వాలంటీర్ శ్రీవిద్య జితెన్ శర్మ, సంగీతం, డాన్స్ ప్రదర్శించారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు జాతీయ శిక్షణ శిబిరంలో పాల్గొన్న పోలా ఉమామహేశ్వరరావును అదేవిధంగా వాలంటీర్ డి కోటేశ్వరరావును అభిందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ వి రత్నభారతి, డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ అనురాధ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జి-20 సదస్సుకు ముస్తాబైన నగరం దృశ్యాలు




# గీతం సివిల్ విద్యార్థుల నిర్మాణ్ ఉత్సవం



రుషికొండ, మార్చి 27, ప్రభాతవార్త

సివిల్ ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న సరికొత్త మార్పులపై అవగాహన కల్పించడంతో పారటు నూతన ఆవిష్కరణలను ప్రొత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రొత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మాణ్ ఉత్సవం పేరిట యువజనోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. స్టీల్ సిటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీస్ కుమార్ ఆర్యముఖ్య అతిధిగా హాజరై ఈ ఉత్సవాలని ప్రారంభించారు. ఈసందర్భంగా గీతం కేంపస్ లైఫ్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ మౌలిక సదుపాయల అభివృద్ధిపై ప్రభుత్వాలు పెద్ద ఎత్తున దృష్టి సారిస్తున్న నేపథ్యంలో సివిల్ ఇంజనీరింగ్ నిపుణులకు డిమాండ్ ఏర్పాడుతోందని పేర్కొన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొపెసర్ డి గుణశేఖరన్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అలాగే సరికొత్త ఆలోచనల ద్వారా ఈ రంగంలో ఎదగాలని పిలుపునిచ్చారు. గీతం విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ కెవిజిడి బాలాజీ, విభాగం అధిపతి డాక్టర్ డి ముకుంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగావిద్యార్థులకు వంతెనల నిర్మాణంలో పాటించాల్సిన మెలకువులు భవన నమూనాల తయారీ సివిల్ ఇంజనీరింగ్ పై క్విజ్ పోటీలు, వర్క్‌షాప్‌లు రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు.

# సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ ఉగాది సంబరాలు



విశాఖపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

సీతమ్మధార హెచ్‌బీ కాలనీ రహదారిలో ఉన్న మయూరి ఫంక్షన్ హాల్‌లో శిష్టికరణ అసోసియేషన్ ఉగాది సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయిత్రి శర్మ పంతులు పంచాగం శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సంఘం ప్రధాన కార్యదర్శి సాలూరు మోహన్‌రావు ఆధ్వర్యంలో తుంబలి ప్రసాద్‌రావు అధ్యక్షతన కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిలుగా అల్లిన రమేష్ కుమార్ అడ్వకేట్ నర్సపురం మాధవరావు సన్‌మూర్తి విశాఖ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌దాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు, హెచ్‌డి వి ప్రసాద్ విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కొన్ని సంవత్సరాలుగా ఉన్నప్పటికి ఆయా సంఘాల నిర్వహించలేని విధంగా ఒక రీతిలో కార్యక్రమాన్ని నిర్వహించుకుంటూ నేటి వరకు రావడం చెప్పుకోదగ్గ గొప్ప విషయమని కొనియాడారు. 2023వ సంవత్సరంలో నేతప ర కార్యక్రమంలో సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎస్‌డీవి ప్రసాద్‌రావు, మన్మధరావు, గుమ్మ గాంధీకృష్ణ చౌదరి రమేష్, కొట్టెక్కి రమేష్ ఎం హెచ్ ఎస్ వి ప్రసాద్, రామశంకర్‌రావు, కిషోర్, శ్రీనివాస్, రవికుమార్, పోతురాజు, సుందరేశ్వరరావు చిరంజీవి, గోపీనాథ్, బిగుణవతి, జానకిదేవి పాల్గొన్నారు.

# 65 ఏళ్ళ కళాసేవకుడు కొసనా 3వ వర్థంతి సభ 28న



జగదాంబ, మార్చి 27,ప్రభాతవార్త

ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ విశాఖపట్నం ఆధ్వర్యంలో అరవైఐదేళ్ళకళా సేవకుడు స్వర్గీయ కొసనా 3వ వర్థంతి సభను ఈనెల 28న ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఉదయం 9.30 గంటల నుండి ఘనంగా నిర్వహించనున్నట్టు వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు, అధ్యక్షుడు ఎస్.ఎన్‌కె.మహంతి తెలిపారు. సంగీతం, లలితకళలు, సాహిత్యం, నాటకం, నృత్యం, గానం తదితర అంశాలకు ఆరున్నర దశాబ్దాలపాటు విశిష్ట సేవలందిస్తు రోడ్డు ప్రమాదం కారణంగా కన్నుమూసిన స్వర్గీయ కొసణా వర్థంతి సభను వివిధ కళాసంస్థల అధి నేతలు, కళాకారుల, కొసనా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కొసనా చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘంటించాలని చెన్నా తిరుమల రావు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి కళాకారులంతా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/883/2019 15-03-2023

Canara Bank, R. Bhimavaram, Butchayyapeta Mandal, Visakhapatnam Dist
Versus
M/s. Siva Ganesh Cashews, Rept by its Prop & Another

To
(CD-1) **M/s Siva Ganesh Cashews,** Rep. by its Prop. P. Siva Appala Naidu, S.No.108/14, Gunnempudi Road, Ravikamatham Mandal, Visakhapatnam District.
(CD-2) **Sri P. Siva Appala Naidu, S/o Late Nooka Raju,** S.No.108/14, Gunnempudi Road, Ravikamatham Mandal, Visakhapatnam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in OA/331/2018 an amount of **Rs.31,31,670/- (Rupees Thirty One Lakhs Thirty One Thousand Six Hundred Seventy Only)** along with pendentellite and future interest @12.70% p.a. with compounded monthly rests (i.e. due amount under Term Loan Account is Rs. 14,33,475/- + CC Loan Amount Rs.16,98,195/-) from 21/02/2018 till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **24/04/2023** at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 15.03.2023**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
అక్కయ్యపాలెం బ్రాంచి
డి.నెం.49-34-15, మెయిన్ రోడ్డు, సబ్-రిజిస్ట్రార్ ఎదురుగా, అక్కయ్యపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016. ఫోన్ : 0891-2551188, ఇ-మెయిల్ : gajvis@bankofbaroda.co.in.

**డిమాండ్ నోటీసు**
(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : **శ్రీ వాసుపల్లి మూర్తి (చట్టరీత్యా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు కమ్ మరణించిన ఋణగ్రహీత యొక్క భర్త, శ్రీమతి కోనేరు విమల (ప్రియ),** ఫ్లాట్ నెం.101, శ్రీ సాయి దత్త ఎన్‌క్లేవ్, కోరిల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ ఇండస్ట్రీయల్ హౌసింగ్ సొసైటీ లి., బక్కన్నపాలెం గ్రామం, మధురవాడ, విశాఖపట్నం-530041. మరొక చిరునామా : 87-1-23, షెల్టాన్ హోటల్ ప్రియ, అయ్యప్ప నగర్, వీధి నుండి లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్ ఎదురుగా, రాజమహేంద్రవరం (అర్బన్), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533101.

**బరోడా హోమ్ లోన్ ఖాతా నెం.52260600003305**

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, అక్కయ్యపాలెం బ్రాంచి, విశాఖపట్నం నుండి మీ హౌసింగ్ లోన్ / ఋణం మంజూరు చేయబడినది

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.07.02.2023** న మీకు తిరుగు రశీదులతో కూడిన **డిమాండ్ నోటీసు** మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.06.02.2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము **తేది.06.02.2023 రూ.34,26,261/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.06.02.2023** నుండి తిరిగి వచ్చిన వడ్డీ, వర్తించని వడ్డీ మరియు ఇతర చట్టరీత్యా ఛార్జీలతో కలిపి పై పేరా 1లో పేర్కొన్న విధంగా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క అధికార పరిధిలోని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెంలు. 77/3, 4, 5, 78/3ఎ, 3బి, 3సి, 4, 5, 6, 7ఎ, 9, 12, 80/1ఎ, 1బి, 2ఎ, 2బి, 3బి, 5ఎ, 5బి మరియు 81/6, 8, 9, 10, 11, 12, 13 ప్రకారం ఆమోదిత లే-అవుట్ వైడ్ ఎల్.పి.నెం.23/91, కోరిల్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ ఇండస్ట్రీయల్ హౌసింగ్ సొసైటీ లి.,/ నెం.బి-1315 లోని ప్లాట్ నెం.187 నందు మొత్తం విస్తర్ణం 400 చ॥గ॥లు లేదా 334.45 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 46 చ॥గ॥లు లేదా 38.46 చ॥మీ॥లు విస్తీర్ణం గల స్థలంలోని **"శ్రీ సాయి దత్త ఎన్‌క్లేవ్"** యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని సూపర్ బిల్టప్ ఏరియా 1350 చ॥అ॥లుతో గల ఫ్లాట్ నెం.101 తో ఉన్న (కామన్ ఏరియాలతో కలిపి) స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥లులోని కార్ పార్కింగ్‌తో కలదు. మొత్తం స్థలం హద్దులు : **తూర్పు** : ప్లాట్ నెం.186, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర**: ప్లాట్ నెం.188, **ఉత్తరం** : ప్లాట్ నెం.175. ఫ్లాట్ నెం.101 యొక్క హద్దులు : **తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : మెట్లు, కామన్ కారిడార్ & లిఫ్ట్.

తేది : 27.03.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



**ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్**
మధురవాడ బ్రాంచి, గోదావరి కుంజ్, ఇ.నెం.2-100/8, ప్లాట్ నెం.HIG-282, మిథిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం, ఆం.ప్ర-530041. ఫోన్ : 0891-2560055. ఇ-మెయిల్ : iob2196@iob.in

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))

**ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న **తేది.16.12.2022 నాటికి బకాయి మొత్తం రూ.11,93,245.83 పై (అక్షరాల పదకొండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)** మరియు బకాయి పూర్తిగా వసూలు అగువరకు ఒప్పంద రేటు ప్రకరం వర్తించు తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥వితో కలిపి ఈ నోటీసు స్వీకరించిన 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత / తనకాదారు / హామీదారు : **శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద,** ఫ్లాట్ నెం.జిఎఫ్-2, మంజునాథ్ టవర్స్, NGGO's లే-అవుట్, మిథిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం-530048 (ఇక పిమ్మట 'ఋణగ్రహీతలు'గా తెలియజేయబడును) వారిని కోరుతూ **తేది.16.12.2022 న డిమాండ్ నోటీసు** జారీ చేసినారు.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదేమనగా సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ననుసరించి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.24.03.2023 న స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా సదరు మొత్తం **తేది.16.12.2022 నాటికి బకాయి మొత్తం రూ.11,93,245.83 పై (అక్షరాల పదకొండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే)** ఒప్పంద ప్రకారము వడ్డీ, ఛార్జీలు, అంగీకరించబడిన కాస్ట్సు మొదలగునవి. **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారి ఛార్జ్‌కి లోబడి ఉండును. డిమాండ్ నోటీసులో చెప్పిన తేది తరువాత ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును. స్వాధీనత తేది నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.12,33,889/- (అక్షరాల పన్నెండు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు ఒప్పంద ప్రకారము వర్తించు వడ్డీ & కాస్ట్సు, ఛార్జీలు మొదలగునవి, తిరిగి చెల్లింపు పూర్తి అగునంతవరకు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తిని విడిపించుకొనటకు గల సమయం గురించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లో నిబంధనలను పరిశీలించవలెను.

**స్థిరాస్తి వివరములు**
**(దస్తావేజు నెం.2043/2013, తేది.30.03.2013 మధురవాడ ఎస్.ఆర్.ఓ ప్రకారం శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద గారికి చెందిన ఆస్తి)**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, ఎస్.ఆర్.ఓ-మధురవాడ, మధురవాడ, NGGO's లే-అవుట్, మంజునాథ్ టవర్స్ వద్ద గల మొత్తం విస్తీర్ణం 765 చ॥గ॥లు లేదా 639.29 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 37 చ॥గ॥లు విస్తీర్ణంతో గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని 990 చ॥అ॥లు విస్తీర్ణం నందు ఫ్లాట్ నెం.జిఎఫ్-2 తో గల కామన్ ఏరియాతో కలిపి 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2 యొక్క హద్దులు : **తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : కారిడార్ & ఫ్లాట్ నెం.జి.ఎఫ్-3, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.జి.ఎఫ్-1. మంజునాథ్ టవర్స్ యొక్క హద్దులు : **తూర్పు** : 40 అ॥ల రోడ్డు, **దక్షిణం** : 30 అ॥ల రోడ్డు, **పడమర** : ఎ. ఉమా మహేశ్వర రావు & ఇతరులకు చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం** : 24 అ॥ల రోడ్డు.

తేది : 24.03.2023 సం/- అధీకృత అధికారి
స్థలం : విశాఖపట్నం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

## హైరిస్క్ గర్భిణులను గుర్తించాలి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మార్చి 27 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు మధుర వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కుటుంబ డాక్టర్ విధానం సేవలను సందర్శించి సమీక్ష చేశారు. 100 సర్వే, గర్భిణులను గుర్తించి టి.టి. అందచేయాలని, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలని వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, 913 హాజరు వేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవములు అయ్యేలా ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవములను తగ్గించాలని ప్రజలకు ఈ విధంగా అవగాహన కల్పించాలని తెలియచేశారు. తదుపరి వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, అనుమానిత రక్తపోటు కేసులను గుర్తించి చికిత్స అందించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో శశిభూషణ్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, శ్రీ నాగభూషణం పాల్గొన్నారు.

## రహదారిపై నిరసన కార్యక్రమం

### బోయ వాల్మీకి బెంతోరియా కులాలను కలుపుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్

ఎటపాక, మార్చి 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎటపాక ప్రధాన రహదారి పై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బంగారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మైదాన ప్రాంత గిరిజనేతర కులాలను ఎస్టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో శవయాత్ర చేసి రోడ్డుమీద రాస్తారోకో చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు ఆదివాసి సమాజం మొత్తం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు, స్వార్థపూరితమైన ఆలోచనలు చేస్తుందన్నారు. బీసీలుగా ఉన్నవారిని ఎస్టీ జాబితాలో కలుపుతామని ప్రగల్భాలు పలికే పాలకుల్లారా ఒకసారి ఆలోచించి ప్రస్తుతం ఆదివాసులకు ఉన్న రిజర్వేషన్ ఎంత? ఉన్న 6% రిజర్వేషన్ ఆదివాసులకు సరిపోవటం లేదని ఇలాంటి పరిస్థితుల్లో జీవో 52 ద్వారా రూ.50 లక్షలు అభివృద్ధి చెందిన మైదాన ప్రాంత గిరిజనేతర కులాలను కలపడం వల్ల అరకొరగా అందే రిజర్వేషన్ అదికూడా ఉండబోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం పేరుతో ఆదివాసీలను జల సమాధి చేస్తున్నారు. మరోపక్క ఆదివాసి నిరుద్యోగులకు ఉద్యోగులకు సంబంధించిన గుండెకాయ లాంటి జీవో నెం.3ను రద్దు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకుండా ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. కొత్త కులాలను కలుపుతూ చేసిన అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## 31న మన్యం రాష్ట్ర బంద్ జయప్రదం చేయండి



రంపచోడవరం, మార్చి 27, ప్రభాతవార్త

స్థానిక రంపచోడవరంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో కంగల శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఏక సభ్య కమీషన్ నియమిస్తూ జి.ఓ నెం.52 జారిచేసి బోయవాల్మీకి బొంత ఒరియా తదితర బీసీ కులాలను ఎస్టీల్లో చేర్చాలన్న ఓటు బ్యాంకు రాజకీయాలను తిరస్కరించాలని, రిజర్వేషన్ల విధానాన్ని రద్దు చేస్తున్న పాలకుల కుట్రలను తిప్పి కొట్టాలని, అసెంబ్లీ తీర్మానం సమయంలో సినిమా చూస్తున్నటువంటి ఏడు మంది గిరిజన ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ప్రతి ఆదివాసి బిడ్డ వచ్చి బంద్ జయప్రదం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, విద్య సంస్థలు బంద్ పాటించాలని, ఆటో, రవాణ రంగాలలో కూడా బంద్ చేయాలని వ్యక్తులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోతా రామారావు, జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లె రెడ్డి, విద్యాసాగర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీక బుల్లి కొండలు దొర, బీజేపీ మహిళా మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం సత్య నారాయణమ్మ, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వంజం జోగారావు, జనసేన నాయకులు కుంజం సిద్దు, ఆదివాసీ ఉద్యోగుల సంఘ నాయకులు పోడియం పండుదొర, కత్తుల ఆదిరెడ్డి, ఆదివాసీ సాంస్కృతిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడకం ప్రసాద్, జిల్లా అధ్యక్షులు కోసు అచ్చిబాబు, కారం రామన్న దొర, సంక్షేమ పరిషత్ నాయకులు కుర్సం పకీరుదొర, వరలక్ష్మి, వంతు బాలకృష్ణ, విద్యార్థి సంఘం నాయకులు తోడం వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కంగల అబ్బాయి దొర, వివిధ పార్టీల నాయకులు, వివిధ ఆదివాసీ సంఘ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో

## ఆదర్శంగా నిలిచిన సీఎం జగన్

యలమంచిలి, మార్చి 27 ప్రభాతవార్త



అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం డ్వాక్రా సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. డ్వాక్రా మహిళలకు చిరస్థాయిగా నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేశారని మది ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ పూర్తిగా జరిగేలా చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చినటువంటి వారి మీద పెద్ద మొత్తంలో వడ్డీ పడిందని వాటిని జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే పూర్తిగా వడ్డీ రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చారిత్రాత్మకమైన సంక్షేమ ఫలాలను. పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి మంచినీటిని అందించే విధంగా రూ.100 కోట్లతో మంచినీరు ప్రాజెక్టును కూడా ప్రారంభించారని అది కూడా త్వరలోనే పూర్తవుతుందని తెలిపారు. మహిళలు తమతో తాము శక్తివంతులై ప్రతిదాంట్లో ముందు వరుసలో ఉండే విధంగా వారికి చేదోడు వాదోడుగా ముఖ్యమంత్రి అన్ని పథకాలను చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ యలమంచిలి మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మెప్మా పిడి. డ్వాక్రా సంఘాలు మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవం



భీమునిపట్నం, మార్చి 27, ప్రభాతవార్త

ప్రపంచ రంగస్థల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 27 న ప్రపంచవ్యాప్తంగా రంగస్థల కళాకారులచే జరుప బడుతున్న ఉత్సవమని ఇది 1961లో ఇంటర్నేషనల్ థియేటర్ ఇన్స్టిట్యూట్ వారిచే ప్రారంభించబడిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా క్యాలెండర్ ప్రకారం ఈ ప్రపంచ రంగస్థల దినోత్సవం నిర్వహిస్తున్నామని ఒకటవ వార్డు జీవిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలిపారు. కాలాన్ని, ప్రదేశాన్ని బట్టి, సంస్కృతిని బట్టి నాటక రూపం మారుతుందేగాని అంతర్లీనంగా దాని మూలసూత్రం మాత్రం అందరికీ ఒక్కటే ఉంటుందని అందువల్లే నాటకం బహుళాదరణ పొందిన రంగస్థల ప్రక్రియగా విరసిల్లుతుందని ప్రస్తుతమున్న నాటకం కాలక్రమేణ రూపం మార్చుకుంటూ విశ్వజనీయమయ్యిందని దాని గుర్తుగానే ప్రపంచ రంగస్థల దినోత్సవం పుట్టిందని అందరికి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ నాటకాలు ప్రదర్శింప చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక ఛాత్రోపాధ్యాయులు మద్దు ప్రవలిక, కుమ్మరి శృతి, సవర రాజేశ్వరి, నవగాప్పు స్వాతి పాల్గొన్నారు.

## గ్రూపు సభ్యులకు ట్రాక్టర్, పవర్ టిల్లర్ పరికరాల పంపిణీ

యలమంచిలి, మార్చి 27 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తేరుపల్లి ఆర్బికె పరిధిలో గల బురద మాంబ (సిహెచ్సి) కస్టమ్ హైరింగ్ సెంటర్ (గ్రూపు సభ్యులు ప్రభుత్వ రాయితీపై యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు ట్రాక్టర్, పవర్ టిల్లర్ పరికరాలను గ్రూపు సభ్యులకు అంద జేశారు. ట్రాక్టర్కు ప్రభుత్వం రాయితీ 392.000 పవర్ టిల్లర్కు ప్రభుత్వ రాయితీ 70.000 ప్రభుత్వం నుండి అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువీ రమణమూర్తిరాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రతి గ్రూపు సభ్యులు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గ్రూపు సభ్యులు ఎమ్మెల్యేకి ప్రభుత్వానికి గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఏడిఏ రవిప్రకాష్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సిహెచ్సి గ్రూప్ గురించి వివరించారు. పెండింగ్లో ఉన్న ప్రతి గ్రూపుకు తప్పని సరిగా ప్రభుత్వం రాయితీతో ఇచ్చే వ్యవ సాయ పని ముట్లు అందేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపాలిటీ చైర్పర్సన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద, వైస్చైర్మన్ నాగేశ్వర రావు, గుప్తా, పట్టణ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు యర్ర దొర, ఏడిఏ రవి ప్రకాష, ఏవో ఉమాదేవి వివిఏ ప్రవీణా, రైతు తుమ్మపాల శ్రీను, ఏఈఓ ఉదేవుడు రైతులు పాల్గొన్నారు.

## 104 నూతన అంబులెన్స్ వాహనాలు ప్రారంభం

### పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ వర్మ మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి

యలమంచిలి, మార్చి 27 ప్రభాతవార్త



వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలోని మండల కేంద్రాల్లో పీహెచ్సీలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు వెళ్లి పరీక్షలు చేయించుకునే అవసరం లేకుండా ప్రతి గ్రామంలోనూ 104 వాహనం ద్వారా వైఎస్సార్ ఫిజీషియన్ కాన్సెప్ట్లో భాగంగా 104 వాహనంలో ఒక డాక్టరు పిహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొని గ్రామంలోని రోగులకు బీపీ షుగర్, రోగులను పరీక్షించి వారికి మందులను ఇచ్చే విధంగా రూపొందించిన ఈ వాహనాన్ని సోమవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలోనూ వైద్య సౌకర్యం అందించే విధంగా ఆలోచన చేసి 104 వాహనం ద్వారా మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. గ్రామాలలోని వైద్య సౌకర్యం అందించే కార్యక్రమం చేపట్టడం గ్రామాల్లో ఉండే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, డా.బి.ఎం.ఎన్.సుగుణ, ఎంపిహెచ్ఈఓ డి నెహ్రూ, హెల్త్ సూపర్వైజర్లు కే గణేష్ ఎస్ రాజా, ఏఎన్ఎంలు ఆర్ఎస్ జి.రేవతి, రామలక్ష్మి, వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంతల



చింతపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

గిరిజన చట్టాలు, హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాటానికి గిరిజనులందరూ ముక్తకంఠంతో ఉద్యమించి గిరిజనులకు సహాయ సహకారాలు అందించాలని అల్లూరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంతల సుబ్బారావు, ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి వీరన్న పడాల్ (బాబులు) ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర సూరి బాబులు అన్నారు. సోమవారం ఆ పార్టీ కార్యాలయం నుంచి హనుమాన్, జంక్షన్, రంగా సెంటర్ మీదుగా పాత బస్టాండ్ కూడలి వరకు బోయ వాల్మీకులు, బెంతి వరియాలను గిరిజన కులాలలో కలిపి గిరిజనులకు అన్యాయం చేయడం ఈ ప్రభు త్వానికి తగదని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులు కాలరాస్తుంటే గిరిజన ప్రజాప్రతినిధులు చట్టసభలలో మాట్లాడకుండా ఉండటం సబబు కాదన్నారు. గిరిజన కులాల జాబితాలో చేసే తీర్మానాన్ని వ్యతిరేకించ వలసిన అవసరం ఉందన్నారు. ఎమ్ఎల్ఏ రాజీనామా చేయాలని ఎంపి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 31న నిర్వహించ తలపెట్టిన మన్యం బంద్కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందనీ, గిరిజనులు చేపట్టే ప్రతి ఉద్యమానికి కాంగ్రెస్ పార్టీ ముందుండి ఉద్యమం నడిపిస్తుందని గిరిజనులకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లకే వెంకటరమణ, ఆ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మర్రి గురుమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, కారే శ్రీను,బోజ్జన్న, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు రీమల రాజేష్, ఆ పార్టీ జీకే వీధి మండల అధ్యక్షుడు కిలో చిరంజీవి ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు





నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం కొరుప్రోలు గ్రామంలో గల నూతన సచివాలయ భవనాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. నలభై లక్షల విలువతో కట్టిన భవనంను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గత ప్రభుత్వం హయాంలో జరగని అభివృద్ధి నేడు కొట్టొచ్చినట్లు కన్పిస్తుందన్నారు. ప్రజల సమస్య సత్వరపరిష్కానికే సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వినూత్నంగా చేపట్టారన్నారు. దాని ఫలితాలు నేడు గ్రామాలలో స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. అనంతరం జగనన్న ఇళ్ళకాలనీల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేపట్టారు. ఎంపిడివో శ్రీరామచంద్రమూర్తి, ఈవోఆర్డీ జి.సత్యన్నారాయణ, కార్యదర్శి రామలక్ష్మి, ఇన్చార్జ్ సర్పంచ్ కొరపాటి గోపాలం ఎంపిటిసి వెంకటలక్ష్మి, పిఏసిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, మాజీ ఎంపిటిసి చేకూరి వరహాలరాజు, మాజీసర్పంచ్ పుట్టా సుధాకర్, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## నూతన 104 వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నక్కపల్లి, మార్చి 27, ప్రభాతవార్త



వైద్యరంగానికి పెద్దపీట వేస్తూ నూతన ఒరవడి సృష్టిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబురావు అన్నారు. సోమవారం కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద 3 నూతన 104 వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఇటువంటి విప్లవాత్మకమైన పాలన సాగిస్తున్న జగనన్నకు మనమందరం రుణపడి ఉండాలని ఆయన అన్నారు. ఈ నూతన అత్యాధునిక సాంకేతికత కలిగిన ఈ 104 వాహనాలు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్లినిక్ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ మారుమూల గ్రామాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తాయని తెలిపారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్లో డాక్టర్ అందుబాటులో ఉంటారని ఇక ప్రతి ఒక్కరూ కూడా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, థైరాయిడ్, పక్షవాతం గుండెజబ్బులు, ఫిట్స్, స్త్రీల వ్యాధులు, పిల్లల గురించి ఆందోళన చెందకుండా ఈ క్లినిక్ వద్ద తగిన పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకొని డాక్టర్ సలహాలు, సూచనలు పొందాలని తెలిపారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీధర్, సర్వసిద్ధి, పాయకరావు పేట, పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డా.వి.విద్యా సాగర్, డా.వి.పద్మిని, డా.రాజేశ్వరి అలాగే ఆరోగ్య విస్తరణ అధికారులు తంటపురెడ్డి నాగేశ్వరరావు, జి.వి.రమణ, శ్రీనివాసురావు, హెల్త్ సూపర్వైజర్ కె.నాగేశ్వరరావు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ ఎస్.రాయవరం, పెనుగోల్లు క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, డి.దేవరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ మాట అని ఉంటే 2014లోనే సీఎం జగన్ అయ్యేవారు

### వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, మార్చి27,ప్రభాతవార్త

డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాం అనే హామీని 2014 లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చి ఉండుంటే ఆనాడే ఆయన ముఖ్యమంత్రి అయ్యి ఉండేవారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరులో శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆధ్యాత్మిక కేంద్రంలో సోమవారం వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా మహిళలని అత్యంత ఘోరంగా మోసం చేశారని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో మేనిఫెస్టోలో డ్వాక్రా అక్క చెల్లెమ్మల రుణాలను మాఫీ చేస్తామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి నేటి వరకు మూడు విడతలుగా అక్కాచెల్లెమ్మలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చారంటే దాని కట్టుబడి ఉంటారనడానికి ఇది ఒక నిదర్శనమని తెలిపారు. 25 వేల కోట్లకు పైగా ఉన్న డ్వాక్రా రుణాల అప్పులను నాలుగు దఫాలుగా మాఫీ చేస్తానని చెప్పిన జగన్ ఇప్పటి వరకూ మూడు దఫాలుగా అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఇది చాలా గొప్ప విషయమని ఆమె తెలిపారు. ఒక పాడేరు మండలానికి రూ.82 లక్షలు వరకు రావడం జరిగిందని అన్నారు. ఈ సభలో సీఎం ఫొటోకి ఎమ్మెల్యే మహిళలు పాలాభిషకం చేశారు. అనంతరం లబ్ధిదారులకు చెక్ను అందజేశారు. పి.మురళి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తూటంగి సూరిబాబు, పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి, సర్పంచ్లు సీదరి రాంబాబు, ఈశ్వరరావు, వైఎస్సార్సీపీ నాయకులు ఎస్వీ రమణ, కన్నా పాత్రుడు, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బసవన్న దొర, మంగ్లన్నదొర, ఎంపిటిసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ఉపాధి ప్రామాణికంలో కంప్యూటర్ దే కీలక పాత్ర

భీమునిపట్నం, మార్చి 27, ప్రభాతవార్త



భీమిలి మండలం తాటితూరు హైస్కూల్లో సోమవారం ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ కార్యక్రమం కరుభోతు సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ భాగం స్వాతి సుధాకర్ విచ్చేసి పిఎంజి దిశపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ ఇంటా ఈ సాక్షరత కలిగి ఉండాలనే ఉద్దేశంతో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ అనే నూతన విద్యా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అర్హత కలిగిన ప్రతీ ఇంటి నుంచి ఒకరి చొప్పున గ్రామీణ ప్రాంతాల్లోని ఆరుకోట్ల మందికి డిజిటల్ అక్షరాస్యతను అందించుట దీని ప్రధాన ఉద్దేశం అని ఈ కంప్యూటరైజ్డ్ విద్యను 14-60సం వయసు కలిగిన వారు ఎవరైనా అభ్యసించవచ్చని ఈ చక్కటి అవకాశం వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులు కూడా ఈ పిఎంజి దిశ శిక్షణ పట్ల మక్కువ చూపడం పట్ల నిర్వాహకుడు సురేష్ చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎంజి దిశ శిక్షకుడు కరుభోతు సురేష్ తాటిపూడి పైడిరాజు పాల్గొన్నారు.

## గంజాయి రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు ప్రోత్సాహం

### జిల్లాలో రూ.15 కోట్లతో ప్రత్యామ్నాయ పంటలకు ప్రతిపాదనలు -వ్యవసాయ, ఉద్యాన, పోలీస్, డ్వామా అధికారులతో కమిటీలు : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి27,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో గంజాయి సాగు పూర్తిగా నిర్మూలించే దిశలో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో బాగంగా గంజాయి సాగుకు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించి గతంలో గంజాయి సాగు చేసిన రైతులను, మావోయిస్టులను ప్రత్యామ్నాయ పంటల ద్వారా ఆర్ధికంగా లబ్ది చేకూర్చటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సోమవారం కలక్టరేట్ నుండి సంబంధిత అధికారులతో కలక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి సతీష్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమిత్ కుమార్ ప్రతి మండలంలో గ్రామం ప్రాతిపదికన లబ్ధిదారు పేరు వేయదలచిన పంట, విస్తీర్ణం తదితర వివరాలతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, డ్వామా ఎపిడిలు పోలీస్ సహకారంతో కమిటీగా ఏర్పడి సంతకాలు చేసి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. జిల్లా ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ వివిధ అంచనాల ప్రకారం సుమారు 13 వేల ఎకరాలలో గంజాయి సాగు ఉనదవచ్చని, 50 శాతం పైగా సాగును అందరి సహకారంతో పోలీస్ శాఖ నాశనం చేయడం జరిగిందిని తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ సీజన్ ప్రారంభం నుండే ఈ కార్యక్రమాలు చేపట్టాలని, సీజన్ దాటితే ఉపయోగం ఉండదని, ఈ విషయాన్ని గుర్తించి సంబంధిత సిబ్బంది, అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. శిక్షణా కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, మండలాల నుండి జిల్లా వ్యవసాయాధికారి బి.ఎస్.ఎస్. నంద్, జిల్లా ఉద్యానాధికారి రమేష్ కుమార్, డ్వామా పిడి రమేష్ రామన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి 27 ప్రభాతవార్త

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో జిల్లాకు కొత్తగా మంజూరైన 104 అంబులెన్సులను పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉన్నారని చెప్పారు. ఒక డాక్టరు సచివాలయం పరిధిలో వైద్యసేవలు అందించేలా చర్యలు చేపట్టామని అన్నారు. అంగన్వాడీ సెంటర్లు సందర్శించి రక్తహీనతతో బాధ పడుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వైద్యం అందిస్తారన్నారు. అరకు, చింతపల్లి ఏరియా ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 15 మందికి సికిల్ సెల్ ఎనిమియాను గుర్తించామని మెరుగైన వైద్యంతో పాటు పింఛనులు అందించడానికి చర్యలు చేపట్టామని అన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్య సేవలకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలోని ప్రతీ మండలానికి రెండు 104 అంబులెన్సులు ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ జిల్లాకు 35 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని, ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా ఇంటింటికి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. జి.కె.వీధి (ధారకొండ)కు అరకువ్యాలీ, ముంచింగ్పుట్టు, పాడేరు మండలాలకు కొత్త అంబులెన్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. పాడేరులో మరొక అంబులెన్సు రిజర్వులో ఉంటుందని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, డిటిసిఓ డా.టి.విశ్వేశ్వర నాయుడు, ఎంపిపి ఎస్.రత్న కుమారి, 104 జిల్లా మేనేజర్ ఎన్.మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.వి.పాలెంలో పౌష్టికాహార వారోత్సవాలు

ఆనందపురం, మార్చి 27, ప్రభాతవార్త



ఆనందపురం మండలం లొడగలవానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ లొడగల రమణ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి మహిళ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు ఐరన్ ఎక్కువగా ఉండే ఆకుకూరలు, రాగిజావను తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో దొరికే కాయగూరలు, బెల్లం ఉండలు రాగి పిండిలో ఎక్కువ పోషకాలు ఉంటాయన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పివి.వి.రత్నం మాట్లాడుతూ పౌష్టికాహారంపై అవగాహన పెంచాలన్నారు. బలమైన ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనురాధ, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రంలో ఇంటర్ విద్యార్థికి అస్వస్థత



యలమంచిలి, మార్చి 27 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రంలో సోమవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు హాజరైన నక్క దేవిక పరీక్ష జరుగుతున్న సమయంలో అస్వస్థతకు గురవడంతో వెంటనే పోలీస్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ సిబ్బంది త్వరితగతిన స్పందించి సదరు విద్యార్థిని గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించారు.

## పౌష్టికాహార లోపాన్ని అధిగమిద్దాం...

### అవగాహనతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుదాం

### -కిటుముల సర్పంచ్ రమణమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి

చింతపల్లి, మార్చి 27, ప్రభాతవార్త



పౌష్టికాహార పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. పౌష్టికాహార లోకాన్ని అధిగమిద్దాం.. అవగాహనతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు సహకరిద్దామంటూ ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ పరిధిలోని బౌడ గ్రామంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీలు ఆ సెక్టార్ సూపర్వైజర్ కే విజయ కుమారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేసి పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిలో భాగంగా ఐసిడిఎస్ కిటుముల సెక్టార్ సూపర్వైజర్ విజయ్కుమారి ఆధ్వర్యంలో బౌడ గ్రామంలో సోమవారం నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె సెక్టారు పరిధిలోని అంగన్వాడీలు చిరుధాన్యాల (మిల్లెట్స్)తో తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను ఆ పంచాయితీ కార్యదర్శి శివతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహిస్తూ తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో తాను భాగస్వామిని కావడం సంతోషంగా ఉందన్నారు. గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు వనుము పద్మ, వైకాపా నాయకుడు పోతురాజు, ఎంఎల్హెచ్పి కే సౌజన్య, స్థానిక ఉపాధ్యాయుడు, ఎం.రమణమూర్తి డిజిటల్ అసిస్టెంట్ వి.జయశ్రీ, బౌడ అంగన్వాడీ కార్యకర్త కృష్ణవేణి, సెక్టార్ పరిధిలోని మిగిలిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా ప్రభుత్వం వస్తే మత్స్యకారులకు జెట్టి హామీ : మాజీ ఎమ్మెల్యే అనిత



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మత్స్యకారు లకు జెట్టి నిర్మాణం పక్కగా ఏర్పాటు చెయిస్తానని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ఆమెను కలిసిన మత్స్యకార నాయకులు పలు మత్స్య కార సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ మత్స్యకారులు పార్టీ ఆవిర్భం నుండి పార్టీ అండగా ఉన్నారనీ, మత్స్యకారులుకు అనేక ప్రభుత్వ పథకాలు, గ్రామాలు నుండి సముద్ర తీరానికి రోడ్లు, తీరంలో మత్స్యకారులకు భవనాలు నిర్మాణం చేసి, మత్స్యకారులకు 50 సం.కే పింఛను ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని చెప్పారు. రానున్న ఎన్నికలలో తెదేపా ప్రభుత్వం రావటం తథ్యమన్నారు. మత్స్యకారులు అందరికీ తెదేపాతో అభి వృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార సంఘ నాయకులు కొవిరి వెంకటేష్, పేర్ల శ్రీని వాస్, వాసుపల్లి శివ, సిరిపిల్లి అప్పలరాజు ఉన్నారు.

### బెంతు ఒరియాలు, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ

## శాసనసభ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ 31న మన్యం బంద్

### భవిష్యత్తు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బందును విజయవంతం చేయండి: గిరిజన సంఘం మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ

గూడెంకొత్తవీధి, మార్చి 27 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం బెంతు ఒరియా బోయ వాల్మీకులను, ఎస్టీ జాబితాలో చేరుస్తూ శాసనసభ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ 31న మన్యం బందుకు పిలుపునివ్వడం జరిగిందని గిరిజన సంఘం మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ తెలిపారు. గిరిజనులను నమ్మబలికి మోసం చేస్తున్నారని ప్రభుత్వానిది సరైన నిర్ణయం కాదని మండిపడ్డారు. ఓటు బ్యాంకు కోసం ఇతరులను ఎస్టీ జాబితాలో చేరిస్తే భవిష్యత్తులో గిరిజన ప్రజలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలందరూ ఆ విషయాన్ని గమనించి వివిధ శాఖల ఉద్యోగులు, వ్యాపార వాణిజ్య సంస్థలు, గిరిజనులు మేల్కొని బందుకు మద్దతు పలకాలని కోరారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు ముర్ల చంటిబాబు, రామారావు, లకే రామచంద్రరావు పాల్గొన్నారు.

# రాక్షసపాలన పోవాలి సైకిల్ రావాలి

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్ బహిరంగసభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

**గోరంట్ల, మార్చి 27 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువుకట్ట వద్ద విడిది కేంద్రం వద్ద ఉదయం అశేష జనం, తెలుగువేశం పార్టీ నియోజకవర్గం టిడిపి నాయకులు, శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారధి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టిడిపి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, జిల్లా నలుమూలల నుండి పలువురు టిడిపి ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర ప్రారంభించి రెడ్డిచెరువు కట్ట చలమయ్యగారిపల్లి జీనవాండ్లపల్లి వద్ద వరకు పాదయాత్ర కొనసాగిస్తూ తిప్పరాజుపల్లి వద్ద మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం 3 గంటలకు అక్కడి నుండి గోరంట్ల పట్టణంలో ప్రారంభం కాగా పెద్ద పెద్ద గజమాలలతో గులాబీ పూల వర్షంతో పట్టణ ప్రజలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప యాపిల్ గజమాలతో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి పట్టణంలోని చౌడేశ్వరి టెంపుల్ వద్ద గజమాలతో మరియు బస్టాండ్ సర్కిల్‌లో గజమాలతో కేరింతలతో భారీ బహిరంగసభ వరకు అశేష జనవాహిని మధ్య లోకేష్ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర మొదట ప్రారంభించినప్పటి నుండి లోకేష్ అశేష జనవాహిని మధ్య నుండి చిరునవ్వుతో ప్రజలను అభివాదం చేస్తూ వచ్చారు. గుమ్మయ్యగారిపల్లి వద్ద టిడిపి కార్యకర్త నారాయణస్వామి ఇంటి వద్ద భారీ బహిరంగసభలో తొలుత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే బికె పార్ధసారధి జగన్ ప్రభుత్వ అరాచక పాలనపై తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకు పెడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అతని తమ్ముళ్లు గోరంట్ల మండలంలో సొంత పార్టీ నాయకులపైనే కేసులు బనాయించి జైలుకు పంపించిన ఘనత శంకర్‌నారాయణదేనని అతని సోదరుడు నియోజకవర్గం పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల నుండి ఒక్కొక్క లేఅవుట్‌కు సొమ్ము ముట్ట చెప్పండి లేఅవుట్ వేయడానికి వీలు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ పాదయాత్ర 700 మైలురాయి కూడా పూర్తి చేశామని పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి జగన్ ప్రభుత్వం ఎంత ఇబ్బందులు పెట్టి మైకులు స్టూళ్ల లాక్కున్నా యువగళం పాదయాత్ర ఆగదని, ఈ పాదయాత్ర దెబ్బకు తాడేపల్లి ఇళ్లు దద్దరిల్లిందని ఇది పాదయాత్ర కాదు ఇక నుండి దండయాత్ర అని గతంలో జరిగిన ఎన్నికలను బట్టి చూస్తే జగన్ ప్రభుత్వానికి పతనం మొదలైందని రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్‌రెడ్డి పాలనకు బలం తగ్గిపోయిందని, తమ పార్టీ ఎమ్మెల్యేలు జగన్ పాలనకు విసుక్కుంటున్నారని, జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పుడూ రెండు బటన్లు నొక్కుతాడని పైన బటన్ నొక్కితే పది రూపాయలు ప్రజలకు అందితే బల్ల కింద బటన్ నొక్కితే అదే ప్రజల నుండి వంద రూపాయలు లాక్కుంటున్నాడని, జగన్ ప్రభుత్వ పాలనలో తిరుమలలో గంజాయి దొరికే పరిస్థితి ఏర్పడిందని, పండించిన పంటలకు గిట్టుబాటు లేకున్నా గంజాయిలోను అప్పుల్లోను ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 స్థానంలో వుందని, జగనన్న కానీలల్లో అవినీతి ఎక్కువైందని, నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చివరికి క్వాటర్ బాటిల్ ధర కూడా పెంచేశాడని, ఇలాంటి జగన్ అవినీతి ప్రభుత్వ పాలనకు భరతం పట్టాలనే పాదయాత్ర మొదలు పెట్టానని

ఇక జగన్ పని అయిపోయిందని, జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లోనే వీరి పతనం మొదలైందని బహిరంగసభలో లోకేష్ ప్రసంగం ఆద్యంతం జగన్‌పై వ్యంగ్యంగా విరుచుకుపడుతూ మనకు మన పార్టీ నాయకులకు జగన్ సంబంధించిన ఎమ్మెల్యేలు పెట్టిన ఇబ్బందులను వడ్డీతో చెల్లించే సమయం ఆసన్నమైందని ఎవరిని విడిచి పెట్టే పరిస్థితి లేదంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార క్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు

## -పార్టీ మారినవారు తమ పదవులకు రాజీనామా చేసి మారాలి - నాడు జగన్మోహనరెడ్డి, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలిచిన విషయం గుర్తుంచుకోవాలి -ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి




**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంతో చంద్రబాబు సిద్ధహస్తుడని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) ధ్వజమెత్తారు. నగరంలోని మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం ఆర్కే విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో చంద్రబాబు లాంటి దిగజారుడు రాజకీయలు చేసే నాయకుడు మరొకరు లేరని విమర్శించారు. ఒ క పార్టీ గుర్తుపై గెలిచి వేరే పార్టీ మారాలనుకునే వారు కనీసం ఇంగితజ్ఞానం, నైతికత, విలువలు పాటించి వారు పొందిన పదవులకు రాజీనామా చేసి పార్టీ మారడం కనీస రాజకీయ దర్మం అన్నారు. నాడు జగన్మోహనరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడిన సమయంలో తనతోపాటు తనవెంట వచ్చిన వారితో రాజీనామాలు చేసి మరలా ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారని గుర్తుంచుకోవాలన్నారు. సిఎ జగన్మోహనరెడ్డి రాజకీయాల్లో నైతికత, విలువలు పాటించబట్టే జనం జగన్ వెంట నడిచారన్నారు. వైసీపీ తరుపున గెలిచి పార్టీకి ద్రోహం చేసిన నలుగురు ఎమ్మెల్యేలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేస్తే వారు ఎలాంటి ప్రలోభాలకు గురికాలేదనుకోవచ్చునని అలా కాకుండా రూ.కోట్లకు అమ్ముడు పోయి ప్రలోభాలకు లొంగిపోయి అర్ధం లేని విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో ఎంతగా దిగజారుతారనే ఎదానికి నిదర్శనం ఎలాంటి బలం లేని తెలంగణాలో ఎమ్మెల్సీని కొనుగోలు చేస్తూ పట్టుబడడమేనన్నారు. మంగళగిరిలో మూడు శాఖల మంత్రిగా ఉన్న కుమార్డు లోకేష్‌ను గెలిపించుకోలేని చంద్రబాబు తాను మరలా గెలిచి సీఎం అవుతాడనుకోవడం భ్రమేనని ప్రజలు సైతం గుర్తించారన్నారు. రాజధానిలో ఇన్‌సైడింగ్ ట్రేడింగ్‌తో కావాల్సిన వారికి కావాల్సినట్లు వేలాది ఎకరాలు రైతుల భూమిని కట్టబెట్టి కోట్ల రూపాయలు దోచుకున్న చంద్రబాబు ఆ డబ్బుతో ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు మీద నమ్మకం లేదు కాబట్టే రాజధానిలోని తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో 2019లో వైసీపీ ఘన విజయం సాధించిందన్నారు. చంద్రబాబుకు 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, ఇవే చివరి ఎన్నికలను చంద్రబాబుతో టిడిపి నాయకులు గుర్తుంచుకుంటే మంచిదన్నారు.

# సీమలో రైల్వే డబ్లింగ్ మార్గాన్ని తనిఖీలు నిర్వహించిన భద్రత కమిషనర్

## తొలిసారిగా బేతంచెర్ల-మల్కాపురం - సెక్షన్‌లో 117 కి.మీ.లకు తాకిన వేగం



సీమలో పూర్తైన డబ్లింగ్ రైలు మార్గాన్ని తనిఖీలు నిర్వహిస్తున్న సిఆర్ఎస్ ప్రన్జీవ్ సక్సేనా

**గుంతకల్లు రైల్వే, మార్చి 27 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-డోన్-నంద్యాల సెక్షన్, నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురం రైల్వే సెక్షన్‌లో రైళ్ల గరిష్ట వేగం 117కి.మీలకు చేరుకుని సరికొత్తరికార్డు నమోదు చేసింది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గం 404 కిలోమీటర్ల డబ్లింగ్‌రైలు మార్గం ప్రాజెక్టును రైల్వే బోర్డు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,63 కోట్ల రూపాయలతో నిర్మించేందుకు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రాజెక్టుకై రూ.364 కోట్ల రూపాయలను కేటాయించింది. రైల్వే నిర్మాణాల విభాగాలు సమిష్టి కృషి ఫలితంగా తాజాగా బేతంచెర్ల-రంగాపురం-మల్కాపురంరైల్వే స్టేషన్ల మధ్య 25.285 కిలోమీటర్ల బ్రాడ్ గేజీ డబ్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేశారు. రైల్వే భద్రతా నిబంధనల మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ ప్రన్జీవ్ సక్సేనా, సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు, గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకట రమణారెడ్డి, అదనపు డిఆర్ఎం యు.సుధాకర్‌లతోపాటు డివిజన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లతో కలిసి ఈ స్టేషన్ల మధ్య విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. రైలు మార్గం పటిష్టత, బ్యాలెష్టు, లెవెల్ క్రాసింగ్‌లు, వంతెనలు, ఆర్‌యుబిలను స్వయంగా పరిశీలించి తగు సలహా సూచనలిచ్చారు. ఈ క్రమంలో నిర్వహించిన వేగ నిర్ధారణ పరీక్షలలో కనిష్ట వేగం 30 కిలోమీటర్ల నుంచి గరిష్ట వేగం 117 కిలోమీటర్లకు చేరుకుంది. దీంతో డబ్లింగ్ రైలు మార్గం పనుల నిర్వహణపై భద్రతా కమిషనర్ ప్రన్జీవ్ సక్సేనా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నూతన డబ్లింగ్‌రైలు మార్గంపై రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్ల నుంచి చేపట్ట ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పర్యవేక్షిస్తూ వేగాన్ని దశల వారీగా గటలకు 50,80,100,110 కిలోమీటర్ల వరకు రైళ్లను నడిపేందుకు అనుమతులు, గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామం.

# ఆరోగ్యం అందరి హక్కు

## పద్మశ్రీ గ్రహీత డాక్టర్ ఖాదర్‌వలీ



**మంగళగిరి, మార్చి 27, ప్రభాతవార్త :** భవిష్యత్తులో తృణధాన్యాలే మానవులకు ఆహారంగా ఉండబోతునానయని ప్రముఖ ఆహార నిపుణులు పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ అన్నారు. సోమవారం ఉదయం కెఎల్ వర్సిటీలోని ఆర్ అండ్ డి హాల్లో నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిధులుగా హాజరైన డాక్టర్ ఖాదర్‌వలీ, వెంకటేశ్వరావులు. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఫుడ్ టెక్నాలజీ, వ్యవసాయ, బయో టెక్నాలజీ, ఫార్మసీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయా విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకున్నారు. డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ ఆదునిక యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. మాంసాహారం, వరి, గోధుమల వినియోగాన్ని తగ్గించాలన్నారు. పాశ్చాత్య దేశాలవారు ప్రవేశపెట్టిన వరి, గోధుమల వినియోగం వలన ప్రజల అనారోగ్యం బారిన పడుతూన్నరెని ఆందోళన వ్యక్తంచేశారు. వరి, గోధుమలు ఆహారంగా తీసుకోవడ వలన ఒకేసారి శరీరంలోనికి గ్లూకోజ్ మోతాదుక మించి అధికంగా విడుదల అవడం వలన మన శరీరానికి హానీ జరుగుతుందన్నారు. వీలైనంతవరకు బియ్యం, గోదుమలను పాలను ప్రజలు వాడడం తగ్గించాలన్నారు. రానున కాలంలో మానవ మనుగడకు తృణధాన్యాలేనని స్పష్టం చేశారు. వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ భారతీయ ఆహారపు అలవాట్లలో జొన్నలు, రాగులు, అరికెలు పూర్వకాలం నుండి ఉన్నాయన్నారు. మానవుల ఆరోగ్యదృస్ట్యా వ్యవసాయంలో పలు మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ ఖాదర్‌వలీ తృణ దాన్యాలపైన అనేక ప్రయోగాలు చేసినందుకు భారత ప్రభుత్వం తనకు పద్మశ్రీ అవార్డుతో గౌరవించిందని గుర్తుచేశారు. 2023ని మిల్లెట్ ఏడాదిగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం వెనుక డాక్టర్ ఖాదర్‌వలీ కృషి ఎంతో ఉందన్నారు. ఫుడ్ టెక్నాలజీ వ్యవసాయ విభాగాల విద్యార్థులు తమ ఆలోచనలను ఆ దిశగా మార్చుకోవాలన్నారు.

అనంతరం డాక్టర్ ఖాదర్‌వలీని కెఎల్ యూనివర్సిటీ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలం పొఫెసర్ ఉడాక్టర కెఎస్ జగన్నాధరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, వ్యవసాయ విభాగ డైరెక్టర్ డాక్టర్ రత్నప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి ..విషాదంలో రమణయ్యపేట



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

ఇంటి పెరటిలో ఉన్న కొబ్బరి చెట్టు నుంచి కొబ్బరి కాయలు తీయాలని ప్రయత్నించిన ఒక వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన మండలంలోని రమణయ్యపేటలో చోటు చేసుకుంది. వీర్ల సురేష్ (34) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం ఇంటి వద్ద ఉన్న కొబ్బరి చెట్టుకి ఉన్న కొబ్బరికాయలను తీయాలని ఇనుప ఊసను ఉపయోగించాడు. ఆ చెట్టును ఆనుకుని ఉన్న 40 విద్యుత్ లైన్లకు ఈ ఇనుప ఊస తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబసభ్యులు నక్కపల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే సురేష్ మృతి చెందాడని వైద్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే గ్రామమంతా విషాధఛాయలు అలముకున్నాయి. సురేష్‌కు ఒక్క కుమార్తె రెండురోజుల్లో మొదటి పుట్టిన రోజు చేయాలనే ఆనందంలో ఉండగా సంఘటన ఎదురైందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపించారు. భార్య భవ్య సోమవారం ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.శిరీషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అనంత జిల్లాలో ఇద్దరు కీలక నేతలకు అరెస్టు వారెంట్

**అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పకు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. 2019లో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పరువు నష్టం కేసు వేశారు. పరువు నష్టం కేసులో వాయిదాలకు హాజరు కాకపోవడంతో విజయవాడ ప్రజా ప్రతినిధులను విచారణ చేసే కోర్టు అనంతపురం టూ టౌన్ పిఎస్, గోరంట్ల పోలీస్‌స్టేషన్‌కు అరెస్టు వారెంట్లను కోర్టు రెఫెర్ చేసింది.

# ఆలయాల పవిత్రతకు భంగం కల్గించవద్దు అన్ని ఏర్పాట్లతోనే తొలగించాం

## ఎమ్మెల్యే అసెంబ్లీలో ఉంటే విమర్శలా - ధర్మకర్తల మండలి



**శ్రీకాళహస్తి, మార్చి 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం పవిత్రమైన ఆలయం ఇక్కడ పూజా విధానాలు, ఆగమశాస్త్రం ప్రకారం జరుగుతాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న పురాతన ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణాన్ని దేవాదాయశాఖ స్థపతి ఆదేశాలతో చేపట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవివరణ ఇచ్చారు. ఈ ఆలయానికి సంబందించి పలు అంశాలను, ఏకపక్షనిర్ణయాలపై తెలుగుదేశం నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి శివమెత్తారు. తీవ్ర ఆరోపణలు చేసారు. ప్రతిపక్షాలకు ఆహ్వానించక తమ ఇష్టారాజ్యంగా తమ తాబేదారులుగా మారిన అధికార గణం పర్యవేక్షణలో ఆలయం తొలగించటం అలాగే విగ్రహం కింద ఏం ఉన్నాయో ఏమో అనే అనుమానాలు వ్యక్తం చేసారు. ఈ ఆరోపణలపై వైకాపా వర్గాలు భగ్గుమంటున్నాయి. దేశం ఆరోపణలపై శివమెత్తారు. అన్ని ముందుజాగ్రత్త చర్యలతో . .. వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ తదితర అంశాలకు సంబంధించి అంజూరుశ్రీనివాసులు సారధ్యంలోధర్మకర్తల మండలి సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధ ఆలయాల పవిత్రను దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తూరాజకీయం చేయటం తగదని హెచ్చరించారు. ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలపై బురదచల్లే కుహానా రాజకీయాలకు స్వస్తి చెప్పాలన్నారు. ఈ అంశంలో శాసనసభ్యునిపై అసత్య ఆరోపణలు చేయటం తగదన్నారు. వారి వద్ద ఆదారాలుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం లేదా కాణిపాకం వద్ద ప్రమాణానికి సిద్దమా? అని ఛాలెంజ్ విసిరారు. భగవంతుని సేవలో ధర్మకర్తల మండలి నడుచుకుంటుందని నీతి నిజాయితిగా అభివృద్ధి కార్యక్రమాలకుశ్రీకారంచుట్టామన్నారు. తాము చేపట్టే ప్రతి పనికి పారదర్శకత ఉంది. తాము వెచ్చిస్తున్న ప్రతిపైసాకు జవాబుదారం తనం ఉందన్నారు. శ్రీకాళహస్తి పరువుల తీయవద్దని దేశం నాయకునికి హెచ్చరిస్తున్నామన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రజల దృష్టిని మార్చుకొని తమకు అనుకూలంగా మలచుకొనుటకు అధికార పార్టీపై లేని పోని నిందలు మోపుతున్నారని వారి ఎత్తుగడలు ఇక్కడి ప్రజలు సాగనివ్వరన్నారు. ప్రసన్న వరదరాజస్వామి ఆలయ విగ్రహం కింద ఎన్ని నాణ్యాలు లభించాయని? వాటిలో ఎంఎల్‌ఏ కొన్ని తీసుకెళ్ళి హైదరాబాదులో అమ్ముకోవటానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపణలు చేయటాన్ని ధర్మకర్తల మండలి ఖండించింది. ఇక్కడి పునర్నిర్మాణం పనులు స్థపతి ఆదేశాలతోనే చేపట్టినట్లు వివరించారు. మూలవిరాట్ తొలగింపుకు సంబంధించి ఈ నెల 13న చేపట్టనున్నట్లు విస్తృత ప్రచారం చేశామని అన్ని రాజకీయ పార్టీలకు, మఠాధిపతులకు, ధార్మిక సంస్థలకు సమాచారం ఇచ్చామన్నారు. 17న భక్తులు, పురప్రముఖుల సమక్షంలో ధర్మకర్తల మండలి అధికారుల సాక్షిగా పంచనామా చేసామన్నారు. సిసి కెమెరాలతో చిత్రీకరించామన్నారు. తెలుగుదేశం నాయకులకు ఏదైనా సందేహాలుంటే దేవస్థానం వద్దకు వచ్చి పరిశీలించుకోవచ్చునని ఛాలెంజ్ విసిరారు. ఇక ఈ కార్యక్రమాలు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పర్యవేక్షణలో జరిగినట్లు ఆరోపించారు. కానీ ఆ రోజు ఎంఎల్‌ఏ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నారటానికి సాక్షాలున్నాయన్నారు. తాము పారదర్శకతతో పనులు చేస్తున్నామని వరదరాజస్వామి ఆలయంలోని మూల విరాట్టును తొలగించిన సందర్భంగా తీసిన సిసి ఫుటేజిలు, పంచనామా కావాలంటే ఇస్తామన్నారు. తన వద్ద ఆధారాలున్నాయని ప్రకటించిన బొజ్జల సుదీర్‌రెడ్డి ఆధారాలను ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రమాణం చేయగలరా?అని ఛాలెంజ్ విసిరారు.

# శివాలయంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

మండల టీడీపీ అధ్యక్షులు, సీనియర్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ గుండె ఆపరేషన్ అనంతరం ఇంటికి క్షేమంగా చేరుకోవాలని కోరుతూ ఉపమాక శివాలయంలో టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా నాయకుడు క్షేమంగా ఉండాలని కోరుతూ పట్టణ టీడీపీ నాయకులు అల్లాడ సన్యాసిరావు శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు. సన్యాసిరావుతో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించి, ఆరోగ్యం ప్రసాదించాలని పూజలు చేశారు.

# గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ప్రారంభమ య్యాయి. ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా ఆలయాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని చినదొడ్డిగల్లులో పెళ్లిరాట కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో భక్తులు సోమవారం నిర్వహించారు.

# దేవవరం సచివాలయంను తనిఖీ చేసిన దెందుకూరి



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం సచివాలయంను ఎండివో దెందుకూరి సీతారామరాజు సోమవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి పలుసూచనలు చేశారు. ప్రతిష్టాత్మకంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల పరిధిలో జరుగుతున్న ఓటర్ ఆధార్‌లను అనుసంధానం కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పలు సర్వీసులు ఇకెవైసీ, ఎస్‌టిజి సర్వే తదితర సేవలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించేటట్లు కృషి చేయాలన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కార్యదర్శి సాయిలక్ష్మికి సూచించారు. ఇవో ఆర్డీ వెంకటనారాయణ, సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహామూర్తి, తదితరులు ఉన్నారు.



# కొనసాగుతున్న ఓటరు అనుసంధానం



నక్కపల్లి, మార్చి 27 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ అనుసంధాన కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా మండలంలో ఆయాయా సచివాలయాల్లో జరుగుతుంది. తహశీల్దార్ నీరజా, ఎండివో దెందుకూరి సీతారామ రాజు, ఎన్నికల డిటి తాతాచార్యులు ఆధ్వర్యంలో నూటికి నూరుశాతం చేయాలనే ఆలోచనతో సోమవారం కొనసాగింది. మండలంలోని వేంపాడులో కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది, బిఎల్‌వోలు ఓటరు లిస్టులను పరిశీలించి, ఎవరు ఆధార్ సీడింగ్ లేదో గుర్తించి ఆరికి సమాచారం అందించి మూకుమ్మడిగా పూర్తి చేస్తున్నారు. డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు విఆర్వో రమేష్‌లు ఉన్నారు.

# పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47,72 మీటర్లు స్పష్టం చేసిన కేంద్రం



**విజయవాడ, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. పోలవరం ఎత్తు 45,72 మీటర్లని కేంద్రం స్పష్టం చేసింది. ఎత్తు తగ్గింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదన చేయలేదని తెల్చిచెప్పింది. పోలవంం ఎత్తుపై అనుమానాలను వ్యక్తం చేస్తూ రాజ్యసభలో తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీం ద్రకుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు లిఃత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 198 నాటి గోదావరి ట్రిబున్యల్ అవార్డును అనుసరించి పూర్తి రిజర్వాయర్ ఎత్తు 45,72 మీటర్లు అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. పోలవరం ఎత్తు తగ్గింపుపై తమ వద్ద ఎటువంటి సమాచారం లేదని కేంద్రమంత్రి తెలిపారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించే అవకాశం లేదని వివరించారు. ఇటీవల సామాజిక, ప్రచురణ, ప్రసార మాధ్యమాల్లో పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గిస్తున్నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. కేంద్ర జలశకి శాఖే పోలవరం ప్రాజెక్టు ఎత్తు ప్రస్తుతానికి 41.2మీటర్లు మాత్రమే ఉంటుందని ప్రకటించినట్లు సమాచారం తెలిపినట్లు కథనాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఆ కథనాలకు భిన్నంగా పోలవరం ఎత్తు తగ్గించే అవకాశం లేనేలేదని కేంద్రం పార్లమెంటు సాక్షిగా వెల్లడించింది. దీంతో పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై అనుమానాలకు కేంద్రం వివరణ ఇచ్చినట్లయింది. ప్రాజెక్టు ఎత్తు తగ్గించే అవకాశం లేదని స్పష్టమైంది.

# 'మెగా పవర్' ఫస్ట్‌లుక్

రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా మెగాపవర్' ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్‌ఆశీస్సులతో సత్య ఆర్ట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా ఇటీవల ప్రారంభమైన మెగాపవర్ చిత్రం ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు.. శ్రీకల్యాణ్, శశిజంటగా



నటిస్తున్నారు. ఈచిత్రానికి గేదెల రవిచంద్ర దర్శకుడు.. అడబాల నాగబాబు, సాయినిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మాతలు.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు మెహర్ రమేష్, కెఎస్ రవీంద్ర(బాబీ) ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా



దర్శక,నిర్మాతలు మాట్లాడారు.. రామచరణ్ పుట్టినరోజు సందర్భంగా మాసినిమా ఫస్ట్‌లుక్ విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. అలాగే మెగా ఫ్యామిలీ హీరోల సపోర్ట్‌తో ముందుకెళ్తున్నామన్నారు.. ఉగాది రోజున పూజా కార్యక్రమాలతో మొదలైన ఈచిత్రం మొదటి షెడ్యూల్ షూటింగ్ జరుగుతోందన్నారు. మదర్ సెంటిమెంట్‌తో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ అన్నారు.. మంచిసినిమా అవుతుందనే నమ్మకం ఉందన్నారు. మెగా హీరోల అభిమానులు అందరి సపోర్ట్‌మాకు ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.

# శ్రీనివాస్ బెల్లంకొండ ' ఛత్రపతి'

ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ ప్రభాస్,రాజమౌళిల బ్లాక్ బస్టర్ మూవీ ఛత్రపతి రీమేక్‌తో హాపెనింగ్ తెలుగు హీరో శ్రీనివాస్ బెల్లంకొండను బాలీవుడ్‌లో లాంచ్ చేస్తోంది.. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన స్టార్ డైరెక్టర్ వివి వినాయక్ , శ్రీనివాస్ బాలీవుడ్ లాంచ్ ప్యాడ్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సోమవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. రిలీజ్ డేట్‌ను కూడ అనౌన్స్ చేశారు.. ఈచిత్రానికి ఛత్రపతి అని పేరు పెట్టారు.. సమ్మర్ స్పెషల్‌గా మే12న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.. ఫస్ట్‌లుక్ పోస్టర్ శ్రీనివాస్‌ను షర్ట్‌లేకుండా బీస్ట్ మోడ్‌లో ప్రజెంట్ చేసింది.. కండలు తిరిగిన దేహంతో శ్రీనివాస్



కన్పించారు.. ఒక చేతిలో రాగి చెంబుతో నీటిలో నిలబడి , వీపుపూ గాయాలతో కన్పించారు.. మెడ, చేతిపై పవిత్రమైన దారాలను ధరించారు.. పోస్టర్ భీకరమైన మేఘాలు శ్రీనివాస్ పాత్ర యొక్క అగ్రెసి వ్‌ను సూచిస్తున్నాయి.. ఈసినిమాలో పవర్ ప్యాక్‌తో కూడిన పాత్రను పోషించేందుకు శ్రీనివాస్ అద్భుతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు.. వివి వినాయక్, శ్రీనివాస్‌ని యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ప్రెజెంట్ చేశారు. బెల్లంకొండ శ్రీనివాస్ ఇప్పటికే డిజిలర్ వరల్డ్ వైడ్ బిగ్గెస్ట్ స్టార్లలో ఒకరిగా నిలిచారు.. శ్రీనివాస్ ఖూంబర్ (జయ జనకి నాయక హిందీ డబ్బింగ్) రికార్డు 700 మిలియన్ల వ్యూస్‌ను అధిగమించింది.. విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్‌గా విజయవంతమైన చిత్రాలను రూపొందించటంలో పేరుగాంచిన పెన్ స్టూడియోస్ కు చెందిన డాక్టర్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. పెన్ మరుధర్ సినీ ఎంటర్‌టైన్‌మెంట్ ధవల్ జయంతిలాల్ గడా, అక్షయ్ జయంతిలాల్ గడా ఈచిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నారు.. ఒరిజినల్ కథను అందించిన రాజమౌళి తండ్రి కెవి విజయేంద్రప్రసాద్ రీమేక్ వెర్షన్‌కు కూడ రచయిత.. పలు తెలుగు, తమిళ చిత్రాలకు పనిచేసిన ఆలీ షఫీ కెమెరా మెన్‌గా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ అప్ కమింగ్ కంపోజర్ తనిష్క్, బాగ్చి సంగీతం అందిస్తున్నారు.

# 'పరారీ' నుంచి ఎల్ల ఎల్ల సాంగ్

శ్రీ శంకర ఆర్ట్స్ బ్యానర్‌లో గాలి ప్రత్యూష సమర్పణలో యోగేశ్వర్ అతిధి జంటగా, సాయి శివాజీ దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం పరారీ.. జివివి గిరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని



ఎల్లఎల్ల సాంగ్‌ను ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. ఎల్ల ఎల్ల సాంగ్‌నురిలీజ్ చేయటం ఆనందంగా ఉందన్నారు. ఎపుడూ నా క్షేమం కోరే వ్యక్తుల్లో ఈ సినిమా నిర్మాత గిరి అన్న ఒకరు అన్నారు. వ్యాపారంలో రాజకీయాల్లో మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. ఇపుడు వారి అబ్బాయి యోగిని హీరోగా పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు. యోగి సరస్వతి పుత్రుడు అన్నారు. ఈచిత్రంలోప్రొడక్షన్ వ్యాల్యూస్ చాలా బాగున్నాయన్నారు. పాటలుకూడ ఓ రేంజ్‌లో ఉన్నాయన్నారు. సినిమా మార్చి 30న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ అవుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత జివివి గిరి, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, హీరో యోగీశ్వర్ తదితరులు మాట్లాడారు



న్యూ ఫొటో లుక్: జాన్వీ కపూర్

# రామ్‌చరణ్-శంకర్ మూవీ 'గేమ్ చేంజర్'

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ ఆర్‌సి15కి 'గేమ్ చేంజర్' అని టైటిల్‌ను ఖరారుచేశారు. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను రూపొందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఈమూవీ రూపొందుతోంది.. భారీబడ్జెట్‌తో నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ అంచనాలకు



ధీటుగా గేమ్ చేంజర్‌ను నిర్మిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు మార్చి 27 సందర్భంగా గేమ్ చేంజర్ టైటిల్ రివీల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ పాన్‌ఇండియా ఇమేజ్‌కు తగ్గ టైటిల్‌ను స్టార్ డైరెక్టర్ శంకర్ ఖరారుచేశారు.. టైటిల్ రివీల్ అయిన సదరు వీడియో చూస్తే హీరో క్యారెక్టరైజేషన్ లార్జర్ దాన్ లైఫ్‌గా ట్రాన్స్‌పర్మేటివ్‌గా ఉందని తెలుస్తోంది. రామ్‌చరణ్ ఫస్ట్‌లుక్‌ను కూడవిడుదల చేయనున్నారు.

# 'పొన్నియిన్ సెల్వన్ 2' ఆడియో

ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం ఆవిష్కరిస్తున్న విజువల్ వండర్ పొన్నియిన్ సెల్వన్ 2.. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ , మద్రాస్ టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం ఈచిత్రాన్ని భారీస్థాయిలో భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.గత ఏడాది సెన్సేషనల్ హిట్ అయిన హిస్టారికల్ మూవీ పొన్నియిన్ సెల్వన్1కి కొనసాగింపుగా పొన్నియిన్ సెల్వన్2 తెరకెక్కు తోంది.. రెండో భాగంపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో పొన్నియిన్ సెల్వన్ 2 విడుదల కానుంది.. ప్రేమ, పగ, ప్రతీకారం, రాజకీయం, రాజ్యధికారం, వీరత్వం వంటి అంశాల చుటూటన



తిరిగే హిస్టారికల్ మూవీ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన బిటిఎస్ వీడియో, ఆగనందే పాటకు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీ ట్రైలర్ ఆడియో లాంచ్‌ను చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియమ్లంఓ మార్చి 29న ఘనంగా నిర్వహించనున్నారు.. చిత్ర యూనిట్ సహా పలువురు స్టార్స్ ఈ వేడుకలో పాల్గొనున్నారు.. అత్యద్భుతమైన కోటలు, అంతకు మించిన కథ, కథనం, అందులో రాజతంత్రం, ఒకరికి ముగ్గురు హీరోలు, స్క్రీన్ నిండుగా హీరోయిన్లు అంటూ. వేరే లెవల్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కుతోంది.. పొన్నియిన్ సెల్వన్ 2. విక్రమ్, జయం రవి, కార్తి ఐశ్వర్యారాయ్, త్రిష, జయరామ్ తదితరులు కీలకపాత్రల్లో కన్పించనూన్నరు. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా ఈ పాన్‌ఇండియా మూవీ తమిళ, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# ఇది నా ప్రామిస్: నాని

నాచురల్‌స్టార్ నాని మాసియస్ట్ పాన్‌ఇండియా మూవీ 'దసరా'.. ఈచిత్రం కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులుఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. దసరా ట్రైలర్ జాతీయస్థాయిలో ట్రెండ్ అవుతోంది.. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్‌బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 30నవిడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో అనంతపురంలో ధూమ్‌ధామ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రీరిలీజ్ వేడుకలో నాని మాట్లాడారు.. దసరాతో మీ గుండెల్ని హత్తుకునే మాస్ చూపిస్తాను ఇది నా ప్రామిస్ అన్నారు. కళ్లల్లో చిన్న గ్లిట్టర్‌తో విజిల్స్ వేసే ఆనందం దసరాతో ఎక్స్‌పీరియన్స్ చేస్తారన్నారు. దసరా చాలా మనసుకు దగ్గరైనా సినిమా అన్నారు. ఏడాది కాలంపాటు దుమ్ముధూళి చాలా కష్టాలుపడి టీం




అంతా హార్డ్ వర్క్‌చేసిందన్నారు. దసరా లాంటి సినిమాను నిర్మించిన నిర్మాతలకు కృతజ్ఞతలు అని అన్నారు.. ఈసినిమా మన కెరీర్‌లో స్పెషల్ మూవీగా నిలిచిపోతుందన్నారు.. మార్చి 30 ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామన్నారు. కీర్తి సురేష్ మాట్లాడుతూ, ధరణి కత్తిపట్టాడు మార్చి 30న అందరం చూద్దామన్నారు. నాని గొప్ప స్నేహితుడు, సహనటుడు అన్నారు.. ఈసినిమా తర్వాత మీ అందరికీ వెన్నెలగానే గుర్తుంటానని అన్నారు. దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, దసరా లాంటి వండర్‌ఫుల్ ప్రాజెక్టులో నన్ను రిఫర్ చేసిన దసరా కోడైరెక్టర్ వినయ్‌గారికి కృతజ్ఞతలు అన్నారు. దీప్తి మేడమ్‌కు కృతజ్ఞతలు అన్నారు. శ్రీకాంత్‌గారు దేశంలోనే టాప్ డైరెక్టర్‌గా ఎదుగుతారని అన్నారు.

# ఉదయ్‌శంకర్, మేఘా ఆకాష్ కొత్త చిత్రం

ఉదయ్‌శంకర్ హీరోగా కొత్త సినిమా హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్ టెంపుల్‌లో ప్రారంభ మైంది. మన్మోహన్ డైరెక్టు చేస్తున్న ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై డాక్టర్ సౌజన్య అట్లూరి సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీరామ్ క్లాప్ ఇచ్చారు. దినేష్ చౌదరి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈసందర్భంగా హీరో



ఉదయ్ శంకర్ మాట్లాడారు.. హీరోగా తనకు ఇది రెండో సినిమా అన్నారు.. ఈ బ్యానర్‌లో రెండో సినిమా అన్నారు. నిర్మాతతో మరోసారి అసోసియేట్ కావటం చాలా ఆనందంగా ఉంద`న్నారు. ఓ రకంగా ఇది ఫ్యామిలీ మూవీ అన్నారు.. మధునందన్‌తో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా కూడ ఉంటుందన్నారు. అతిత్వరలో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నటుడు మధునందన్, దర్శకుడు మన్మోహన్, నిర్మాత నారాయణరావు తదితరులు మాట్లాడారు .ఏప్రిల్ నుంచి రెగ్యులర్ జరుగుతుందన్నారు.

# 'సిఐ భారతి' షూటింగ్ స్టార్ట్

కింగ్‌డమ్ మూవీస్ పతాకంపై ఘర్షణ శ్రీనివాస్ సమర్పణలో రమణారెడ్డి గడ్డం దర్శకత్వంలో విశాల పసుపూరి నిర్మిస్తున్న చిత్రం సిఐ భారతి.. నరేంద్ర, గరిమా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఈచిత్రం ప్రారంభోత్సవం గ్రాండ్‌గా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి స్క్రిప్టు అందజేశారు. నటుడు ఆలీ తొలిసన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. అనంతరం దర్శకుడు రమణారెడ్డి మీడియాతో మాట్లాడారు.. రొటీన్‌కు భిన్నంగా



ఈచిత్రాన్ని తెరకెక్కించామన్నారు. సిఐ భారతి ఒక పవర్‌ఫుల్ స్టోరీ అన్నారు. ప్రస్తుతం ఆవులు పశుగ్రాసం లేక చెత్తకుప్పల వద్ద పేపర్లు తినే పరిస్థితి చూస్తున్నామనని, దీని గురించి మా చిత్రంలో ఒక ట్రాక్ పెట్టటం జరిగిందన్నారు. మా సినిమా ద్వారా వచ్చే రిటర్న్స్‌లోకొంత భాగం పశుగ్రాసం కోసం కేటాయిస్తామన్నారు.. గతంలో తాను రెండు సినిమాలు చేశానని, ఇక మీదట కూడ కంటి న్యూగా సినిమాలు చేయాలన్న ఆలోచనతో ఉన్నట్టు తెలిపారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 10 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తిచేస్తామన్నారు.. కార్యక్రమంలో సమర్పకుడు ఘర్షణ శ్రీనివాస్, హీరోనరేంద్ర, హీరోయిన్‌గరిమా తదితరులు మాట్లాడారు.



## మహిళలకు గౌరవాన్ని తెచ్చింది జగన్

గార, మార్చి 27 ప్రభాతవార్త:

రాష్ట్రంలో మహిళకు గౌరవాన్ని తెచ్చింది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సోమవారం గారలో ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరిగిన వైఎస్సార్ మూడవ విడత ఆసరా పథకం కింద లబ్ధిదారులకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ గతంలో దేశం పార్టీ చేసిన దగాగా డ్వాక్రా మహిళలకు జగన్మోహన్‌రెడ్డి వారి రుణాలను మాఫీ కోసం నాలుగు విడతలుగా అందించే చేయూత మూడో విడత చెక్కును ఆయన అందజేశారు. ఈనాడు మహిళలకు పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందజేసే ఘనత జగన్‌దేనని భవిష్యత్తులో మహిళలకు మరింత చేయూతను ఇవ్వడం జరుగుతుందని, అలాగే నవరత్నాలను అమలు చేసి బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చింది జగనేనని గత ప్రభుత్వం లాగ కాకుండా పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ సుధాకర్, సర్పంచ్ పృద్వీరాజ్, మార్పు సుజాత, త్రిపురాన వెంకటరత్నం, జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, ఎం.వి.పద్మావతి, పీస శ్రీహరి, ముంజేటి కృష్ణమూర్తి, ఎంపిడిఓ శిమ్మ రామ్మోహనరావు, వెలుగు సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రెడ్స్ ఆధ్వర్యంలో ఎఫ్‌పిసి సభ్యులకు విధులు, బాధ్యతలపై శిక్షణ

కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల బాపూజీ స్వచ్ఛంద సేవా సంస్థ (బ్రెడ్స్) ఆధ్వర్యంలో పాతపట్నం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాలకు చెందిన శ్రీఆకులమ్మతల్లి మరియు గిరి చైతన్య రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సభ్యులకు స్థానిక బ్రెడ్స్ శిక్షణా కార్యాలయంలో సోమవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని బ్రెడ్స్ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ సిబ్బంది నేతృత్వంలో నిర్వహించారు. ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా బి.ఆనందరావు, జె.వి.రమణలు వ్యవహరించారు. ఈ మేరకు శిక్షణకు హాజరైన సభ్యులకు ప్రధానంగా ఎఫ్‌పిసి బలోపేతానికి అవసరమయ్యే యాజమాన్య పద్ధతులు, పుస్తక నిర్వహణ విధులు, బాధ్యతలు తదితర అంశాలపై హాజరైన సభ్యులకు అవగాహన కల్పించారు. ఎఫ్‌పిసి బలోపేతానికి ముఖ్యంగా బిఓడి సభ్యులు మరియు వాటాదారులు కొన్ని రకాలైన వ్యాపారాలు చేపట్టాలని వివరించారు. వ్యాపార మెళకువలు అలాగే ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న పద్ధతుల ద్వారా గిరిజన రైతులు ఎలా దళారీల బారిన పడి మోసాలకు గురౌతున్నారో అవగాహన పెంచారు. పాత పద్ధతులు విడనాడి బ్రెడ్స్ హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ ద్వారా నూతన పద్ధతులు పాటించి ఉమ్మడి అమ్మకాలు, కొనుగోళ్లు జరిపితే ఎఫ్‌పిసికి అధిక లాభాలు చేకూరే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సభ్యులకు అవగాహన కల్పించారు. తద్వారా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సుస్థిర ఆర్థికాభివృద్ధి చెందుతుందన్నారు. అంతకంటే ముందు బ్రెడ్స్ కార్యదర్శి వి.సాంబమూర్తి శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటుచేసిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీలను పటిష్టపర్చి తద్వారా కంపెనీ వాటాదారులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. అలాగే ప్రాజెక్ట్ లీడ్ జగన్నాథ్ బెహరా మాట్లాడుతూ శిక్షణల ద్వారా నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో బ్రెడ్స్ కార్యదర్శి వేమకోటి సాంబమూర్తి రిసోర్స్ పర్సన్లు బి.ఆనందరావు, జెవి.రమణ బ్రెడ్స్, హెచ్‌ఎస్‌బిసి ప్రాజెక్ట్ టీం లీడ్ జగన్నాథ్ బెహరా ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఆర్.వామలత, ఎస్.అప్పన్నలతో పాటు మూడు మండలాలకు చెందిన 40 మంది ఎఫ్‌పిసి సభ్యులు హాజరయ్యారు.

## ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి!

కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త



కార్మిక, కర్షక హక్కులపై ఛలో పార్లమెంట్ కార్యక్రమం మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడానికి ఏప్రిల్ 5న చేపట్టబోయే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రజా సంఘాలు, నాయకులు సోమవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రధానంగా కార్మికులకు కనీస వేతనం 26వేలు, కనీస పెన్షన్ 10వేలు ఇవ్వాలని లేబర్ కోడ్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్‌సోర్స్ టైం స్కేల్ స్కీం వర్కర్లకు డైలీ వేజ్ కంటిన్యూజెంట్ ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని ఓపిసి పునరుద్ధరించాలని, రైతులకు కనీస మద్దతుధర గ్యారెంటీ చేయాలని, కేరళ తరహా రుణమాఫీ చేయాలని, ఎరువుల సబ్సిడీ పెంచాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని, ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లకు పెంచుతూ పట్టణాలకు విస్తరించాలి. కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలి. 600 రూపాయల కూలి ఇవ్వాలి. అదేమాదిరిగా నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి. ప్రజా పంపిణీకి 3లక్షల కోట్లు కేటాయించాలి. 14 రకాల సరుకులు సబ్సిడీ ధర అందించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. మోనిటైజేషన్ పైప్‌లైన్ రద్దు చేయాలి. అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి. ఈ డిమాండ్లతో సాధన కోసం వచ్చే ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు సిర్ల ప్రసాద్, యస్. గౌరమ్మ, ఎస్.ధనలక్ష్మి, ఎ.లక్ష్మి, కె.జ్యోత్స్న, వై.నిర్మల, ఎస్.నిర్మల, కె.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అప్పలరాజుతో ఉద్దానం అభివృద్ధి



మందస, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలో ఉద్దాన ప్రాంతంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర పశు సంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ అప్పలరాజు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ తెలిపారు. మందస మండలంలో ఉద్దాన ప్రాంతంలో ఉన్న గ్రామాలతో పాటు తీర ప్రాంత గ్రామాల్లో తారు రోడ్లు, వీధుల్లో సిమెంట్ రోడ్లు, మంచినీటి సౌకర్యాలు, పాఠశాలల నాడు నేడు ద్వారా అభివృద్ధి ఇలా అన్ని రకాలుగా మంత్రి అభివృద్ధి చేశారని లక్ష్మణ్ తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మత్స్యకార ముద్దుబిడ్డ అప్పలరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్మణ్ మత్స్యకార నాయకులకు పిలుపునిచ్చారు. అదే విధంగా ఈ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పింఛన్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు.


## వసప కెజిబివిలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన వసప కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి)లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు ఉత్తర్వులు జారీ అయినట్లు కెజిబివి వసప ప్రిన్సిపాల్ బి.రూప స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా వెల్లడించారు. ప్రవేశాలు ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకు ఉంటాయన్నారు. ఈ మేరకు సీట్ల వివరాలు ప్రకటించారు. 6వ తరగతిలో 40, 7వ తరగతిలో 4 సీట్లు ఉండగా ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పూర్తి ఇంగ్లీష్ మీడియం ఆసక్తి కలిగిన విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశాలకు అవసరమైన ధృవపత్రాలు గురించి వివరిస్తూ తల్లితండ్రితో పాటు విద్యార్థిని ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు, మొబైల్ నెంబర్, విద్యార్థిని ఫోటో, కులధృవీకరణపత్రం, ముందు చదివిన పాఠశాల పేరు తదితర వివరాలతో నేరుగా పాఠశాలను సంప్రదించవచ్చన్నారు. లేనిచో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ కేంద్రంలో హెచ్‌టిటిపి:// ఎపికెజిబివి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవచ్చన్నారు.

## ఇటుకబట్టీల కాలుష్యంతో ప్రజలకు ఇక్కట్లు!

ఆమదాలవలస, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలో ఇటుక బట్టీల ద్వారా వచ్చిన కాలుష్యంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు ఏమి పట్టనట్లు వ్యవహరించడంతో ప్రజలు పలు ఇక్కట్లుకు గురౌతున్నారు. మండలంలో వంజాంగి దగ్గర రోడ్డుకు ఆనుకుని ఇటుక బట్టీలు వల్ల ప్రజలతో పాటు వాహనదారులు, బస్సుల్లో ప్రయాణించిన వారు పలు ఇబ్బందులకు గురౌతున్నారు. ఇటుక బట్టీల నుంచి వచ్చిన కాలుష్యం ద్వారా వచ్చిన పొగతో శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస, ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం వెళ్లే ప్రజలు ఈ బట్టీల నుంచి వచ్చిన పొగతో వాహనదారుల కళ్లలో పొగ రావడంతో పలు ప్రమాదాలకు గురౌతున్నారు. ఇటీవల ఇక్కడ పలు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఊరికి దూరంగా 0.8 కిలోమీటర్లలోపు ఏర్పాటు చేయరాదని కేంద్రం నూతన మార్గదర్శకాలు ఇచ్చినప్పటికి బట్టి యజమానులు ఇవేమి పాటించడం లేదు. అలే సమయంలో రెండు ఇటుక బట్టీల మధ్య కనీసం కిలోమీటరు దూరం పాటించాలని పేర్కొంది. పక్కపక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటుచేస్తే ఆ ప్రాంతంలో వాయు కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్న కారణంగా ఈ మేరకు షరతు విధించింది. అలాగే ఇటుకలను కాల్చడానికి గొట్టం ద్వారా అందే సహజ వాయువు (వేస్ట్ నేచురల్ గ్యాస్) బొగ్గు, కలప, వ్యవసాయ వ్యర్థాలు వంటివి ఉపయోగించాలని స్పష్టం చేసింది. పెట్‌కోక్, టైర్లు, ప్లాస్టిక్ వంటి ప్రమాదకర వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని కేంద్ర పర్యావరణ అటవీశాఖ పేర్కొంది. కాని ఇక్కడ ఇటుక బట్టీలు ప్రక్కప్రక్క నాలుగు, ఐదు బట్టీలు ఏర్పాటు చేసి వాయు కాలుష్యాన్ని రోడ్లుపై పరిసర ప్రాంత ప్రజలకు వెదజల్లుతున్నారు. ఇక్కడ జరుగుతున్న కాలుష్యంపై ఎవరికి చెప్పాలో తెలియ పరిసర ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి కాలుష్యాన్ని నివారించవల్సిన బాధ్యత వారిపై ఉందని పరిసర ప్రాంత ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వీరఘట్టం బిటి రహదారి పనులకు శ్రీకారం

వీరఘట్టం, మార్చి 27 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలో రోడ్లు విస్తరణ పనులు ఊపందుకున్నాయి. ఒకవైపు అసంపూర్తిగా మిగిలి ఉన్న కాలువ పనులు చకచకా నిర్మాణాలు జరుగుతుండగా తాజాగా సోమవారం శివుని సన్నిధిలో పూజలు నిర్వహించి బి.టి రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కొట్టుగుమడ గ్రామానికి వెళ్లే రహదారి జంక్షన్ నుంచి జెసిబితో పనులు ప్రారంభించారు. బిటి రహదారికి ఇరువైపులా ఒక అడుగు లోతు వరకు మట్టిని తీసి వేసి బయటకు డంపింగ్ చేస్తారు. అనంతరం రోలింగ్ చేసి జీఎస్‌పితో లేయర్ వేసి మరల రోలింగ్ చేస్తారు. అనంతరం వెట్ మిక్స్ వేసి మరల రోలింగ్ అనంతరం బిటి రహదారిని నిర్మిస్తారు. ఈ సందర్భంగా రహదారి కాంట్రాక్టర్ గండివలస చంద్రశేఖర్ మాట్లాడుతూ మే నెల 7, 8, 9 తేదీల్లో గ్రామదేవత ఉత్సవాలు జరుగుతున్న దృష్ట్యా పనులు వేగవంతం చేసామని, రేయింబవళ్లు పనులు చేపట్టి మరింత వేగం పెంచుతామని అన్నారు. అయితే పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీస్‌శాఖ, ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎక్కడా నాణ్యత లోపం లేకుండా పనులు చేపడతామని చంద్రశేఖర్ వెల్లడించారు.

## శ్రీ అసిరితల్లి ఆలయ పునఃనిర్మాణం



శ్రీకాకుళం, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీకాకుళం మండలం వప్పంగి పంచాయతీ శ్యాంపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అసిరితల్లి అమ్మవారి ఆలయ పునఃనిర్మాణ కార్యక్రమం సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. ఈ నిర్మాణంనకు టీటీడీ రూ.10లక్షలు మంజూరు చేయడం జరిగింది. మిగిలిన రూ.10లక్షలు ఆలయ కమిటీ మరియు దాతలు సహకారంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటిసి రుప్ప దివ్యశ్రీధర్, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాస్, ఎఎంసి వైస్ చైర్మన్ ఎంఎల్‌బి శాస్త్రి, గ్రామస ర్పంచ్ వాణిదేవి రవికుమార్, ఎంపిటిసి ఈశ్వరి అప్పన్న, కమిటీ వైస్‌చైర్మన్ మెండ ఆనందరావు, సెక్రటరీ ఆర్.అప్పారావు, జాయింట్ సెక్రటరీ బి.గణేష్, ట్రెజరర్ డి.రమేష్, గౌరవ సలహాదారులు మెండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ తీర్మానాన్ని వ్యతిరేకించిన విశ్వహిందూ పరిషత్

కొత్తూరు, మార్చి 27 ప్రభాతవార్త

దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానంపై కొత్తూరుకు చెందిన విశ్వహిందూ పరిషత్ తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. ఈ మేరకు సోమవారం ఉదయం 11 గంటలకు కొత్తూరు తహశీల్దార్ పి.బాల ద్వారా గవర్నర్‌కు ఒక మెమోరాండం అందజేసినట్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార్యదర్శి గేదెల మన్మధరావు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో విహెచ్‌పి ప్రఖండ అధ్యక్షులు జె.వెంకటరావు, ప్రఖండ ఉపాధ్యక్షులు కె.శ్రీరాములు, ప్రఖండ కార్యదర్శి మరియు దళిత నాయకుడు వడమ జవరాజు, జిల్లా జన జాగరణ ప్రముఖ్ వి.పుణ్యగిరి మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించిన కృపారాణి

సంతబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు, ఆర్.హెచ్‌పురం మాజీ సర్పంచ్ గోక ఆనందరావు కుటుంబాన్ని మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి సోమవారం సందర్శించారు. ఇటీవల ఆనందరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ మేరకు కృపారాణి ఆమె భర్త డాక్టర్ రామ్మోహన్‌లుకలిసి ఆనందరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీనియర్ నాయకులు అయిన ఆనందరావు గ్రామపంచాయతీకి సుదీర్ఘమైన సేవలు అందించి ఇటు ప్రజలు, అటు నాయకులు మన్ననలు పొంది మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చింతాడ మంజు ఆమె భర్త గణపతిలు వెళ్లి ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ ఎన్ని మన్మధరావు, ముద్దపు రమణ, నాగభూషణం, రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

జలుమూరు, మార్చి 27 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేట సెక్టార్ 1 నుంచి 24 మంది అంగన్వాడీ కార్యకర్తలకు పంగవానిపేట అంగన్వాడీ సెంటర్‌లో సోమవారం చిరుధాన్యాల వినియోగంపై అవగాహనను ఐసిడిఎస్ పిఓ కూన రూపలత కల్పించారు. పోషక విలువతో కూడిన ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. సోమవారం పోషణ్ పక్వాడ్ 2023 వేడుకలను నిర్వహించారు. చిరుధాన్యాల ఉత్పత్తులను ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కేంద్రంలోపోషణ పక్షోత్సవాల్లో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. సూపర్‌వైజర్ డి.సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రేయామిశ్రాకు నర్తన సౌందర్యలహరి అవార్డు అందజేత

పాతపట్నం, మార్చి 27 ప్రభాతవార్త



లలిత కళానృత్యానికేతన్ వారు శోభకృత్‌నామ సంవత్సర ఉగాది మహోత్సవం సందర్భంగా నాట్య గురువు డాక్టర్ ఎ.ఆంజనేయులు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో ఆదివారం రాత్రి అందెల రవళి-సౌందర్యలహరి భారతీయ నృత్యోత్సవం-6 కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాట్యకారిణి పాతపట్నం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన శ్రేయామిశ్రా చేసిన నాట్యానికి గాను నర్తన సౌందర్యలహరి అవార్డును అందించారు. ఈ అవార్డుతో పాటు మెమెంటోను బహుకరించారు.

## ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

కోటబొమ్మాళి, మార్చి 27 ప్రభాతవార్త

మండలంలోని వూడికలపాడు గ్రామంలో నేడు మంగళవారం నుంచి గురువారం వరకు శ్రీరామ వసంతరాత్రి నవమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి తిరువీధి, సాయంకాలం 4 గంటల నుంచి కుంకుమపూజలు, 29 బుధవారం గాయత్రి మహాయజ్ఞం, చివరి రోజు గురువారం ఉదయం 9 గంటల నుంచి సీతారామ కళ్యాణ మహోత్సవం, 12 గంటల నుంచి నారాయణసేవ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగునని అలాగే ప్రణవనాథ భగవద్గీత భాగవత సప్తహ సత్సంగం, 30-4-23 ఆదివారంనుంచి 6-5-23 శనివారం వరకు ఏడు రోజుల పాటు గ్రామంలో శ్రీరామ మందిరం వద్ద జరుగునని వారు తెలిపారు.

## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా



కవిటి, మార్చి27ప్రభాతవార్త:

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. ఈమేరకు సోమవారంనాడు మండలం కొత్తపుట్టుగ గ్రామములో నర్తు స్వగృహంలో ఇటీవల ఎంఎల్‌సిగా ఎన్నికోబడిన నర్తు రామారావుకు కవిటి అగ్నికులక్షత్రియ ప్రతినిధులంతా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భముగా నర్తు రామారావు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఉన్న అగ్నికులక్షత్రియుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేలలా కంకణబద్ధుడునై వారి అభివృద్ధి కృషిచేస్తానని ఘంటాపథం చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అణగారిని ఆర్థికంగా వెనుబడిన అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన అడుగుజాడల్లో పనిచేస్తూ అందరికీ న్యాయం జరిగేలా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో కులనాయుడు పొల్లాయి లక్ష్మణమూర్తి, ప్రతినిధులు పొల్లాయి మండల అప్పారావు, పొల్లాయి సింహాచలం, పొల్లాయి క్రిష్ణ, పొల్లాయి దేవరాజు, దున్న పురుషోత్తం, దున్న లక్ష్మినారాయణ, పొల్లాయి ముకుందరావు, పొల్లాయి దుర్యోధన, పొల్లాయి రుద్రయ్య, పొల్లాయి తులసి, పొల్లాయి అప్పారావు, పొల్లాయి జోగారావులతోపాటు పలువురు అగ్నికులక్షత్రియ ప్రతినిదులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే జగనన్న ధ్యేయం

కవిటి, మార్చి27ప్రభాతవార్త:



మహిళా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయంమని మాణిక్యపురం సర ్పంచ్ లలితాదేవరాజుసాహు అన్నారు. ఈమేరకు సోమవారంనాడు మండలం మాణిక్యపురం పంచాయితీ కేంద్రంలో జగనన్న ఆసరా కార్యక్రమాని ్న ఉద్దేశించి ముఖ్యమ ంత్రి జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భముగా లలితాసాహుతోపాటు ఎంపిటిసి సత్యవతి మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలను ఉన్నతస్థానాలుకు చేర్చే విధంగా తయారుచేయాలన్నది ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయంమని అందుకే ప్రతి మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమములో పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, సిఎఫ్ తెలుకల ఇందిర, బాగ్యవతిలతోపాటు వందలాదిమహిళలు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యమే అదరి బాధ్యత కావాలి



కవిటి, మార్చి27ప్రభాతవార్త:

పిల్లల ఆరోగ్యమే ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని అదే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అంటూ సర్పంచ్‌లు ఎస్‌ఫి నారాయణస్వామి, దుగాన భద్రాచలంలు అన్నారు. ఈమేరకు సోమవారంనాడు మండలం బెజ్జిపుట్టుగ పంచాయితీ కేంద్రంలో అంగన్వాడీల పోషకాహార పక్సోత ్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భముగా సర్పంచ్‌లు ఎస్‌ఫి నారాయణస్మాఇ, దుగాన భద్రాచలంలు పాల్గొని పిల్లలకు అలానే బాలింతలకు, చూలింతలకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమములో కార్యదర్శి చిన్నారి, విఆర్‌ఓ గిరిలతోపాటు పలువురు సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

## స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు శుభరాటతో అంకురార్పణ

ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి మహాసంబరాలకు శుభరాటతో అంకురార్పణ చేశారు. ఉప్పలవీధి ఉత్సవ మండపం వద్ద శాస్త్రోక్తంగా శుభరాటను ఆవిష్కరించారు. ఏప్రిల్ 17 నుంచి మే 15 వరకు నెలరోజుల పాటు సంబరాలు నిర్వహిస్తున్నారు. దశాబ్ద కాలం తర్వాత సంబరాలు జరుగుతుండడంతో పెద్దఎత్తున ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఒడిశాలోని కురాసిని అమ్మవారి సమీపంలో వెదురురాటను పూజలు నిర్వహించి తీసుకు వచ్చి సురంగిరాజ కోటలో భద్రపర్చి పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా ఉత్సవ మండపం వద్దకు తీసుకు వచ్చారు. అనంతరం పూజల నడుమ శుభరాటను ఆవిష్కరించారు. ఈ రోజు మొదలు సంబరాలు ముగిసేవరకు ఎటువంటి వివాహాలు, శుభకార్యక్రమాలు నిర్వహించకూడదనేది ఆనవాయితీ. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## దళిత క్రిస్టియన్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటారు

ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త



దళిత క్రిస్టియన్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అన్నారు. ఇటీవల దళిత క్రిస్టియన్‌లను తిరిగి ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం పట్ల స్థానిక దళిత క్రిస్టియన్లు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా క్రిస్టియన్‌మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిసిటీ సెల్ అధ్యక్షులు తాడి ఆదిరెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ బలివాడ ప్రకాష్ పట్నాయక్, ఫాస్టర్లు డి.ఎలియా, ఎ.సుందరరాజు, పాల్, బిమ్మో బెహరా, ప్రత్తి వీరబాబు, ఆశి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటరాక్ట్ క్లబ్‌సభ్యులు సమన్వయంతో పని చేయాలి

ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త



ఇంటరాక్ట్ క్లబ్‌సభ్యులు సమన్వయంతో పని చేయాలని కోఆర్డినేటర్ డాక్టర్‌వేదవ్యాస్ అన్నారు. స్థానిక రోటరీ హాలులో ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇచ్ఛాపురం, రత్తకన్న సభ్యులు 160మంది ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్‌జ్యోతి (విశాఖ వ్యాలీ), విఆర్.రత్నశ్రీ(రాయగడ రిటైర్డ్ ప్రిన్సిపాల్) వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. రోటరీ అధ్యక్షులు మాటూరి నవీన్‌కుమార్, డాక్టర్ దక్కత త్రినాధరెడ్డి, ఎంజి.రామన్, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, ఎల్‌సిరావు, పాక వెంకటేష్, ప్రఫుల్ పండా, సురేష్, దినేష్, షన్ముఖ్, పూరి, తులసీదాస్, మధు, రామకోటి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

చ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త



రానున్న ఆర్థిక సంవత్సరం మున్సిపాలిటీ పరిధిలో వీధిగుత్త, బజారుగుత్త ఆశీల్లు వసూలుచేసేందుకు నిర్వహించిన వేలంపాటలు ప్రశాంతంగా జరిగాయి. శనివారం నిర్వహించిన వేలం పాటలు కొలిక్కి రాకపోవడంతో వారికే వేసి మరలా నిర్వహించారు. గత ఏడాది 22.23లక్షలు కాగా ఈ ఏడాది 28.90లక్షల రూపాయలకు పిట్ట బైరాగి దక్కించుకున్నారు. కమేలా పాటను గత ఏడాది 1.21లక్షలు కాగా ఈ ఏడాది 1.55 లక్షలకు పిట్ట బైరాగి దక్కించుకున్నారు. లైబ్రరీ పాత పేపర్ల అమ్మకాన్ని కూడా 6200 రూపాయలకు పిట్ట బైరాగి దక్కించుకున్నారు. కొబ్బరిచెట్ల ఫలసాయాన్ని 3550 రూపాయలకు దక్కత విశ్వేశ్వరరావు దక్కించుకున్నారు. కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలోనిర్వహించిన వేలంపాటలో మున్సిపల్ మేనేజర్ దుర్గా హరిమోహన్, ఆర్.ఐ గుజ్జు అమర్, సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.



## హెల్మెట్‌తో ప్రాణాలు కాపాడుకోండి

పాలకొండ, మార్చి 27 ప్రభాతవార్త

ద్విచక్రవాహనాలుపై ప్రయాణించే సమయంలో విధిగా హెల్మెట్‌ను ధరించి ప్రమాదాల బారి నుండి కాపాడుకోవాలని పాలకొండ డిఎస్‌పి జివి.క్రిష్టారావు పేర్కొన్నారు. సోమవారం పాలకొండ పట్టణంలోని స్థానిక కార్గిల్ కూడలి నుండి పోలీస్‌స్టేషన్ వరకు హెల్మెట్‌పై అవగాహన బైక్ ర్యాలీను నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణాల సమయంలో హెల్మెట్‌ను వినియోగించడం వల్ల తలకు బలమైనా గాయం కాకుండా వుంటుందని, తద్వారా ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశాలు తక్కువగా వుంటాయన్నారు. అలాగే అతి వేగంతో ప్రయాణించడం కూడా ఎంతో ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరు వాహనాలకు విధిగా ధృవీకరణ పత్రాలు వుండేలా చూసుకోవాలని, ప్రమాదాల నివారణా మార్గాలు, ట్రాఫిక్ రూల్స్‌ను పాటించడం కారణంగా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన వివరించారు. ఈ బైక్ ర్యాలీలో సిఐ మురళీధర్, ఎస్ఐ శివప్రసాద్‌లతో పాటు పాలకొండ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

పాలకొండ, మార్చి 27 ప్రభాతవార్త




బిజెపి కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5న జరిగే ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం సందర్భంలో ఛలో ఢిల్లీ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో వున్న మోడి నాయకత్వంలో బిజెపి పార్టా కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా విధానాలు చేస్తుందన్నారు. కార్మికులను, యాజమానులను బానిసలుగా చేసే విధంగా కార్మిక చట్టాన్ని ప్రభుత్వం మార్పు చేసిందన్నారు. ఏప్రిల్ 5న తలపెట్టిన ఈ ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు బి.అమరవేణి, కార్యదర్శి కాదరాముడు, వివిధ రంగాల నాయకులు ఎ. లక్ష్మణరావు, ఎం.వీరన్నాయుడు, వై.శ్రీనివాసరావు, సిహెచ్ సంజీవి, జి.జెస్సీబాయి, ఎ.పద్మావతి, బి.మాధవ్ తదితరులున్నారు.

## గిరిజన ఎంఎల్‌ఏలు రాజీనామా చేయాలి

సీతంపేట, మార్చి 28 ప్రభాతవార్త



బోయ వాల్మికి కులాలను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అధికార గిరిజన ఎంఎల్‌ఎలు అందరూ రాజీనామా చేయాలని పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. అసెంబ్లీలో ఈ తీర్మానం చేయడం వల్ల సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిన వారయ్యారని వివరించారు. తీర్మానం చేసేటప్పుడు అసెంబ్లీలో గిరిజన ఎంఎల్‌ఏలు ఉన్నప్పటికీ వారు వ్యతిరేకించలేదు సరికదా నోరు మెదపలేదని ఆక్షేపించారు. ఈ బిల్లు మూలంగా గిరిజన బతుకులు ప్రశ్నార్ధకంగా మారాయని విమర్శించారు. భోయ, వాల్మికిలను ఎస్టీల జాబితాలో కలపడం వల్ల గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు సవరతోట ముఖలింగం, నాయకులు అప్పారావు, వరలక్ష్మి, సువర్ణ, మాజీ సర్పంచ్ సొరంగ తదితరులున్నారు.

## గేట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం

ఇచ్ఛాపురం, మార్చి 27 ప్రభాతవార్త



ఆలిండియా గేట్ ప్రవేశపరీక్షలో 24వ ర్యాంకు సాధించిన మర్రి నవీన్‌ను అగ్నికుల క్షత్రియ సంఘం సన్మానించింది. డొంకూరు పాఠశాలలో 10వ తరగతిలో 9.8 గ్రేడ్‌పాయింట్లు సాధించి నూజివీడు ట్రిపుల్ ఐటిలో చదివి ర్యాంక్ సాధించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవిప్రసాద్, వెంకటరమణ, గంగయ్య, కూర్మారావు, గణపతి, సోమేష్, జానకిరావు, దున్న లోకేష్, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, ఉమాశంకర్, తిరుపతి, లక్ష్మణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా M/s NACL Multi Cam Private Limited. Sy. No. 2/1, 12/2, 12/3, 13, 14/2, 14/3, 14/4, 14/5, 14/6, 14/7, 14/8, 14/9, 14/10, 14/11, 14/12, 14/13, 14/14, 14/15, 14/16, 14/17, 14/18, 14/19, 14/20, 19, 20, 21 (pt), 22 (pt), 26 (pt) & 27 (pt) (57.14 Acres), నారూవ గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్, వారికీ పర్యావరణ అనుమతి (EC) మంజూరు చేయబడినది. ఆర్డర్ నెంబర్, IA/AP/IND3/412939/2023 తేదీ : 21/02/2023 పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ EC Identification No. EC23A017AP129164. ఆంధ్రప్రదేశ్ క్రొత్త తయారీ యూనిట్ ఏర్పాటు కోసం ఆమోదించబడినది. పర్యావరణ అనుమతుల ఉత్తర్వుల కాపీలు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ వద్ద అందుబాటులో ఉంచడమైనది.



### నేను చేసిన పనికి మా నాన్న

# హెచ్ఐవి టెస్ట్ చేయించాడు - శిఖర్ ధావన్

**న్యూఢిల్లీ:** టీనేజ్ వయసులో తాను చేసిన ఓ తింగరి పనికి తన తండ్రి చితక్కొట్టాడని టీమిండియా వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ అన్నాడు. హెచ్ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. పేలవ ఫామ్, యువ ఆటగాళ్లు సత్తా కనబరచడంతో టీమిండియాకు దూరమైన శిఖర్ ధావన్ ఐపిఎల్ 2023 సీజన్ పైనే నమ్మకం పెట్టుకున్నాడు. ఈ సీజన్‌లో సత్తా చాటి మళ్లీ టీమిండియాలోకి రీ ఎంట్రీ ఇవ్వాలని, వన్డే ప్రపంచకప్ ఆడి ఆటకు వీడ్కోలు పలకాలని ప్రణాళికలు రచిస్తున్నాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శిఖర్ ధావన్ ఆటతో పాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. తనకు టాటూస్ వేసుకోవడం చిన్నప్పటి నుంచి ఇష్టమని, ఓసారి తన తల్లిదండ్రులకు తెలియకుండా టాటూ వేసుకున్నందుకు తన తండ్రి చితక్కొట్టాడని తెలిపాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని, హెచ్ఐవి టెస్ట్ కూడా చేయించాడని గుర్తు చేసుకున్నాడు. నాకు 14,15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా కుటుంబ సభ్యులకు తెలియకుండా నా వీపు మీద టాటూ వేయించుకున్నాను. 3,4 నెలలు గడిచిన తర్వాత ఓ రోజు నా టాటూను మా నాన్న చూశాడు. తీవ్ర ఆగ్రహానికి గురైన ఆయన చితక్కొట్టాడు. టాటూల వల్ల లేని పోని రోగాలు వస్తాయని భయపెట్టాడు. ఆయన మాటలతో నేను కూడా చాలా భయపడ్డాను. నేను భయపడుతున్నది తెలుసుకున్న మా నాన్న హెచ్ఐవి టెస్ట్ చేయించారు. అదృష్ట వశాత్తు నెగటివ్ వచ్చింది. ఇక నేను మొదటగా వేసుకున్న టాటూ తేలు బొమ్మ. అప్పుడు నా ఆలోచన అలాగే ఉండేది. ఆ తర్వాత దాని మీద డిజైన్ వేయించాను. నా చేతి మీద శివుడి టాటూ వేయించుకున్నాను. అలానే అర్జునుడి టాటూకూడా వేయించుకున్నానని తెలిపారు.

# భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్న కెకెఆర్

## కొత్త కెప్టెన్ పేరు ప్రకటన కూడా అప్పుడే



**ముంబయి:** అభిమానులతో ఐపిఎల్ ముందే ఇంటరాక్ట్ అవడం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రత్యేకంగా ఈవెంట్ నిర్వహించింది. ఈ విషయం మరిచిపోయేలోపే మరో ఫ్రాంచైజీ కూడా భారీ ప్రోగ్రాం కోసం ఏర్పాట్లు చేస్తోందని తెలుస్తోంది. అదే కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ వెన్నునొప్పితో బాధ పడుతున్న సంగతి తెలిసిందే. ఈ నొప్పి కారణంగా అతను ఐపిఎల్‌కు కూడా దూరమయ్యేలా ఉంది పరిస్థితి. దీంతో ఆ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఏర్పడింది. అయ్యర్ వెన్ను నొప్పికి సర్జరీ అవసరం అని వైద్యులు చెప్తున్నారట. దీంతో అతను కనుక సర్జరీ చేయించుకుంటే కనీసం ఆరేడు నెలలు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. అప్పుడు కేవలం ఐపిఎల్ మాత్రమే కాదు, డబ్ల్యూటిసి ఫైనల్ కూడా అతను ఆడటం జరగదు. ఈ ఏడాది చివర్లో జరిగే వన్డే వరల్డ్ కప్‌లో ఆడటం కూడా అనుమానమే. ఈ క్రమంలోనే అయ్యర్ సర్జరీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. ఏదేమైనా అయ్యర్ ఈ ఏడాది ఐపిఎల్ మొత్తం ఆడటం మాత్రం జరిగేలా లేదు. సర్జరీ చేయించుకుంటే పూర్తిగా ఐపిఎల్‌కు దూరం అవుతాడు. లేదంటే తొలి సగం మ్యాచుల్లో ఆడటం కుదరదు. ఈ క్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్‌గా ఎవర్ని నియమించాలని ఆ ఫ్రాంచైజీ తెగ ఆలోచిస్తోంది. టీమిండియా ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, విండీస్ ప్లేయర్లు సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్ పేర్లను కెకెఆర్ యాజమాన్యం పరిగణనలోకి తీసుకుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తమ జట్టు కొత్త కెప్టెన్ ఎవరో ప్రకటించేందుకు కెకెఆర్ ఒక భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తోందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలోనే కెకెఆర్ కొత్త కెప్టెన్ పేరును ప్రకటిస్తారట. ఈ వేడుకలకు కెకెఆర్ యజమాని, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కూడా హాజరవుతారని వార్తలు వినిపిస్తున్నాయి. చాలాకాలం గ్యాప్‌తర్వాత మళ్లీ హోం, ఎవే ఫార్మాట్లో ఐపిఎల్ జరుగుతోంది. దీంతో అభిమానులు కూడా తమ ఫేవరెట్ టీమ్స్‌ను వాళ్ల హోం గ్రౌండ్‌లో చూసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.




# రాజస్థాన్ బౌలింగ్ దళంలో ప్రసిధ్ స్థానంలో సందీప్ శర్మ

**ముంబయి:** పదహారో సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకుంది. స్టార్ పేసర్ ప్రసిధ్ కృష్ణ స్థానంలో అనుభవజ్ఞుడైన స్వింగ్ బౌలర్ సందీప్‌శర్మను తీసుకుంది. ప్రసిద్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దాంతో అతని ప్లేస్‌లో కుడి చేతివాటం ఫాస్ట్‌బౌలర్ అయిన సందీప్‌ను జట్టులోకి తీసుకుంది. సందీప్‌కు ఐపిఎల్‌లో పది సీజన్లు ఆడిన అనుభవం ఉంది. గతంలో అతను పంజాబ్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ఆడాడు. పవర్ ప్లేలో తన స్వింగ్ బౌలింగ్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెడతాడు. 2014లో సందీప్ మెరుగైన ప్రదర్శన చేశాడు. పంజాబ్ కింగ్స్‌కు ఆడిన అతను ఆ సీజన్‌లో 18 వికెట్లు నేలకూల్చాడు. 2016, 17 సీజన్లలోనూ ఈ పేసర్ 15,17 వికెట్లతో సత్తా చాటాడు. 2022 మినీ వేలంలో రూ.10 కోట్లకు ప్రసిద్‌ను కొనుగోలు చేసింది. గత సీజన్‌లో అతను రాజస్థాన్ తరపున అత్యధిక వికెట్లు తీశాడు. 17 మ్యాచ్‌ల్లో ప్రసిధ్ 19 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ ఆరంభం నుంచే సత్తా చాలాలనుకుంటున్న రాజస్థాన్‌కు షాకింగ్ న్యూస్. బంగ్లాదేశ్ క్రికెటర్లు లిట్టన్‌దాస్, షకిబుల్ హసన్ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే. కారణం ఏమిటంటే వీళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇంకా ఇవ్వలేదు. ఏప్రిల్ 4,8 మధ్య ఐర్లాండ్‌తో టెస్టు మ్యాచ్ ఉన్నందున ఈ స్టార్ ప్లేయర్స్‌కు ఎన్‌వోసి ఇవ్వడం లేదని బిసిబి ప్రెసిడెంట్ నజ్ముల్ హసన్ తెలిపారు. దాంతో మ్యాచ్ విన్నర్ అయిన ఆల్‌రౌండర్ షకిబ్ సేవల్ని రాజస్థాన్ కోల్పోయే ఛాన్స్ ఉంది. పదిహేనో సీజన్‌లో సంజూశాంసన్ కెప్టెన్సీలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ రన్నరప్‌గా నిలిచింది. హార్దిక్ పాండ్యా సారథ్యంలోని గుజరాత్ టైటన్స్ చేతిలో ఫైనల్లో అనూహ్యంగా ఓటమిపాలైంది. దాంతో ఈ సారి కప్పు కొట్టాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. పదహారో సిజన్ ఐపిఎల్ మార్చి 31న మొదలుకానుంది. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది.

## చేపాక్‌లో సీట్లకు పెయింట్ వేస్తున్న ధోనీ



**చెన్నై:** దాదాపు ఏడాది గ్యాప్ తర్వాత టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మళ్లీ మైదానంలో అడుగు పెట్టేందుకు రెడీ అవుతున్నాడు. 2019 తర్వాత మళ్లీ ఈ సారి ఐపిఎల్‌ను హోం, ఎవే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో మళ్లీ తన అభిమాన చెపాక్ స్టేడియంలో బరిలో దిగేందుకు ధోనీ చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ క్రమంలో అతను చేస్తున్న చిన్న చిన్న తమాషా పనులను చెన్నై సూపర్ కింగ్స్ తమ ట్విటర్‌లో పంచుకుంటోంది. ఐపిఎల్ కోసం అందరికన్నా ముందు ప్రాక్టీస్ మొదలుపెట్టిన ప్లేయర్ ధోనీనే. ఈ క్రమంలోనే స్టేడియంలోని కొన్ని సీట్లకు ధోనీనే స్వయంగా ఎల్లో పెయింట్ వేశాడు. చిన్న పెయింట్ డబ్బా తీసుకుని, సీట్లకు స్ప్రే పెయింట్ వేస్తూ కనిపించాడు. ఈ వీడియోను తమ సోషల్ మీడియాలో పంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ ఇది కచ్చితంగా ఎల్లోవే ఏప్రిల్ మూడు కోసం వెయిట్ చేస్తున్నాం అని ట్వీట్ చేసింది. ఈ ఐపిఎల్ సీజన్‌లో తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. అయితే ఈ మ్యాచ్ జరిగేది చెన్నైలో కాదు అహ్మదాబాద్‌లో. మార్చి 1న జరిగే ఈ మ్యాచ్‌లో ధోనీ బరిలోదిగినా కూడా అది తమ చెన్నై ఫ్యాన్స్ ముందుకాదు. ఆ తర్వాత అంటే ఏప్రిల్ 3న చెన్నై జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌తో చెపాక్‌లో తలపడుతుంది. ఈ మ్యాచ్ కోసమే స్టేడియాన్ని ముస్తాబు చేస్తున్నారు. ధోనీ కూడా సీట్లకు పెయింట్ వేసి తనకు ఇచ్చిన స్ప్రే పెయింట్ డబ్బా పని చేస్తోందని చెప్పడం వీడియోలో కనిపిస్తుంది. ధోనీ గతేడాది చెన్నై తరఫున ఫర్వాలేదనిపించాడు. మొత్తం 14 మ్యాచ్‌లు ఆడిన అతను 123.40 స్ట్రైక్‌రేటు, 33.14 సగటుతో 232 పరుగులు చేశాడు.



## మా ఇద్దరిలో విరాట్ డాన్స్ అదరగొడతాడు: అనుష్క

**న్యూఢిల్లీ:** స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి డ్యాన్స్ అదరగొడతాడని ఆయన సతీమణి అనుష్కశర్మ వెల్లడించింది. ఇటీవల ముంబయిలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ కార్యక్రమంలోపాల్గొన్నారు విరాట్, అనుష్క. ఆ కార్యక్రమంలో వారిద్దరు ఆసక్తికర రాపిడ్‌ఫైర్‌ను ఎదుర్కొన్నారు. డ్యాన్స్ ఫ్లోర్‌పై ఎవరి ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది అని ప్రశ్నించగా విరాట్‌ను చూపించింది అనుష్క. ఆమె సమాధానానికి కోహ్లి ఆశ్చర్యపోయాడు. నేను డ్యాన్స్ బాగా చేస్తానా? అని అడిగాడు. దానికి ఆమె అవునని చెప్పింది. ఈ సందర్భంగా తన పాత రోజులను గుర్తుచేసుకున్నాడు విరాట్. ఏదైనా పార్టీకి వెళ్లాక మద్యం సేవిస్తే డ్యాన్స్ చేస్తాను. కానీ పార్టీకి హాజరైన వారు నేను అక్కడ ఉండాలని కోరుకోరు. దాన్ని నేను పట్టించుకోను. ఇకపై మాత్రం తాగను అని తెలిపాడు. నార్వేకు చెందిన అబ్బాయిల డ్యాన్స్ గ్రూప్ క్విక్‌స్టైల్‌తో ఇటీవల విరాట్ బ్యాట్ పట్టి చేసిన డ్యాన్స్ నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

## పసివాడిని కాపాడిన కెప్టెన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో గాయాలు చాలా సహజం. కానీ ఒక్కోసారి ఆటగాళ్లు తప్పనిసరి పరిస్థితుల్లో గాయాలపాలు అవ్వాల్సి వస్తుంది. తాజాగా సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు 20 ఓవర్లలో 258 పరుగుల భారీ స్కోరు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో బరిలో దిగిన సఫారీలకు కూడా అదిరిపోయే ఆరంభం లభించింది. క్వింటన్ డీకాక్ 43 బంతుల్లో సెంచరీతో చెలరేగాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అకీల్ హోస్సేన్ వేసిన బంతిని లాంగాఫ్ వైపుగా డీకాక్ బాదాడు. దీన్ని ఆపేందుకు విండీస్ కెప్టెన్ రావ్‌మెన్ పావెల్ వేగంగా పరుగు తీశాడు. డైవ్ చేస్తే బంతి బౌండరీ వెళ్లకుండా ఆపే అవకాశం కనిపించింది. కానీ పావెల్ డైవ్ చేయలేదు. ఎందుకంటే బంతిని పట్టుకోవడానికి ఐదేళ్ల పసివాడు బౌండరీ లైన్ దగ్గరకు వచ్చి ఉన్నాడు. తను డైవ్ చేస్తే ఆ పసివాడిని ఢీకొట్టడం ఖాయమని పావెల్‌కు అర్థమైంది. దీంతో డైవ్ చేయకుండా పరుగును ఆపే ప్రయత్నం చేశాడు. కానీ అప్పటికే చాలా వేగంగా వస్తుండటంతో అతను పూర్తిగా కంట్రోల్ చేసుకోలేకపోయాడు. అయితే పిల్లవాడికి తగలకుండా పసివాడి పైనుంచి ముందుకు దూకాడు. ఈ క్రమంలో వెనుక ఉన్న ఎల్ఇడిలను బలంగా తాకాడు. అక్కడితో ఆగకుండా వాటిపై నుంచి అవతలకు వెళ్లి, అక్కడ ఉన్న స్టీల్ పైపులకు కూడా ఢీకొట్టాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

# స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 27:** విపరీతంగా పెరుగుతున్న బంగారం ధరలు అప్పుడప్పుడు కాస్త తగ్గుముఖం కూడా పడుతున్నాయి. తాజాగా బంగారం ధరలలో సోమవారం కాస్త తగ్గుదల నమోదైంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.140తగ్గగా, 24క్యారెట్లకు రూ.150తగ్గింది. భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.54,710 వద్ద ట్రేడవుతోంది. 10 గ్రాముల 24 క్యారెట్లకు రూ.59,690 వద్ద ట్రేడవుతోంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,900లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,880గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.59,780గా ఉంది. ఇక కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్లధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.54,710గా ఉండగా, 24 క్యారెట్లు రూ.59,690గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,350గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉంది. అదే విధంగా తమిళనాడులోని కోయంబత్తూరు, మధురై, సేలం, వేలూరు, తిరుచ్చి, ఈరోడ్ 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.60,400లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.55,350గా ఉంది.



# ఫస్ట్ సిటిజన్స్ చేతికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు!

**వాషింగ్టన్, మార్చి 27:** యావత్ ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టింది అమెరికాకు చెందిన సిలికాన్ వ్యాలీ బ్యాంకు. అయితే దీనిని కాపాడేందుకు అమెరికా సెంట్రల్ బ్యాంకు అనేక చర్యలు చేపట్టిన విషయం విదితమే. డిపాజిటర్ల సొమ్ముకు కూడా గ్యారెంటీ ఇచ్చింది అక్కడి ప్రభుత్వం. ఈ క్రమంలో కంపెనీ చేతులు మారుతోంది. స్టార్టప్‌కంపెనీలతో ఎక్కువగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న అమెరికాలో 16వ అతిపెద్ద సిలికాన్ వ్యాలీ చేతులు మారిపోయింది. నిధుల కొరతతో కుప్పకూలిన ఈ బ్యాంకును ఫస్ట్ సిటిజన్స్ చేజిక్కించుకుంది. దీనికి ముందు రెండు సంస్థల మధ్య చర్చలు తారా స్థాయికి చేరాయని, త్వరలోనే డీల్ జరగవచ్చని కూడా తెలిసింది. తాజా డీల్ సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఖాతాదారుల్లో కొత్త ఆనందాన్ని కలిగిస్తోంది. ఫస్ట్ సిటిజన్, సిలికాన్ వ్యాలీ బ్యాంకుల మధ్య జరిగిన డీల్ ప్రకారం కుప్పకూలిన ఎస్‌విబి డిపాజిట్లు, రుణాలను చేతులు మారాయి. సిలికాన్ వ్యాలీ బ్యాంకు దివాలా తీసిన తర్వాత దానిని సొంతం చేసుకునేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు తన బిడ్‌ను సమర్పించింది. తాజా చర్చల తర్వాత సమస్యాత్మక సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఫైనాన్షియల్ గ్రూప్‌కు చెందిన అన్ని డిపాజిట్లు, రుణాలను పొందేందుకు ఫస్ట్ సిటిజన్స్ బ్యాంకు అండ్ ట్రస్ట్ అంగీకరించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకుకు చెందిన సుమారు 72 బిలియన్ డాలర్ల ఆస్తులను 16.5 బిలియన్ల తగ్గింపుతో కొనుగోలు ఒప్పందం జరిగిందని సమాచారం. మార్చి 10 నాటికి సిలికాన్ వ్యాలీ బ్యాంకు, నేషనల్ అసోసియేషన్ దాదాపుగా 167 బిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో పాటు 119 బిలియన్ డాలర్ల డిపాజిట్లకు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం సిలికాన్ వ్యాలీ బ్యాంకును సొంతం చేసుకున్న అమెరికా బ్యాంకు ఫస్ట్ సిటిజన్స్ దేశంలో 30వ అతిపెద్ద బ్యాంకుగా తెలుస్తోంది. దీనికి అమెరికాలోని 22 రాష్ట్రాల్లో మొత్తంగా 500 కంటే ఎక్కువ బ్యాంకు శాఖలున్నాయి.




# దూసుకెళ్తున్న ఆకాశ ఎయిర్‌లైన్స్

**ముంబై, మార్చి 27:** దివంగత భారత స్టాక్ మార్కెట్ బిగ్ బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా డ్రీమ్ ప్రాజెక్ట్ ఆకాశ ఎయిర్. తక్కువ ఖర్చులో విమానాయానం చేయాలనుకునే బడ్జెట్ ప్రయాణికుల కోసం దీనిని ప్రారంభించిన విషయం విదితమే. భారత విమానయాన రంగంలో అడుగుపెట్టిన యేడాదిలోనే సంస్థ తనదైన గుర్తింపును తెచ్చుకుంటోంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ విడుదల చేసిన ఫిబ్రవరి నెలవారీ గణాంకాల ప్రకారం, ఆకాశ ఎయిర్ మార్కెట్ వాటా 3 శాతానికి చేరుకుంది. మార్చి చివరి నాటికి 18 ఎయిర్‌క్రాఫ్ట్‌లను చేర్చాలని భావించిన ఎయిర్‌లైన్ సంస్థ ప్రస్తుతం 19వ విమానాలను కలిగి ఉంది. ప్రస్తుతం దేశీయ విమానయానంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో ఆగస్టు 4, 2006లో ప్రారంభం కాగా, ఆకాశ ఆగస్టు 7, 2022లో కార్యకలాపాలను ప్రారంభించాయి. అప్పట్లో ఇండిగోలో స్టార్టప్ టీమ్‌లో భాగమై ఆదిత్య ఘోష్ ఇప్పుడు ఆకాశలో పనిచేస్తున్నారు. కార్యకలాపాలు ప్రారంభించిన కొత్తలో తొలి యేడాది ఇండిగో కేవలం 2.6 శాతం మార్కెట్ వాటాను సంపాదించుకోగలిగింది. తాజాగా ఆకాశ దానిని అధిగమించి మొదటి యేడాదిలోనే కస్టమర్లకు మరింతగా చేరువైందని గణాంకాలు చెబుతున్నాయి. ఇండిగో ప్రస్తుతం 75 కంటే ఎక్కువ దేశీయ గమ్యస్థానాలకు, ప్రపంచవ్యాప్తంగా మొత్తం 100 గమ్యస్థానాలకు తన విమానాలను నడుపుతోంది. భారత విమానయాన రంగాన్ని మార్చి 2007 నుంచి ఒక్కసారి వెనక్కి తిరిగి గమనిస్తే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎయిర్ ఇండియాతో విలీనం చేయబడింది. ప్రస్తుతం ఆ సంస్థ తిరిగి తమ ఒరిజినల్ ఓనర్ అయిన టాటాల చేతికి తిరిగి చేరుకుంది.

# వాణిజ్యం

## బ్యాంకులకు సుప్రీం ఝలక్


**న్యూఢిల్లీ, మార్చి 27:** బ్యాంకులు ఏదైనా ఖాతాను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి ముందు రుణగ్రహీతకు తన వాదనలు వినిపించే హక్కు ఉందని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ విషయంలో సహజ న్యాయ సూత్రాలను బ్యాంకులు తప్పక పాటించాలని, మోసానికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ చదవాలని ఈ సందర్భంగా పేర్కొంది. బ్యాంకులు ఎవరి ఖాతానైనా ఫ్రాడ్‌గా వర్గీకరించినట్లయితే, అది వారిపై క్రిమినల్ చర్యలకు దారితీస్తుందని, తద్వారా ఆ రుణగ్రహీత ఎక్కడా లోన్స్ పొందేందుకు వీలులేకుండా 'బ్లాక్‌లిస్ట్' కావడానికి దారితీస్తుందని కోర్టు పేర్కొంది. అందువల్ల రుణగ్రహీతలకు ప్రధాన



ఆదేశాల ప్రకారం విచారణ అవకాశం ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. అయితే నమోదు చేయడానికి ముందు అవకాశం ఇవ్వవలసిన అవసరం లేదన్న కోర్టు అకౌంట్‌ను మోసపూరితమైనదిగా వర్గీకరించడానికి, ఏకపక్షంగా వ్యవహరించకుండా ఉండేందుకు బ్యాంకులు తమ నిర్ణయంపై సహేతుకమైన ఉత్తర్వులను తప్పనిసరిగా జారీచేయాలని తన తీర్పులో పేర్కొంది. బ్యాంకింగ్ రెగ్యులేటర్ ఆర్‌బిఐ దీనికి సంబంధించి 2016లో ఒక మాస్టర్ సర్క్యులర్ జారీచేసింది. ఉద్దేశపూర్వక ఎగవేతదారుల ఖాతాలను మోసపూరితమైనదిగా ఏకపక్షంగా వర్గీకరించడానికి బ్యాంకులను అనుమతించడంతో దీనిని వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు. అయితే 2021లో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పుపై సుప్రీంకు అప్పీలుకు వెళ్లగా తాజా చర్య వచ్చింది. బ్యాంకింగ్ రంగంలో మోసాలను గుర్తించేందుకు జారీచేసిన రిజర్వ్ బ్యాంకు సర్క్యులర్‌లోని క్లాజుల్లో సహజ న్యాయసూత్రాలు ఉండేలా చూడాలని తెలంగాణ హైకోర్టు ఆర్‌బిఐని ఆదేశించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే కొనుగోళ్ల అండతో లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు సూచీలపై ప్రభావం చూపాయి. ఐరోపా మార్కెట్లు మధ్యాహ్నం లాభాలతో ప్రారంభమయ్యాయి. మరోవైపు సిలికాన్ వ్యాలీ బ్యాంకును ఫస్ట్ సిటిజన్ బ్యాంకు కొనుగోలుచేయనుందన్న వార్తలు కూడా మార్కెట్‌కు ఊతమిచ్చింది. చివరికి సెన్సెక్స్ 126.76 పాయింట్లు లాభపడి 57,653.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40.65 పాయింట్లు లాభపడి 16,985.70 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, ఎస్‌బిఐ, కోటాక్ మహీంద్రా



బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి ఎల్‌అండ్‌టికి రూ.2,500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులు లభించాయి. దీంతో ఆరంభంలో షేరు భారీగా పెరిగింది. చివరికి లాభాల స్వీకరణతో షేరు విలువ రూ.15.25 నష్టపోయి రూ.2,150 వద్ద నిలిచింది.

# సగానికి పడిపోయిన ట్విట్టర్ విలువ

**వాషింగ్టన్, మార్చి 27:** టెస్లా అధినేత, ప్రపంచకుబేరుల్లో ఒకడైన ఎలాన్ మస్క్ ఐదు నెలల క్రితం సామాజిక మాధ్యమ వేదిక అయిన ట్విట్టర్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేశారు. నాడు ట్విట్టర్‌కు 44 బిలియన్ డాలర్లు అంటే రూ.3.6 లక్షల కోట్లు విలువ కట్టారు. ఒక్కో షేరుకు 54.20 డాలర్లు ఆఫర్ చేశారు. టెస్లా మాదిరే ట్విట్టర్ దశ తిరిగిపోతుందని కొందరు భావిస్తే, మస్క్ మనస్తత్వానికి ట్విట్టర్ తగదని కొందరు నిపుణులు నాడు అభిప్రాయం వ్యక్తం చేశారు. ట్విట్టర్ కొనుగోలు చేసిన మొదటి రోజు నుంచే మస్క్ దాన్ని పూర్తి ప్రక్షాళనపై దృష్టిపెట్టారు. సగానికి పైగా ఉద్యోగులను గెంటేశారు. ఒక్కరితోనే రెండింతల పని చేయించుకోవడం మొదలుపెట్టారు. భారత్‌లో ఒకటి మినహా, మిగిలిన కార్యాలయాలను మూసివేశారు. మొత్తంగా నష్టాలను తగ్గించే చర్యలు తీసుకున్నారు. దీంతో కీలకమైన మానవ వనరులు కూడా దూరమయ్యాయి. ఐదు నెలలు తిరిగేసరికి ట్విట్టర్ విలువ ప్రస్తుతం 20 బిలియన్ డాలర్లు అని స్వయంగా ఎలాన్ మస్క్ ప్రకటించారంటే ఆసక్తి కలగకమానదు. అంటే నాడు మస్క్ చెల్లించిన దానితోపోలిస్తే సగానికిపైగా విలువ హరించుకుపోయింది. నిపుణుడైన సిఇఒను నియమించకుండా ట్విట్టర్ బాధ్యతలన్నీ తన నెత్తినే వేసుకుని, ఒంటెత్తు పోకడలు పోతున్న మస్క్‌కు మార్కెట్ సరైన సమాధానం చెప్పిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ట్విట్టర్ ప్రస్తుత విలువ 20 బిలియన్ డాలర్లు అంటూ ఉద్యోగులకు పంపిన మెయిల్‌లో మస్క్ పేర్కొన్నట్లు పేర్కొంది. స్టాక్ ఆప్షన్ కార్యక్రమాన్ని ప్రకటిస్తూ, సంస్థ విలువ గురించి మస్క్ ప్రస్తావించారు. మస్క్ ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న తర్వాత పెద్ద పెద్ద ప్రకటనదారులు దూరమయ్యారు. దీంతో సంస్థకు భారీ ఆదాయం రాకుండా గండిపడింది. కష్టమే అయినా, ట్విట్టర్‌ను 250 బిలియన్ డాలర్ల విలువకు తీసుకెళ్లే మార్గంలోనే ఉన్నట్లు మస్క్ ప్రకటించారు. అంటే ఇక్కడి నుంచి ట్విట్టర్ షేరు పది రెట్లకుపైగా పెరగాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.